సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

శుక్రవారం | 20 మార్చి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 151

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ పరాభవ నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, విదియ తె.4.11, రేవతి తె.4.10 వర్జ్యం సా.4.36 నుంచి 6.09 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.40 నుంచి 9.27 వరకు తిరిగి మ.12.34 నుంచి 1.21 వరకు

### చమురు క్షేత్రాలపై దాడులు

# సరికాదు

## ఇరుపక్షాల దాడులను ఖండించిన భారత్

● ఇలాంటి దాడులు ఆమోదయోగ్యం కాదు, తక్షణమే నిలిపివేయాలని సూచన ● ప్రపంచ ఇంధన సరఫరాను మరింత అతలాకుతలం చేస్తోందని ఆందోళన ● ఇలాంటి దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ప్రమాదకరమంటూ ప్రధాని మోడీ ఆందోళన

పశ్చిమాసియాలో యుద్ధం మహోగ్రరూపం దాల్చిన వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఒమన్ సుల్తాన్, మలేసియా ప్రధానమంత్రితో ఫోన్‌లో చర్చలు జరిపారు. ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్‌తో మొదట మాట్లాడిన మోడీ, పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై చర్చించారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాల్సిన ఆవశ్యకతపై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపారు. హార్ముజ్ జలసంధి నుంచి స్వేచ్ఛాయుత నౌకాయానానికి తీసుకోవాల్సిన చర్యలపైనా సంప్రదింపులు జరిపారు. పశ్చిమాసియాల ఉద్రిక్తతలను తగ్గించడానికి, శాంతిని పునరుద్ధరించడానికి ఉమ్మడి కృషి అవసరమని హైతమ్ బిన్ తారిఖ్ అంగీకరించినట్లు ప్రధాని మోడీ ఎక్స్‌లో వెల్లడించారు. ఒమన్‌పై ఇరాన్ దాడులను ఖండించినట్లు ప్రధాని మోడీ ఎక్స్ పోస్టులో వివరించారు.



6లో

### నష్టాల్లో స్టాక్

## మార్కెట్లు



5లో

● ఒక్కరోజే రూ.12 లక్షల కోట్లు ఆవిరి! ● మధ్యప్రాచ్య ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లలో భారీ పతనం ● 2,496.89 పాయింట్లుపాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 775 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

### దేవాన్ష్‌తో ఉగాది సంబరాలు

## జరుపుకున్న లోకేశ్



● సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్

2లో

## ఎల్‌పీజీ బుకింగ్స్‌పై కేంద్రం దృష్టి

● ఉల్లంఘనలు జరిగిన చోట తగిన చర్యలు ● ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణ స్థాయిలో ఉంది ● పీఎన్‌జీ విస్తరించే రాష్ట్రాలకు అదనంగా 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ



6లో


### ప్రతి ఒక్కరి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతే

# ప్రభుత్వ లక్ష్యం

● విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ● పాల్గొన్న సీఎం చంద్రబాబు, మంత్రులు ఆనం, కందుల దుర్గేష్ ● షడ్రుచులు మాదిరిగానే మన జీవితాల్లో కూడా కష్టసుఖాలు ఉంటాయని వెల్లడి ● 2047 నాటికి తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలన్న లక్ష్యం ● సీఎం చంద్రబాబు నాయుడు

2047కి ప్రపంచంలోనే తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండేలా ఈ ఉగాదికి సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సంకల్పాన్ని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేద్దామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మంత్రులు కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొన్నారు.

వివరాలు-2లో







### 2047 నాటికి

## అగ్రస్థానంలో తెలుగు జాతి

● సంప్రదాయం, సాంకేతికత కలయికతో సుపరిపాలన ● ఆరోగ్యం నుంచి ఐటీ వరకు సమగ్ర దృష్టి ● సంక్షేమం, అభివృద్ధి రెండూ కలిసి ముందుకు ● ఉగాది వేడుకల్లో అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం

ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్ దిశ పై కీలక వ్యాఖ్యలు చేశారు. మన పండుగలు, ఆచారాల్లోనే శాస్త్రీయత దాగి ఉందని, వాస్తు, సూర్య నమస్కారం వంటి సంప్రదాయాలు ఆరోగ్యకర జీవనానికి దోహదపడతాయని అన్నారు. యోగా, నేచురోపతి వంటి వైద్య విధానాలు ప్రకృతి ఆధారంగా ఉండి, ఆరోగ్యం,ఆనందం,సంపదకు మార్గం చూపుతాయని పేర్కొన్నారు.సమీప భవిష్యత్తులో పూర్తి సాంకేతికత ఆధారిత పాలన సాధ్యమవుతుందని, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులను ముందుగానే అధ్యయనం చేసి చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని తెలిపారు.



2లో

### ఇంద్రకీలాద్రిపై వైభవంగా

# ఉగాది వేడుకలు


● కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రారంభం ● మామిడి తోరణాలు, పుష్పాలంకరణలతో ఆలయం శోభ ● అమ్మవారి పల్లకీ ఊరేగింపు ● పంచాంగ శ్రవణం, వసంత నవరాత్రులకు శ్రీకారం

ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన గ్రామోత్సవంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారు, స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిపై భుజాల మీద మోస్తూ ఊరేగింపు నిర్వహించగా, వేద మంత్రోచ్ఛారణల నడుమ సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.



3లో

## అంతా ఇంతే!




పోన్లే, మన కాంగ్రెస్ పార్టీని ఆ జాబితాలో చేర్చలేదు !

### మా సహనం

## నశించింది

● ఇరాన్‌కు అరబ్ దేశాల హెచ్చరికపై మూకుమ్మడిగా దాడులు చేయాలని నిర్ణయం ● రంజాన్ ముగియగానే విరుచుకుపడే ఆస్కారముందని అంచనాలు

గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ , ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న ఘర్షణలు ఇప్పుడు నేరుగా సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలకు పాకాయి. బుధవారం నాడు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు సౌదీ రాజధాని రియాద్‌ను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది.



6లో

### జాబ్ క్యాలెండర్ ప్రకటన కాదు...

## నిరుద్యోగులకు భరోసా

● కూటమి 20 నెలల పాలనలో 6,28,347 ఉద్యోగాల కల్పన ● జగన్ అరాచక పాలనలో 34 లక్షల మంది భవిష్యత్తు నాశనం ● వైసీపీ ఐదేళ్ల పాలనలో 4100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలు ● చంద్రబాబుతోనే యువత, విద్యార్థులకు భవిష్యత్తు ● జాబ్ కేలండర్ రిలీజ్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం




2లో

## కూటమి ప్రభుత్వ సంకల్పం సిద్ధిస్తుంది

● స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి ● శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి ● తెలుగుజాతి నెంబర్-1 అవుతుంది ● స్వార్థంతో తల్లికీ, చెల్లికి ఆస్తులివ్వని వ్యక్తులున్నారు ● తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఉగాది వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు ● టీటీడీ, వ్యవసాయ శాఖల పంచాంగాలను ఆవిష్కరించిన సీఎం ● ఉగాది వేడుకల్లో పంచాంగ పఠనం చేసిన మాడుగుల నాగఫణిశర్మ



3లో

స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికలతో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథాన నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2047 నాటికి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఉగాది పచ్చడి ప్రసాదాన్ని సేవించిన అనంతరం మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం చేశారు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు.



7లో

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

● రాగల మూడురోజుల పాటు వానలు ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

సూర్య www.suryaa.com


శుక్రవారం 20 మార్చి 2026




ఉగాది వేళ సీఎం చంద్రబాబుకు

# అర్చకుల ఆశీర్వచనం

- టీటీడీ, దుర్గగుడి పండితుల నుంచి మంగళాశాసనాలు
- ఉగాది వేడుకల్లో సంప్రదాయ వైభవం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), ఇంద్రకీలాద్రి పై ఉన్న దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం అందించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో భాగంగా పండితులు వేదికపై మంగళాశాసనాలు చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వాదాలు అందించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుతూ సీఎంకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అర్చకులకు నమస్కరించి ఆశీర్వచనం స్వీకరించారు. ఉగాది వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగాయి. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కుట్రలపై రాజీలేని పోరాటం


ఉగాది వేడుకల్లో సీఎం చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది వేడుకల్లో కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కుట్రలపై ఏమరపాటు లేకుండా రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఉగాది పచ్చడి జీవితం లాంటిదేనని, పులుపు, తీపి, చేదు, కారం వంటి రుచుల మాదిరిగానే జీవితంలో కష్టసుఖాలు కలగలిసే ఉంటాయని తెలిపారు. ఈ పరాభవ నామ సంవత్సరం అందరికీ మేలు చేయాలని ఆకాంక్షించారు. తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉగాది వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు.తెలుగు సంస్కృతి, పండుగలు ఆరోగ్యకర జీవన విధానానికి ప్రతీకలని, ప్రకృతిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అవకాశం తనకు దక్కిందని, త్వరలో కృష్ణా పుష్కరాలు కూడా రానున్నాయని తెలిపారు.నీటి భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, తాగునీరు, సాగు, పరిశ్రమలు, పర్యావరణ అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వలు ఉన్నాయని, మే 15 నుంచే సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు.మన పండుగలు, ఆచారాల్లో శాస్త్రీయత దాగి ఉందని, యోగా, నేచురోపతి వంటి ప్రకృతి ఆధారిత విధానాలు ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. ఐటీ విప్లవాన్ని ముందుగానే ఊహించి తీసుకున్న నిర్ణయాల వల్లే హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీగా మారిందని గుర్తుచేశారు.రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి వంటి పథకాల ద్వారా అన్ని వర్గాలకు మద్దతు అందిస్తున్నామని వివరించారు. పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమం అమలు చేస్తున్నామని తెలిపారు.విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా ప్రాంతీయ ఎకనామిక్ కారిడార్లను అభివృద్ధి చేస్తూ లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని, ఇప్పటికే నిర్వాసితులకు రూ.1,943 కోట్లు చెల్లించామని వెల్లడించారు.

## 'జాబ్ ఫస్ట్'.. ఇదే కూటమి ప్రభుత్వ విధానం

సీఎం చంద్రబాబు



అమరావతి: జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 6 లక్షల మందికిపైగా ఉపాధి కల్పించినట్లు చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో పెద్దఎత్తున ఉద్యోగాలను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసినట్లు చెప్పారు. మే 15 నుంచి అక్టోబర్ 15 వరకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పంట నష్టంపై ప్రాథమిక అంచనాలను అధికారులు వెల్లడించారు. [illegible] లెక్కించాలని ముఖ్యమంత్రి సూచించారు.

దేవాన్ష్‌తో ఉగాది

# సంబరాలు జరుపుకున్న లోకేశ్

- కుటుంబంతో కలిసి పూజలు
- సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉగాది పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి పూజలు నిర్వహించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ, "నా ఛాంప్తో కలిసి ఉగాది జరుపుకుంటున్నాను" అని పేర్కొన్నారు.


కొత్త సంవత్సరంలో చేదు అనుభవాలు తగ్గి, తీపి జ్ఞాపకాలు ఎక్కువగా ఉండాలని ఆకాంక్షించిన లోకేశ్, పండుగ సందర్భంగా తన డైట్ను ఒక రోజు పక్కన పెట్టి ఉగాది భోజనాన్ని ఆస్వాదించనున్నట్లు సరదాగా వ్యాఖ్యానించారు.

లోకేశ్ పంచుకున్న ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, టీడీపీ నేతలు, కార్యకర్తలు, నెటిజన్లు ఆయనకు, కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.మరోవైపు నారా లోకేశ్ సతీమణి నారా బ్రహ్మణి కూడా తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది కేవలం పండుగ మాత్రమే కాకుండా మన సంస్కృతిని ప్రతిబింబించే ఆత్మీయ సందర్భమని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియా వేదికగా సందేశం ఇచ్చారు.

2047 నాటికి

# అగ్రస్థానంలో తెలుగు జాతి

- సంప్రదాయం,సాంకేతికత కలయికతో సుపరిపాలన
- ఆరోగ్యం నుంచి ఐటీ వరకు సమగ్ర దృష్టి
- సంక్షేమం, అభివృద్ధి రెండూ కలిసి ముందుకు
- ఉగాది వేదికల్లో అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్ దిశ పై కీలక వ్యాఖ్యలు చేశారు. మన పండుగలు, ఆచారాల్లోనే శాస్త్రీయత దాగి ఉందని, వాస్తు, సూర్య నమస్కారం వంటి సంప్రదాయాలు ఆరోగ్యకర జీవనానికి దోహదపడతాయని అన్నారు. యోగా, నేచురోపతి వంటి వైద్య విధానాలు ప్రకృతి ఆధారంగా ఉండి, ఆరోగ్యం,ఆనందం,సంపదకు మార్గం చూపుతాయని పేర్కొన్నారు.సమీప భవిష్యత్తులో పూర్తి సాంకేతికత ఆధారిత పాలన సాధ్యమవుతుందని, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులను ముందుగానే అధ్యయనం చేసి చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితమే ఐటీ విప్లవాన్ని ఊహించి తీసుకున్న నిర్ణయాల వల్లే హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీగా ఎదిగిందని గుర్తు చేశారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు మనకు విలువలు నేర్పుతాయని, విలువలతో జీవించే వారికే నిజమైన ఆనందం లభిస్తుందని అన్నారు. విదేశాల్లోని తెలుగువారు సంస్కృతికి అంబాసిడర్లుగా నిలుస్తున్నారని అభినందించారు. 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలన్న సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆరోగ్య భద్రత కోసం 'సంజీవనీ' ప్రాజెక్టు ద్వారా ముందడుగు వేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా వ్యక్తిగత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గతంలో ప్రజలు భయాందోళనల మధ్య పండుగలు జరుపుకున్నారని విమర్శిస్తూ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు మద్దతు అందిస్తున్నామని వివరించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమం అమలు చేస్తున్నామని, సంపన్నులైన 10శాతం మంది అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా ఎకనామిక్ కారిడార్లు అభివృద్ధి చేస్తూ, పోర్టులు, ఎయిర్పోర్టులు, రహదారులు, రైల్వేల అనుసంధానం ద్వారా లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇప్పటివరకు రూ.1,943 కోట్లు చెల్లించినట్లు పేర్కొని, ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని "దేవతల రాజధాని నుంచి ప్రజారాజధానిగా" అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్ర ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



ప్రతి ఒక్కరి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు
- పాల్గొన్న సీఎం చంద్రబాబు, మంత్రులు ఆనం, కందుల దుర్గేష్
- షడ్రుచులు మాదిరిగానే మన జీవితాల్లో కూడా కష్టసుఖాలు ఉంటాయని వెల్లడి
- 2047 నాటికి తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలన్న లక్ష్యం
- సంక్షేమం, టెక్నాలజీ, సంస్కృతి సమన్వయంపై ఫోకస్
- సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :2047కి ప్రపంచంలోనే తెలుగు జాతి నంబర్ వన్గా ఉండేలా ఈ ఉగాదికి సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సంకల్పాన్ని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేద్దామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మంత్రులు కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొన్నారు. అవధాని మాడుగుల నాగఫణిశర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్న చంద్రబాబు విలువలకు కట్టుబడి పనిచేద్దామన్నారు.పెద్ద కుటుంబం సుఖసంతోషాలకు నాందన్న సీఎం చిన్న కుటుంబం సమస్యలకు నెలవుగా మారిందన్నారు. గోదావరి పుష్కరాల కన్నా పోలవరాన్ని పూర్తి చేస్తామని తర్వాత నదుల అనుసంధానాన్ని చేపడతామన్నారు. అమరావతిని అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిర్దేశిత సమయంలో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన వారికి అవార్డులను అందజేశారు.


ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు : రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కొందరు స్వార్థంతో తల్లికి, చెల్లెలికి ఆస్తులు ఇవ్వని వ్యక్తులు కూడా ఉంటారని ఎద్దేవా చేశారు. అందుకే మళ్లీ ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. 5 కోట్ల మంది తెలుగు ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగు పర్చటం కోసమే తాను పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత పాలకులు పోలవరం నిర్వాసితులకు పైసా కూడా పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి కావాలన్నారు. 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని పిలుపునిచ్చారు.దేవతల రాజధాని అమరావతి తరహాలో ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. 2024కు ముందు ఐదేళ్లు ఎవరూ సంతోషంగా పండుగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదని విమర్శించారు. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయని మండిపడ్డారు. సంపద కొందరికే పరిమితం కాకుండా అందరూ బాగుండాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. మన పండుగలు, ఆచారాల్లోనే సైన్సు ఉందని, వాస్తు శాస్త్రాలు, సూర్య నమస్కారం లాంటి ఆచారాలు ఇలాంటివే అని వివరించారు. విదేశాల్లో తెలుగు సంస్కృతీ సంప్రదాయాల అంబాసిడర్లుగా ప్రవాసాంధ్రులు మారారని తెలిపారు.



మే 15 తేదీన సాగుకు నీరు విడుదల : విలువలు పతనమైన రోజు జీవితాలు భ్రష్టు పడతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఐటీ జీవనోపాధి కల్పిస్తే, సంస్కృతి సంప్రదాయాలు విలువలు పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. ఈ ఏడాది 38 మందికి కళారత్న అవార్డులు, 122 మంది ఉగాది పురస్కారాలకు ఎంపికయిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంస్కృతి వినూత్నం, పండుగలు విభిన్నం, ప్రకృతిని ఆరాధన, ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఇవి ప్రతీకలు అని వివరించారు. ప్రస్తుతం 65 శాతం మేర నీటి నిల్వలు మన రిజర్వాయర్లలో ఉన్నాయన్నారు. మే 15 తేదీనే సాగుకు నీరు విడుదల చేస్తామని నారు మళ్లు వేసుకోవాలని ముందే చెప్పిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు.కాగిత రహిత పాలనలో భాగంగా సెల్ ఫోన్ ద్వారా రాష్ట్రాన్ని పాలించేలా సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది ఏ విధంగా సిద్ధం కావాలో అందుకనుగుణంగా సన్నద్ధమై ముందుకు సాగేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు. పరాభావ నామ సంవత్సరం అన్ని విధాల బాగుండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు కలయిక అయిన ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. షడ్రుచులు మాదిరే జీవితంలో కష్టసుఖాలను ఎదుర్కోవాలన్నారు. ముఖ్యమంత్రిగా మూడుసార్లు ముచ్చటగా గోదావరి, కృష్ణా పుష్కరాలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని చెప్పారు. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. మార్చి నాటికి అన్ని జలాశయాలు కలకళలాడేలా నీటి భద్రతకు ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటన కాదు... నిరుద్యోగులకు భరోసా

- కూటమి 20 నెలల పాలనలో 6,28,347 ఉద్యోగాల కల్పన
- జగన్ అరాచక పాలనలో 34 లక్షల మంది భవిష్యత్తు నాశనం
- వైసీపీ ఐదేళ్ల పాలనలో 4100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలు
- చంద్రబాబుతోనే యువత, విద్యార్థులకు భవిష్యత్తు
- జాబ్ కేలండర్ రిలీజ్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిజాబ్ కేలండర్ ఒక ప్రకటన మాత్రమే కాదు.. నిరుద్యోగులకు ఒక భరోసా అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పరభావ నామ ఉగాది పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం పట్ల మంత్రి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని.. ఇప్పటికే 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలు యువతకు కల్పించామన్నారు. ఇందులో డీఎస్సీలో 30,607 – ఎంఎస్ఎంఈల నుంచి 2,48,906, జాబ్ ఫెయిర్, స్కిల్ డవలప్మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల రంగంలో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్లో 64,035, ఐటీ ఈ ఎలక్ట్రానిక్స్లో 13,866, పర్యాటక రంగంలో 5208 ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. అలాగే మరో రు. 23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు ఇప్పుడు మరోసారి డీఎస్సీతో పాటు 3 వేల జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం ఖాళీలు కేటాయించడం ముదావహమన్నారు. ఉన్నత విద్య బలోపేతం కోసం యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1500 అధ్యాపక పోస్టులు సైతం భర్తీ చేస్తుందని.. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల కోసం 600 పోస్టులతో పాటు 1000 కానిస్టేబుల్స్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తుండడం నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరం అని మంత్రి తెలిపారు. నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుంచి నియామక ప్రక్రియ ముగిసే వరకు స్పష్టంగా తేదీలు పేర్కొనడంతో పరీక్షలకు సిద్ధమయ్యే వారు పక్కా ప్రణాళికతో తమ ప్రిపరేషన్ కొనసాగించుకునే వీలుందన్నారు.

గత ప్రభుత్వంలో యువత భవిష్యత్ నాశనం :గత వైసీపీ ప్రభుత్వంలో యేటా 2.30 లక్షల ఉద్యోగాలతో ప్రతి యేటా జ్యాబ్ క్యాలెండర్ అన్న జగన్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని మంత్రి శ్రీనివాస్ విమర్శించారు. జగన్ పాలనలో కమీషన్ల కోసం ఉన్న కంపెనీలకు రాష్ట్రం నుంచి తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తు నాశనం చేశారని మంత్రి మండిపడ్డారు. జగన్ పాలనలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉందని... ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం నాడు రాష్ట్రంలో ఉపాధి లేక 4100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని.. ఇంతకంటే దారుణమైన పాలన ఉంటుందా ? అని మంత్రి కొండపల్లి జగన్ పాలనను దుయ్యబట్టారు. చంద్రబాబు పాలనలో విద్యార్థి, యువతకు అన్ని విధాలా అండగా ఉంటే... జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి.. వారి భవిష్యత్తు నాశనం చేశారని మంత్రి శ్రీనివాస్ విమర్శించారు.

ఉగాది కానుకగా

# పేదలకు భారీ సాయం

- సీఎంఆర్ ఎఫ్ ఫైల్‌పై సీఎం తొలి సంతకం
- రూ.55.63 కోట్లు విడుదల, 6787 మందికి లబ్ధి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది వేళ కీలక నిర్ణయం తీసుకున్నారు. పేదలకు ఆర్థిక సాయం చేసే సీఎంఆర్ఎఫ్ ఫైల్పై సీఎం చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారు. తెలుగు సంవత్సరం తొలిరోజు పేదలకు సాయం అందించే దస్త్రంపై సీఎం సంతకం చేసి 6787 మందికి ఆర్థిక సాయం అందించే రూ.55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల్లో ఆర్థిక సాయం, వైద్య సాయం, ఎల్ఓసీ కింద రూ.1241 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

36,240 మందికి సాయం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు అయ్యిందని...సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒక లక్ష 36 వేల 240 మందికి సాయం చేసినట్లు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా...పెద్దమనసుతో పేదలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టీటీడీ, దుర్గ గుడి అర్చకులు ఆశీర్వచనం చేశారు.

ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు : మరోవైపు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వేదిక పై జ్యోతిని వెలిగించి ఉగాది వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని ముఖ్యమంత్రి, మంత్రులు, నేతలు స్వీకరించారు. మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ శ్రవణం చేస్తున్నారు.


ఏపీలో రానున్న

# 3 రోజులు మోస్తరు వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం
- అక్కడక్కడ పిడుగులతో మోస్తరు వర్ష సూచన



అమరావతి ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో రానున్న 3 రోజుల పాటు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శని, ఆదివారం ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో పిడుగులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.అరటి, మామిడి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి నష్టాన్ని నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. పండిన పంటలను సాధ్యమైనంత త్వరగా సేకరించి భద్రపరచాలన్నారు.కాగా బుధవారం కురిసిన వడగళ్ల వాన రైతులకు కడగండ్లు మిగిల్చింది. అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న సహా ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కురిసిన వానతో శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలం వలస గ్రామంలో పిందె దశలో ఉన్న దానిమ్మ రాలిపోయింది. రూ.50 లక్షల వరకు నష్టపోయామని రైతులు చెబుతున్నారు.నేలకొరిగిన 30 ఎకరాల పంట: నంబుల పూలకుంట మండలంలో మొక్కజొన్న పంట దెబ్బతింది. 30 ఎకరాల పంట నేలకొరిగినట్లు రైతులు తెలిపారు. బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో చీనీ, అరటి, బొప్పాయి, మొక్కజొన్న, దోస పంటలు దెబ్బతిన్నాయి. సీకే పల్లి మండలం గంగినేపల్లిలో 53 ఎకరాల్లో మామిడి పంట నేల రాలడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గంగినేపల్లి, బ్రాహ్మణపల్లిని సందర్శించిన అధికారులు నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.కడప జిల్లా పులివెందుల మండలానికి చెందిన అరటి రైతులు నష్టపోయారు. ఇప్పటికే బాగా తక్కువ ధరలు పలుకుతుండగా అకాల వర్షం మరింత నష్టాన్ని మిగిల్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి గ్రామీణంలో చేతికొచ్చిన వరి పంట పాడైంది.జగ్గయ్యపేట నియోజకవర్గంలో 13000 ఎకరాల్లో, నందిగామ నియోజకవర్గాల్లో 10,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఈదురుగాళ్లకు మొక్కజొన్న పూర్తిగా నేలపై పడిపోయింది. ఎత్తిపోతల పథకాలు, మున్నేరు ఆయాకట్ట పరిధిలో సాగుచేసిన వరి పైర్లు వడగళ్ల వానకు దెబ్బతిన్నాయి. బంధారపల్లి, రంగంపేట, కొట్టాల, పుల్లయ్యగారిపల్లి, కూచివారిపల్లిలో మామిడి, వరి, టమోటా దెబ్బతిన్నాయి. వడగళ్ల వాన నిలువునా ముంచిందని రైతులు వాపోతున్నారు.అపార నష్టం వాటిల్లిందంటూ రైతుల ఆవేదన: ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు సమీపంలో దెబ్బతిన్న పంటను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పరిశీలించారు. బొప్పాయి, అరటి, మొక్కజొన్న, మిర్చి రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ఈదురు గాలులతో, వడగళ్ల వర్షం పడటంతో అన్నదాతలపై పిడుగు పడినట్లు అయింది. 2 నియోజకవర్గాల్లో మిర్చి, అరటి, బొప్పాయి, ఊరి పేర్లు దెబ్బతిన్నాయి.కడప జిల్లా పులివెందుల మండలానికి చెందిన అరటి రైతులు నష్టపోయారు. ఇప్పటికే బాగా తక్కువ ధరలు పలుకుతుండగా అకాల వర్షం మరింత నష్టాన్ని మిగిల్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరబోసిన మిర్చి వర్షానికి తడిసింది. ఈదురు గాలులు వల్ల అరటి తోటలు పూర్తిగా నేలవాలయి. దీనివల్ల రైతులు పంట పూర్తిగా కోల్పోయారు.బొప్పాయి తోటలు 50 ఎక్టార్ల సాగు చేయగా ఈదురుగాళ్లకు చెట్లు విరిగిపడ్డాయి. కాయల పూర్తిగా రాలిపోయాయి. దీనివల్ల పంట పూర్తిగా నష్టపోయింది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 13000 ఎకరాల్లో, నందిగామ నియోజకవర్గాల్లో 10,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఈదురుగాళ్లకు మొక్కజొన్న పూర్తిగా నేలపై పడిపోయింది. ఎత్తిపోతల పథకాలు, మున్నేరు ఆయాకట్ట పరిధిలో సాగుచేసిన వరి పైర్లు వడగళ్ల వానకు దెబ్బతిన్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న వారి పైర్లు వడగళ్లు పడటం వల్ల, ఈదురుగాళ్లకు పూర్తిగా నేల వాలింది. ధాన్యం పూర్తిగా రాలిపోయింది దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చనుబండ పరిసరాల్లో అకాల వర్షం, ఈదురు గాలులతో సుమారు 30 ఎకరాల మొక్కజొన్న నేలకొరిగింది. కంకి దశకు చేరుకున్న మొక్కజొన్న దెబ్బతిందని రైతులు వాపోతున్నారు.






# నిమ్మడలో గోపూజలో పాల్గొన్న మంత్రి అచ్చెన్న

● ఉగాది సందర్భంగా గోసేవ ● భార్యతో కలిసి పండుగ వేడుకలు
● రైతుల ఇళ్లలో పాలు పుష్కలంగా ఉండాలని ఆకాంక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వగ్రామమైన నిమ్మడలో గోపూజ, గోసేవ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి ఆవులకు సేవ చేయడం ఆనందంగా అనిపించిందని తెలిపారు. మన సనాతన ధర్మంలో ఆవును లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తామని, అలాంటి పవిత్రమైన గోమాతకు సేవ చేస్తూ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రైతుల ఇళ్లలో పాలు, పంటలు సమృద్ధిగా ఉండాలని దేవుడిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.

నిమ్మడలో ఉగాది పచ్చడి స్వీకరించిన మంత్రి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వగ్రామమైన నిమ్మడలో తన నివాసంలో భార్యతో కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ వర్గాలే బలస్తంభాలని పేర్కొంటూ, కొత్త సంవత్సరంలో వ్యవసాయ పనులు లాభదాయకంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో పాలు, పంటలు సమృద్ధిగా ఉండి సౌభాగ్యం నెలకొనాలని కోరుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం, సంక్షేమ పథకాలతో రైతులు మరింత ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరం అందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.


## లోకేష్‌కు హోంమంత్రి అనిత అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియను దశలవారీగా ముందుకు తీసుకెళ్తున్నందుకు మంత్రి లోకేష్‌కు హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు. ప్రతి ఉగాది సందర్భంగా ఉద్యోగాల భర్తీ చేపడుతున్న చర్యలు అభినంద నీయమని పేర్కొన్నారు. విద్య, పోలీసు శాఖల్లో ఖాళీలను ప్రాధాన్యంగా భర్తీ చేయడం శుభపరిణామమని ఆమె అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిత పేర్కొన్నారు. ఉద్యోగ కల్పనలో పారదర్శకత, వేగం పెంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## తిరుమల ప్రసాదాల స్వచ్ఛతకు హైటెక్ కవచం..

● ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్ సిద్ధం
● భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కూటమి ప్రభుత్వం చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల లడ్డూ, ఇతర ప్రసాదాల్లో కల్తీ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు అమలు చేస్తోంది. ఈ క్రమంలో తిరుమలలో అత్యాధునిక ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను సిద్ధం చేశారు. కేంద్ర సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్‌ను ఈ నెల 21న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన నేపథ్యంలో, ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ ల్యాబ్ కీలకంగా మారనుంది. ముడి సరుకుల్లో చిన్నపాటి కల్తీ జరిగినా వెంటనే గుర్తించేలా అత్యాధునిక సాంకేతిక పరికరాలతో దీనిని రూపొందించారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ల్యాబ్‌కు రూ.19.75 కోట్లు ఖర్చు చేశారు. జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అదనంగా రూ.60 లక్షలు వినియోగించారు. ఈ ల్యాబ్‌లో నెయ్యి, పాలు, నూనెలలో కల్తీని గుర్తించడంతో పాటు తాగునీటిలో క్లోరైడ్, సల్ఫేట్, మెగ్నీషియం శాతాలను కూడా ఖచ్చితంగా పరీక్షించవచ్చు. ఎల్‌సీఎంఎస్, ఐసీపీ-ఎంఎస్, బాంబ్ కెలోరీమీటర్, అటామిక్ అబ్జార్షన్ స్పెక్ట్రోమీటర్ (ఏఏఎస్), ఫ్లేమ్ ఫోటోమీటర్ వంటి అత్యాధునిక పరికరాలు ల్యాబ్‌లో ఏర్పాటు చేశారు. అలాగే ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్ కూడా అందుబాటులో ఉంది. మరింత ఆధునికంగా రూ.3 కోట్లతో ఈ-నోస్, ఈ-టంగ్ పరికరాలను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటి ద్వారా నమూనాను పరీక్షిస్తే వాసన, రుచి ఆధారంగా నెయ్యి స్వచ్ఛతను వెంటనే గుర్తించవచ్చు. కల్తీ లేదా చెడు నాణ్యత ఉన్న పదార్థాలను తక్షణమే గుర్తించే సామర్థ్యం ఈ పరికరాలకు ఉంటుంది. రికార్డు స్థాయిలో కేవలం 9 నెలల్లో ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. రసాయన, మైక్రోబయాలజీ విభాగాలతో కూడిన ఈ ల్యాబ్ ప్రారంభం తర్వాత ప్రసాదాల నమూనాలను పరీక్షల కోసం బయటకు పంపాల్సిన అవసరం ఉండదు. దీంతో తిరుమలలో భక్తులకు అందించే ప్రసాదాల నాణ్యతపై మరింత విశ్వాసం పెరగనుంది.

## కేరళ రాష్ట్రంలో బీజేపీ గెలుపొందాలి

● బీజేపీ ఎన్నికల ప్రభారిగా కిలారు దిలీప్
● కొంగడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం
● బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి




ఏపీ బ్యూరో, ప్రతినిధి: కేరళ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత పుంజుకుంటుందని ఏపీ బీజేపీ మీడియా సెల్ ఇంచార్జ్ కిలారు దిలీప్ అన్నారు. కేరళ రాష్ట్రంలోని కొంగడ్ అసెంబ్లీ నియోజకవర్గం (ఏసి) ప్రభారిగా ఏపీ బిజెపి మీడియా సెల్ ఇంచార్జ్ కిలారు దిలీప్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన పాలక్కాయం శక్తి కేంద్రంలో కొంగడ్ ఏసీ నం. 53లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేరళ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ మోదీ ప్రభుత్వ పథకాలు ప్రస్తుత కేరళ ప్రభుత్వం ద్వారా అందకుండా ఉండటం గురించి వివరించారు అదేవిధంగా కేరళ ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఈ ఎన్నికలను పోరాడాల్సిన అవసరం ఉందని ఎల్ డి ఎఫ్, యు డి ఎఫ్ పార్టీలను ప్రజలు తిరస్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ హాయం లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేరళ రాష్ట్రంలో సైతం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి సహకార అందిస్తున్నారని అన్నారు. కేరళ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, వచ్చే 48 గంటల్లో అన్ని బూత్ కమిటీలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా ఉగాది వేడుకలు

● కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రారంభం ● మామిడి తోరణాలు, పుష్పాలంకరణలతో ఆలయం శోభ
● అమ్మవారి పల్లకీ ఊరేగింపు ● పంచాంగ శ్రవణం, వసంత నవరాత్రులకు శ్రీకారం








విజయవాడ : ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన గ్రామోత్సవంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారు, స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిపై భుజాల మీద మోస్తూ ఊరేగింపు నిర్వహించగా, వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఉగాది సందర్భంగా తెల్లవారుజామునే సుప్రభాత సేవ, స్నపనాభిషేకం, ప్రభాత అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గర్భాలయం మరియు ఆలయ పరిసరాలు పుష్పాలంకరణలతో మరింత శోభాయమానంగా మారాయి. సాయంత్రం ఆలయ ధర్మపథ కళావేదికపై ప్రముఖ పండితులతో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నేటి నుంచి ప్రారంభమైన వసంత నవరాత్రులు మార్చి 28 వరకు కొనసాగనున్నాయని, మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# నేడు తిరుమలకు సీఎం చంద్రబాబు

● రేపు మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు ● అన్నప్రసాదంకు అయ్యే రూ.44 లక్షల విరాళాన్ని టీటీడీకి అందజేయనున్న చంద్రబాబు ● ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించుకొనున్న సీఎం కుటుంబ సభ్యులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుమలకు వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు తిరుమలలో పర్యటించనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్ ఈ నెల 21న పుట్టినరోజు జరుపుకోనున్నారు. దేవాన్ష్ పుట్టిరోజు సందర్భంగా ప్రతి ఏడాది చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం తిరుపతిలోని అగ్రికల్చర్ యూనివర్సిటీలోని హెలిపాడ్‌కు చేరుకుటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుని... రాత్రికి శ్రీపద్మావతి అతిథిగృహంలో బస చేయనున్నారు. సీఎం చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ సత్రంలో దేవాన్ష్ జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించనున్నారు. భక్తులకు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు స్వయంగా అన్న ప్రసాదాలు వడ్డించనున్నారు. అనంతరం సీఎం తిరిగి అగ్రికల్చర్ యూనివర్సిటీలోని హెలిపాడ్‌కు చేరుకుని తిరుగుప్రయాణం అవుతారు.

ప్రతి ఏడాది దేవాన్ష్ జన్మదినం రోజున వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చును టీటీడీకి విరాళంగా అందజేస్తున్న చంద్రబాబు నాయుడు కుటుంబం... శ్రీవారి దర్శనం అనంతరం, భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఒక్క రోజు అన్నప్రసాదంకు అయ్యే మొత్తం రూ.44 లక్షల విరాళాన్ని టీటీడీకి అందజేసినట్టుగా తెలుస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో తిరుపతి జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. సీఎం చంద్రబాబు పర్యటనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలకు కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# దైవానుగ్రహంతో రాష్ట్రం సుభిక్షం కావాలి

● ఒంగోలులో ఘనంగా ఉగాది వేడుకలు ● వెలుగొండ, రామాయపట్నం ప్రాజెక్టులకు వేగం
● ఉమ్మడి ప్రకాశం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు ● అభివృద్ధి దిశగా మంత్రి స్వామి దిశానిర్దేశం






సూర్యప్రతినిధి, ఒంగోలు : దైవానుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం ఒంగోలులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు దంపతులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, ఇతర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలతో అధికారులు వీరికి స్వాగతం పలుకగా, ప్రముఖ వేద పండితుడు దక్షిణామూర్తి ఈ సంవత్సర పంచాంగాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కీలకమైన వెలుగొండ ప్రాజెక్టు, రామాయపట్నం పోర్టు, సంగమేశ్వరం, కొరిసపాడు, ఇతర ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా దైవాశీసులతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాలలోనూ జిల్లా ప్రకాశించాలని మంత్రి అభిలాషించారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను అధికారి యంత్రాంగం త్వరగా పూర్తి చేయటం ద్వారా ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వివిధ ప్రాజెక్టులను తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి పడుతున్న తపన సహకారం కావాలని, ప్రకాశం, మార్కాపురం జిల్లాలు సంపన్నం కావాలని ఆకాంక్షించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే, ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని విధాలుగా మేలు కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను, ప్రజలను దక్షిణామూర్తి ఆశీర్వదించారు. అనంతరం ఆయనతోపాటు మరో నలుగురు అర్చక స్వాములను అతిథులు సత్కరించారు. వట్యం నాగేశ్వర విశ్వనాథ శర్మ, నాదెండ్ల నాగేశ్వరరావు, నడింపల్లి లక్ష్మీనారాయణ, పరాంకుశం శ్రీనివాసచార్యులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకర్షించాయి. ఈ వేడుకల్లో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ పానకాలరావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సంకల్పం సిద్ధిస్తుంది

● స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి ● శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి
● తెలుగుజాతి నెంబర్-1 అవుతుంది ● స్వార్థంతో తల్లికీ, చెల్లికి ఆస్తులివ్వని వ్యక్తులున్నారు ● తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఉగాది వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు ● టీటీడీ, వ్యవసాయ శాఖల పంచాంగాలను ఆవిష్కరించిన సీఎం
● ఉగాది వేడుకల్లో పంచాంగ పఠనం చేసిన మాడుగుల నాగఫణిశర్మ



అమరావతి : స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికలతో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథాన నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2047 నాటికి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఉగాది పచ్చడి ప్రసాదాన్ని సేవించిన అనంతరం మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం చేశారు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. ఉగాది పచ్చడి మన జీవితాలను ప్రతిబింబిస్తుందని.. షడ్రుచుల తరహాలోనే జీవితంలో కష్ట సుఖాలు ఉంటాయని ముఖ్యమంత్రి అన్నారు. పండుగలు ఆరోగ్య కరమైన జీవనశైలిని నేర్పుతాయన్నారు. పండుగలు, ఆచారాల్లోనే సైన్సు ఉందని...వాస్తు లాంటి శాస్త్రాలు, సూర్య నమస్కారం లాంటి ఆచారాలు ఇలాంటి వేనని సీఎం అన్నారు. యోగా, నేచురోపతి లాంటి వైద్యం కూడా ప్రకృతి నుంచి వచ్చిందేనని...ఆరోగ్యం, ఆనందం, సంపద వీటి వల్లే సాధ్యం అవుతుందన్నారు. నేలను, ప్రకృతిని, నీటిని ఆరాధిస్తామని.. దానిని అందిపుచ్చుకుని నీటిని పరిరక్షించేలా నీటి భద్రత విధానాన్ని తీసుకువచ్చామన్నారు. తాగునీటికి, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్యం చేస్తున్నట్టు వివరించారు. ప్రస్తుతం వేసవి వచ్చినా రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. అందుకే మే 15 నాటికే నారుమళ్లు వేసుకోవాలని ముందుగానే ప్రకటించిన ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యమంత్రిగా మూడో మారు గోదావరి పుష్కరాలను నిర్వహించే గౌరవం తనకు దక్కిందని .. ఆ తదుపరి కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఇప్పటి వరకూ రూ.1943 కోట్ల రూపాయలు ఇచ్చామని.. గత పాలకులు పైసా కూడా వారికి ఇవ్వలేదన్నారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి కావాలని..గోదావరి పుష్కరాలకంటే ముందు ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళ్తే..రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఇంకా రూ.5 వేల కోట్ల మేర నిధులు వ్యయం చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు అందిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

**విదేశాల్లో మన సంస్కృతికి తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు**

సమీప భవిష్యత్తులో పూర్తిస్థాయి సాంకేతికతతో పాలన జరిగే అవకాశం ఉంటుందని, వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు ఇలా వేర్వేరు పరిస్థితులు అప్పటికప్పుడు అధ్యయనం చేసి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వచ్చేసిందన్నారు. 30 ఏళ్ల క్రితమే తాను ఐటీ విప్లవాన్ని ఊహించి టెక్నాలజీని ప్రోత్సహించానని తద్వారా చాలా మంది జీవితాల్లో మార్పు వచ్చిందని అన్నారు. నాడు తీసుకున్న నిర్ణయంతోనే హైదరాబాద్ ఇప్పుడు నాలెడ్జి ఎకానమీగా ఎదిగిందన్నారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్ల గురించి చర్చిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలు నేర్పే విలువలను గౌరవించాలని.. ఇక్కడ ఉండే మనకంటే విదేశాల్లోని ప్రవాస తెలుగు వారు వాటికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారన్నారు. తెలుగు జాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టటమే తన సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని ప్రాజెక్టు ద్వారా ముఖ్యమైన ముందడుగు వేశామన్నారు. 2024 కంటే ముందు ఎవరూ సంతోషంగా పండుగలు జరుపుకునే పరిస్థితి లేదని.. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయని ఆక్షేపించారు. మన దేశంలో ఉమ్మడిగా అంతా కలిసి ఉండే సంప్రదాయం ఉందని.. కొందరు స్వార్థంతో తల్లికి, చెల్లెలికి ఆస్తులు ఇవ్వని వ్యక్తులు కూడా ఉన్నారని సీఎం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి గా ఏర్పడి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను అందిస్న్?న్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నది లక్ష్యమని తెలిపారు. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీతో మళ్లీ మన జనాభా పెంచేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం ద్వారా ఎంతమంది ఉన్నా ఆర్థిక సహకారం అందిస్తున్నట్టు వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను, స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకూ 56 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దివ్యాంగశక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణంతో ఆత్మగౌరవాన్ని కల్పించటంతో పాటు డబ్బులు ఆదా అయ్యేలా చేస్తున్నామని వివరించారు. అర్చకులకు రూ.15 వేల వేతనం ఇవ్వటంతో పాటు ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాన్ని అందిస్తున్నట్టు తెలిపారు.

**కంజ్యూమర్ జస్టిస్ లో అగ్రస్థానంలో ఏపీ**

సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని పేదరికం నుంచి బయటపడేసేలా జీరో పావర్టీ కార్యక్రమం పీ4 చేపట్టామని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా దీనిని అమలు చేస్తున్నట్టు వివరించారు. సమాజంలో సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందిని ఆదుకునేలా పీ4 చేపట్టామని తెలిపారు. తాను పనిచేసేది 5 కోట్ల మంది రాష్ట్రప్రజల కోసమని.. అందరి జీవన ప్రమాణాలు మెరుగుపర్చటం కోసమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్టరంలో సమగ్ర అభివృద్ధి కోసం విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా ప్రాంతీయ ఎకనామిక్ కారిడార్లు తీసుకువచ్చామని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలైన్లు అనుసంధానం చేసి లాజిస్టిక్స్ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. ప్రజా రాజధాని అమరావతి అద్భుతంగా అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు చేశామని ముఖ్యమంత్రి తెలియచేశారు. తాను అందరివాడిగా ఉండాలని కోరుకుంటున్నానని కొందరు దుష్టులు ఏమార్చే కుట్రలు చేస్తారని వారి నుంచి అప్రమత్తంగా ఉండాలని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చినట్టుగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సంకల్పం చేశామన్నారు. ఉగాదిని పురస్కరించుకుని 10,060 ఉద్యోగాలను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ జారీ చేశామని తెలిపారు. మే 15 నుంచి అక్టోబరు వరకూ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. గత 21 నెలల్లో 15,940 మంది టీచర్లకు మెగాడీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించామని, 5757 మంది పోలీసు కానిస్టేబుళ్ల నియామకాలు చేశామన్నారు. ఇప్పటి వరకూ 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇక ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. కంజ్యూమర్ జస్టిస్ లో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఓ నివేదిక వచ్చిందని.. వినియోగదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తున్న రాష్ట్రంగా ఏపీ ముందంజలో ఉందన్నారు. 2047 నాటికి వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలంటే అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ప్రగతి- ప్రజలకు సుఖ శాంతులు- మాడుగుల నాగఫణిశర్మ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజయం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంకల్పించిన ప్రతీదీ ఫలిస్తుందని స్పష్టం చేశారు. తెలుగు వారు ఏ రంగంలో ఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్న ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరుతుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖ్యంగా ప్రజాహితంతో ముందడుగులు వేస్తాయని వెల్లడించారు. లగ్నాల ప్రకారం ఈ ఏడాది వర్షపాతం బాగానే ఉంటుందని.. అందుకే ఉగాదికి ముందుగానే కురిసిన వర్షం దీనికి సూచిక అని తెలిపారు. ప్రత్యేకంగా ఈ ఏడాది సాంస్కృతిక చైతన్యం కలుగుతుందని వివరించారు. అమరావతి విశ్వనగరిగా ఎదుగుతుందని.. రాష్ట్రానికి ప్రభుత్వానికి ఆర్థిక ప్రగతి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ శాంతులతో ఉంటారని వివరించారు. పంచాంగ పఠనం చేసిన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మను సీఎం నూతన వస్త్రాలతో సత్కరించారు. అనంతరం టీటీడీ పంచాంగం, వ్యవసాయ పంచాంగంతో పాటు సాంస్కృతిక శాఖ క్యాలండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన కళాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది పురస్కారాలు అందించారు. సాహిత్యం, సంగీతం, కళలు, సామాజిక సేవ రంగాల్లో ఉగాది కళారత్న పురస్కారాలను సీఎం అందించారు. 38 మందికి కళారత్న, 122 మందికి ఉగాది పురస్కారాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. వివిధ దేవాలయాలకు చెందిన పురోహితులను ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## భవ్య భారత్' పారిశ్రామిక నవశకం!

భారత ప్రభుత్వం దేశ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా పారిశ్రామికీకరణను వేగవంతం చేసే లక్ష్యంతో కేంద్ర క్యాబినెట్ భవ్య పథకం అనబడే భారత్ ఔద్యోగిక వికాస్ యోజనకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద రాబోయే 6 ఏళ్లలో దేశవ్యాప్తంగా 100 పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడానికి 33,660 కోట్ల రూపాయలను కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. పెట్టుబడిదారులకు భూమిని కేటాయించడంతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇలా చేయడం వల్ల పరిశ్రమల స్థాపన ప్రక్రియ ఎంతో వేగవంతం అవుతుంది. ఈ పథకంలో భాగంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కులు కనీసం 100 ఎకరాల నుంచి 1,000 ఎకరాల విస్తీర్ణంలో ఉంటాయి. అయితే ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంతాలకు మాత్రం కనీస విస్తీర్ణం 25 ఎకరాలుగా నిర్ణయించారు. ఈ పార్కులలో కేంద్ర ప్రభుత్వం ఎకరానికి 1 కోటి రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, భూగర్భ విద్యుత్ లైన్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ, నీటి సరఫరా వంటి ప్రాథమిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. వీటితో పాటు ఫ్యాక్టరీ షెడ్లు, పరిశోధనా కేంద్రాలు, గిడ్డంగులు, కార్మికులకు నివాస సముదాయాలు వంటి అదనపు సౌకర్యాలను కూడా నిర్మిస్తారు. ప్రాజెక్టు బయట ఉన్న ప్రధాన రోడ్లు, ఇతర రవాణా మార్గాలతో అనుసంధానం చేయడానికి ప్రాజెక్టు వ్యయంలో 25% వరకు ప్రభుత్వం అదనంగా సాయం చేస్తుంది. పారిశ్రామిక పార్కుల అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థపై విశేషమైన సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఒకే ప్రాంతంలో అనేక పరిశ్రమలు కొలువుదీరడం వల్ల ఉత్పత్తి వ్యయం గణనీయంగా తగ్గుతుంది, రవాణా ఖర్చులు ఆదా అవుతాయి. ఈ పార్కులలో ముందే సిద్ధం చేసిన మౌలిక సదుపాయాలు ఉండటం వల్ల కంపెనీలు తమ సమయాన్ని, వనరులను కేవలం ఉత్పత్తిపైనే దృష్టి పెట్టడానికి వీలవుతుంది. దీనివల్ల పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు పెరిగి విదేశీ మారకద్రవ్యం భారీగా దేశంలోకి వస్తుంది. స్థానిక ముడిసరుకులకు గిరాకీ పెరగడం వల్ల వ్యవసాయం, మైనింగ్ వంటి అనుబంధ రంగాలు కూడా ఆర్థికంగా బలపడతాయి. తద్వారా దేశ స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు వేగవంతం అవుతుంది. ఉపాధి కల్పనలో ఈ పారిశ్రామిక పార్కులు కీలక పాత్ర పోషిస్తాయి. భవ్య పథకం ద్వారా సుమారు 15,00,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో ముందుగా కార్మికులకు, ఇంజనీర్లకు పనులు దొరుకుతాయి. ఫ్యాక్టరీలు ప్రారంభమైన తర్వాత సాంకేతిక నిపుణులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, నిర్వహణ సిబ్బందికి శాశ్వత ప్రాతిపదికన ఉపాధి దొరుకుతుంది. పరోక్షంగా రవాణా, సరుకు రవాణా సేవలు, ఆతిథ్య రంగం, వ్యాపార సంబంధిత సేవా రంగాలలో కూడా లక్షలాది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. దీనివల్ల యువతకు తమ సొంత రాష్ట్రాల్లోనే ఉపాధి అవకాశాలు లభించి వలసలు తగ్గుతాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడతాయి. పెట్టుబడులను ఆకర్షించడంలో భవ్య పథకం ఒక విప్లవాత్మకమైన అడుగు. సాధారణంగా పరిశ్రమలు స్థాపించాలంటే భూసేకరణ, ప్రభుత్వ అనుమతులు, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కోసం వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కానీ ముందుగానే సర్వ సదుపాయాలు కల్పించిన ఈ విధానంలో ఏక గవాక్ష పద్ధతి ద్వారా అన్ని అనుమతులు సులభంగా లభిస్తాయి. అన్నీ సిద్ధంగా ఉండటం వల్ల దేశీయ పెట్టుబడిదారులతో పాటు విదేశీ బహుళజాతి సంస్థలు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపుతాయి. ప్రపంచ వ్యాపార సరఫరా వ్యవస్థలో ఆసియాలోని ఇతర దేశాలకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఎంచుకుంటున్న కంపెనీలకు ఈ పార్కులు అత్యుత్తమ గమ్యస్థానాలుగా మారతాయి.

ఈ పారిశ్రామిక పార్కులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, పర్యావరణ హితంగా నిర్మించనున్నారు. పీఎం గతిశక్తి విధానాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుల రవాణా అనుసంధానాన్ని ప్లాన్ చేస్తున్నారు. సౌర విద్యుత్, ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వాడకానికి పెద్దపీట వేస్తారు. భవిష్యత్తులో రోడ్లు తవ్వాల్సిన అవసరం లేకుండా ముందుగానే భూగర్భంలో పైపులైన్లు, కరెంటు తీగలు ఏర్పాటు చేస్తారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ ప్రాజెక్టు దేశంలో తయారీ రంగాన్ని శిఖరాగ్రానికి చేర్చి స్వావలంబన సాధించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుంది. భవ్య పథకం కింద నిర్మించే పారిశ్రామిక పార్కులు కేవలం ఉత్పత్తి కేంద్రాలుగా మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నిలయాలుగా మారుతాయి. ఈ పార్కులలో పరిశ్రమలకు అవసరమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేస్తారు, వ్యర్థాల నిర్వహణ కోసం అత్యాధునిక శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తారు. దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, పరిశ్రమలు పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా నడవడానికి వీలవుతుంది. డిజిటల్ మౌలిక సదుపాయాలైన హై-స్పీడ్ ఇంటర్నెట్, డేటా సెంటర్లు ఈ పార్కులలో అంతర్భాగంగా ఉండటం వల్ల ఐటి అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడ విస్తరించడానికి అవకాశం ఉంటుంది. పారిశ్రామిక పార్కుల వల్ల కలిగే మరో ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, ఇవి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) ఒక గొప్ప వేదికను అందిస్తాయి. పెద్ద పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ముడిసరుకును సరఫరా చేసే చిన్న పరిశ్రమలు అదే ప్రాంగణంలో లేదా సమీపంలో ఉండటం వల్ల సరఫరా గొలుసు వ్యవస్థ ఎంతో పటిష్టంగా మారుతుంది. దీనివల్ల రవాణా ఖర్చు తగ్గడమే కాకుండా, చిన్న పరిశ్రమలకు స్థిరమైన మార్కెట్ లభిస్తుంది. ప్రభుత్వం ఈ పార్కులలో ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక రాయితీలు, తక్కువ వడ్డీకి రుణాలు, అద్దె ప్రాతిపదికన షెడ్లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల స్వయం ఉపాధి పెరిగి నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుంది. ముఖ్యంగా ఈ పథకం దేశంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చిహ్నంగా నిలుస్తుంది. కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాలకు పరిశ్రమలను తరలించడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగిపోతాయి. పారిశ్రామిక పార్కులు ఏర్పాటైన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలైన పాఠశాలలు, ఆసుపత్రులు, వినోద కేంద్రాలు వంటివి సహజంగానే వృద్ధి చెందుతాయి, తద్వారా ఆయా ప్రాంతాల రూపురేఖలే మారిపోతాయి. స్థానిక ప్రజలకు మెరుగైన ఉపాధి, ఆదాయ మార్గాలు లభించడం వల్ల వారి కొనుగోలు శక్తి పెరిగి దేశీయ వినియోగం కూడా వృద్ధి చెందుతుంది. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా భారతదేశం ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) ఎదుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో వస్తున్న మార్పులను భారత్ తనకు అనుకూలంగా మార్చుకోవడానికి భవ్య పథకం ఒక బలమైన పునాది. దేశంలో సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తూ, ఎర్రకోట అడ్డంకులనుతొలగించి,పారిశ్రామికవేత్తలకు వాతావరణాన్ని కల్పించడం ద్వారా ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించడం ఈ పథకం యొక్క అంతిమ లక్ష్యం. మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని నిజం చేస్తూ, భవిష్యత్ తరాలకు సుసంపన్నమైన భారతాన్ని అందించడంలో ఈ పారిశ్రామిక విప్లవం కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద చెప్పాలంటే, భవ్య పథకం భారత పారిశ్రామిక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ఒక అద్భుతమైన ప్రణాళిక. కేవలం కర్మాగారాల ఏర్పాటుకే పరిమితం కాకుండా, మౌలిక సదుపాయాల కల్పన, భారీ పెట్టుబడుల ఆకర్షణ, లక్షలాది మందికి ఉపాధి కల్పన వంటి బహుముఖ లక్ష్యాలతో ఈ పథకం రూపొందించబడింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల దిశగా నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రాంతీయ అసమానతలను తొలగించి, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో సైతం పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావడం ద్వారా నవ భారత నిర్మాణానికి ఇది ఒక గట్టి పునాదిగా నిలుస్తుంది. పర్యావరణ హిత మైన పద్ధతులు, అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ పారిశ్రామిక పార్కులు భవిష్యత్తులో భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా నిలబెడతాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఇరాన్ 'మోసాయిక్ డిఫెన్స్' ఇజ్రాయిల్ ఛేధించగలదా?



- అగ్రనేతల వరుస హత్యలతో ఇరాన్ పట్టు కోల్పోతుందన్న ట్రంప్
- అంతర్గత తిరుగుబాట్లు దేశాన్ని ముక్కలు చేస్తాయన్న విశ్లేషణలు
- అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఇరాన్‌లో పటిష్టమైన వ్యవస్థ
- విలాయత్-ఎ-ఫకీహ్ అనే సిద్ధాంతపరమైన పునాదులపై ఇరాన్ పాలన
- ప్రజల్లో జాతీయవాదాన్ని, బాహ్య శత్రువుపై వ్యతిరేకతను మరింత పెంచేలా చర్యలు
- ఈ కారణాలతోనే ఎవరికీ లొంగని ఇరాన్ పాలకులు

తేజస్విని
హైదరాబాద్

2026 ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతుల్లా ఖమేనీ హత్యానంతరం ఆ దేశం అంధకారంలోకి వెళ్తుందని ప్రపంచ దేశాలు భావించాయి. అగ్రనేతల వరుస హత్యలతో ఇరాన్ తన పట్టు కోల్పోతుందని, అంతర్గత తిరుగుబాట్లు దేశాన్ని ముక్కలు చేస్తాయని విశ్లేషణలు వెలువడ్డాయి. అయితే, ఇరాన్ గత నాలుగు దశాబ్దాలుగా ఇటువంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థను నిర్మించుకుంది. నాయకత్వ శూన్యత ఏర్పడినప్పుడు దేశాన్ని ఎవరు నడిపించాలో, సైన్యం ఎలా స్పందించాలో తెలిపే స్పష్టమైన ప్రణాళికలు ఇరాన్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. కేవలం వ్యక్తులపై కాకుండా విలాయత్-ఎ-ఫకీహ్ అనే సిద్ధాంతపరమైన పునాదులపై ఇరాన్ పాలన సాగుతుంది. దీనివల్ల ఒక నాయకుడు మరణించినా, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు నిపుణుల మండలి తక్షణమే చర్యలు చేపడుతుంది. శత్రువుల దాడులు దేశాన్ని బలహీనపరచడానికి బదులు, ప్రజల్లో జాతీయవాదాన్ని, బాహ్య శత్రువుపై వ్యతిరేకతను మరింత పెంచుతాయి. ఈ ఐక్యతే ఇరాన్‌ను ఎంతటి దారుణమైన పరిస్థితుల్లోనైనా బలంగా నిలబెడుతుంది. ప్రస్తుత ఆధునిక యుద్ధ తంత్రంలో ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాలు శత్రువులకు అంతుచిక్కని విధంగా ఉన్నాయి. సాంకేతికతలో తనకంటే బలమైన దేశాలను సైతం నిరోధించగల శక్తిని ఇరాన్ సమకూర్చుకుంది. రాజకీయ సంక్షోభం తలెత్తినప్పుడు సైన్యం మొత్తం పగ్గాలను తన చేతుల్లోకి తీసుకుని, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటంలో రాజీ పడదు. ఈ విధమైన వ్యవస్థాగత సిద్ధత ఇరాన్‌ను ఒక అజేయమైన శక్తిగా ప్రపంచ పటంలో నిలుపుతోంది.

### మోసాయిక్ రక్షణ వ్యవస్థ – అజేయమైన సైనిక వ్యూహం

ఇరాన్ సైన్యం రూపొందించిన మోసాయిక్ డిఫెన్స్ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన రక్షణ వ్యూహాలలో ఒకటి. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, దేశంపై భారీ స్థాయిలో దాడులు జరిగినప్పుడు లేదా కేంద్ర నాయకత్వంతో సంబంధాలు తెగిపోయినప్పుడు కూడా పోరాటాన్ని కొనసాగించడం. ఇరాన్ తన భూభాగాన్ని అనేక చిన్న చిన్న స్వయంప్రతిపత్తి కలిగిన రక్షణ విభాగాలుగా విభజించింది. ప్రతి విభాగం తన పరిధిలో ఉన్న వనరులతో, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ శత్రువును ఎదుర్కోగలదు. ఈ వ్యవస్థలో భాగంగా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దేశవ్యాప్తంగా వేలాది భూగర్భ క్షిపణి కేంద్రాలను, డ్రోన్ లాంచ్ ప్యాడ్లను నిర్మించారు. ఒకవేళ రాజధాని టెహ్రాన్ శత్రువుల ఆధీనంలోకి వెళ్లినా, మారుమూల ప్రాంతాల్లో ఉన్న సైనిక విభాగాలు గెరిల్లా యుద్ధం ద్వారా శత్రువును ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. కేవలం క్షిపణులపైనే కాకుండా, మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థలు , రహస్య సొరంగ మార్గాలపై ఈ వ్యవస్థ ఆధారపడి పనిచేస్తుంది. దీనివల్ల శత్రువుకు ఎక్కడి నుండి దాడి జరుగుతుందో ఊహించడం అసాధ్యం అవుతుంది. మోసాయిక్ రక్షణ అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదు, ఇది ఒక మానసిక యుద్ధ తంత్రం కూడా. స్థానిక ప్రజలను, స్వచ్ఛంద దళాలను (బసీజ్) ఈ వ్యవస్థలో భాగస్వాములను చేస్తారు. దీనివల్ల శత్రు సైన్యం లోపలికి ప్రవేశించినప్పుడు ప్రతి అడుగులోనూ ప్రతిఘటన ఎదురవుతుంది. ఆధునిక విమానాలు, బాంబులతో భవనాలను ధ్వంసం చేయవచ్చు కానీ, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఈ అదృశ్య సైనిక నెట్‌వర్క్‌ను నిర్మూలించడం ఇజ్రాయెల్ వంటి దేశాలకు అతిపెద్ద సవాలుగా మారుతుంది.

### భౌగోళిక అనుకూలతలు – సహజసిద్ధమైన కోట

ఇరాన్ భౌగోళిక పింఛం ఆ దేశానికి దేవుడిచ్చిన వరం అని చెప్పవచ్చు. దేశానికి పశ్చిమ దిశలో ఉన్న జాగ్రోస్ పర్వతాలు , ఉత్తరాన ఉన్న అల్బోర్జ్ పర్వత శ్రేణులు శత్రువుల భూతల దాడులకు సహజమైన అడ్డంకులుగా నిలుస్తాయి. ఈ కఠినమైన పర్వత మార్గాలను దాటుకుని ట్యాంకులు లేదా భారీ సైనిక బలగాలు లోపలికి రావడం ఆత్మహత్యతో సమానం. ఇరాన్ సైన్యం ఈ పర్వత లోయల్లో అత్యంత శక్తివంతమైన వైమానిక రక్షణ వ్యవస్థలను, క్షిపణి లాంచర్లను అమర్చింది. పర్వతాలతో పాటు ఇరాన్ తీరరేఖ వ్యూహాత్మకంగా చాలా కీలకం. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి ప్రపంచ చమురు వ్యాపారానికి గుండెకాయ వంటిది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధనం చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోతుంది. ఇది కేవలం ఇజ్రాయెల్‌నే కాకుండా, అమెరికా , ఇతర పాశ్చాత్య దేశాలను కూడా ఒత్తిడికి గురిచేసే శక్తివంతమైన ఆయుధం. సముద్ర గర్భంలో మైన్లను అమర్చడం , వేగవంతమైన చిన్న తరహా బోట్లతో దాడులు చేయడం ఇరాన్ నౌకాదళం యొక్క ప్రత్యేకత. దేశం లోపలి భాగంలో ఉన్న విశాలమైన ఎడారులు శత్రు సైన్యాన్ని పక్కదారి పట్టించడానికి ఉపయోగపడతాయి. ఎండ తీవ్రత , నీటి కొరత ఉన్న ఈ ప్రాంతాల్లో యుద్ధం చేయడం విదేశీ సైన్యాలకు చాలా కష్టమైన పని. ఇరాన్ తన ప్రధాన పరిశ్రమలను , అణు కేంద్రాలను ఈ కఠినమైన భూభాగాల్లోనే భూగర్భంలో నిర్మించింది. ఈ భౌగోళిక రక్షణ కవచం వల్లనే ఇరాన్ దశాబ్దాలుగా శత్రువుల నేరుగా చేసే దాడుల నుండి సురక్షితంగా ఉండగలుగుతోంది.

### హమాస్,హిజ్బుల్లా,హూతీలు– బాహ్య రక్షణ కవచం

ఇరాన్ తన దేశ సరిహద్దుల వెలుపల శత్రువును నిరోధించడానికి యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్ (ప్రతిఘటన కూటమి) అనే వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో ప్రధానంగా మూడు శక్తులు ఉన్నాయి: పాలస్తీనాలోని హమాస్, లెబనాన్‌లోని హిజ్బుల్లా, యెమెన్‌లోని హూతీలు. ఈ మూడు సంస్థలకు ఇరాన్ భారీగా నిధులు, అత్యాధునిక ఆయుధాలు, సైనిక శిక్షణను అందిస్తుంది. ఇజ్రాయెల్ లేదా అమెరికా ఇరాన్‌పై దాడి చేయాలనుకుంటే, ఈ మూడు శక్తులు ఒకేసారి వేర్వేరు దిశల నుండి దాడులు చేయడం ద్వారా శత్రువును ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

హిజ్బుల్లా వద్ద లక్షకు పైగా క్షిపణులు ఉన్నాయి, ఇవి ఇజ్రాయెల్ లోని ఏ ప్రాంతాన్నైనా తాకగలవు. హమాస్ గెరిల్లా యుద్ధ తంత్రాలతో ఇజ్రాయెల్ సైన్యాన్ని నిరంతరం ఒత్తిడికి గురిచేస్తుంది. యెమెన్‌లోని హూతీలు ఎర్ర సముద్రంలో నౌకాయానాన్ని స్తంభింపజేయడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని శాసించగలరు. ఈ మూడు శక్తులు కలిసి పనిచేయడం వల్ల ఇరాన్ నేరుగా యుద్ధంలోకి దిగకుండానే తన శత్రువులను బలహీనపరచగలుగుతోంది. గతంలో 2006 లెబనాన్ యుద్ధం లేదా ఇటీవలి గాజా ఘర్షణల సమయంలో ఈ సంస్థలు ఇరాన్ అందించిన డ్రోన్లు, క్షిపణులను సమర్థవంతంగా ఉపయోగించాయి. ఇరాన్ అగ్రనేతలపై దాడులు జరిగినప్పుడు, ఈ కూటమి తన ప్రతిఘటనను తీవ్రతరం చేస్తుంది. నాయకత్వం మారినా ఈ సంస్థల మధ్య ఉన్న సమన్వయం దెబ్బతినకుండా ఉండేలా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రత్యేక విభాగాన్ని (ఖుద్స్ ఫోర్స్) నిర్వహిస్తున్నారు. దీనివల్ల ఇరాన్ ఒక వ్యక్తిపై కాకుండా ఒక వ్యవస్థపై ఆధారపడి తన విదేశీ రక్షణ వ్యూహాన్ని కొనసాగిస్తోంది.

### ఇరాన్ ముందస్తు సిద్ధత:

ఇరాన్ చరిత్రను గమనిస్తే, ఆ దేశం తన అగ్రనేతల మరణాలను లేదా హత్యలను ముందే ఊహించి వ్యవస్థలను సిద్ధం చేసిన దాఖలాలు ఉన్నాయి. 1980లలో ఇరాక్-ఇరాన్ యుద్ధం సమయంలో అనేకమంది కీలక నాయకులు మరణించినా, ఇరాన్ తన పట్టును కోల్పోలేదు. అలాగే 2020లో జనరల్ ఖాసీం సులేమానీ హత్య జరిగినప్పుడు, ఇరాన్ వెంటనే ప్రతిస్పందించి అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు చేసింది. అప్పట్లోనే ఇరాన్ తన సైనిక విభాగాలకు వికేంద్రీకృత అధికారాలను ఇచ్చింది.

ఖమేనీ వంటి అత్యున్నత నాయకుడు లక్ష్యంగా మారతారని ఇరాన్ 20 ఏళ్ల క్రితమే గ్రహించింది. అందుకే రహస్యంగా సుప్రీం కౌన్సిల్ అనే వ్యవస్థను బలోపేతం చేసింది. ఒక నాయకుడు మరణించిన కొన్ని గంటల్లోనే కొత్త నాయకుడిని ఎన్నుకునే ప్రక్రియ అక్కడ సిద్ధంగా ఉంటుంది. గతంలో అణు శాస్త్రవేత్తల హత్యలు జరిగినప్పుడు కూడా ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఆపకపోవడమే కాకుండా, మరింత వేగవంతం చేసింది. ఇది వారి వ్యవస్థాగత పటిష్టతను చాటిచెబుతుంది. ఈ సిద్ధతలో భాగంగానే ఇరాన్ తన ఆయుధ కర్మాగారాలను భూగర్భంలోకి మార్చింది. ఒకే చోట కాకుండా వేర్వేరు రహస్య ప్రాంతాలలో ఆయుధాలను నిల్వ చేయడం వల్ల, ఒక నాయకత్వ కేంద్రం ధ్వంసమైనా మిగిలిన విభాగాలు తమ కార్యకలాపాలను సాగించగలవు. గత దశాబ్ద కాలంగా ఇరాన్ చేస్తున్న యుద్ధ విన్యాసాలు (మాన్యువర్స్) అన్నీ కూడా ఒక అకస్మాత్తు నాయకత్వ శూన్యత ఏర్పడితే సైన్యం ఎలా స్పందించాలో శిక్షణ ఇవ్వడానికే ఉద్దేశించబడ్డాయి.

### అమలు –వ్యూహాత్మక విజయాలు:


ఇరాన్ తాను రూపొందించుకున్న ప్రణాళికలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా డ్రోన్ సాంకేతికతలో ఇరాన్ సాధించిన అభివృద్ధి దీనికి నిదర్శనం. ఆంక్షల నడుమ కూడా రష్యా వంటి దేశాలకు డ్రోన్లను సరఫరా చేసే స్థాయికి ఎదగడం వారి ముందస్తు ప్రణాళికలో భాగమే. శత్రువు తన గగనతలాన్ని మూసివేసినా, తక్కువ ఖర్చుతో కూడిన ఆత్మాహుతి డ్రోన్ల ద్వారా ప్రతిదాడి చేయవచ్చని ఇరాన్ నిరూపించింది. దౌత్యపరంగా కూడా ఇరాన్ తన వ్యూహాలను అమలు చేస్తోంది. ఇజ్రాయెల్ దాడుల నుండి రక్షణ పొందడానికి చైనాతో 25 ఏళ్ల వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనివల్ల ఆర్థికంగా కుప్పకూలిపోకుండా మద్దతు లభిస్తుంది. అలాగే రష్యాతో రక్షణ ఒప్పందాల ద్వారా అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను (ఉదాహరణకు ఎస్-400 వంటివి) సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. నాయకత్వంపై దాడి జరిగితే అది కేవలం ఇరాన్ పై జరిగిన దాడి మాత్రమే కాకుండా, ఈ మొత్తం కూటమిపై జరిగిన దాడిగా ఇరాన్ ప్రపంచానికి సంకేతాలు పంపుతోంది. ఇరాన్ తన మోసాయిక్ డిఫెన్స్ వ్యవస్థను కేవలం సైనిక పరంగానే కాకుండా రాజకీయంగా కూడా అమలు చేస్తోంది. దేశంలోని ప్రతి ప్రావిన్స్ లో ఒక మినీ ప్రభుత్వం లాంటి వ్యవస్థ ఉంటుంది. దీనివల్ల కేంద్రం నుంచి ఆదేశాలు అందకపోయినా స్థానిక కమాండర్లు యుద్ధాన్ని కొనసాగిస్తారు. ఇటువంటి పటిష్టమైన నిర్మాణం, ముందస్తు అనుభవాలు , 3 హెచ్ కూటమి మద్దతు ఉండటం వల్ల అగ్రనేతల హత్యలు జరిగినప్పటికీ ఇరాన్ ఒక శక్తివంతమైన దేశంగా తన ఉనికిని కాపాడుకోగలుగుతోంది.

### ఇజ్రాయెల్ సవాళ్లు :

ఇజ్రాయెల్ తన అధునాతన నిఘా వ్యవస్థలు , వైమానిక శక్తితో ఇరాన్ అగ్రనేతలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, కేవలం నాయకులను చంపడం వల్ల ఇరాన్ అణు కార్యక్రమాన్ని లేదా సైనిక పటిమను ఆపడం సాధ్యం కాకపోవచ్చు. ఇరాన్ తన అణు కేంద్రాలను భూగర్భంలో వందలాది అడుగుల లోతులో నిర్మించింది. వీటిని సాధారణ బాంబులతో ధ్వంసం చేయడం ఇజ్రాయెల్‌కు పెద్ద సవాలు.

ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ వంటి వ్యవస్థలతో రక్షణ పొందుతున్నప్పటికీ, ఇరాన్ ప్రయోగించే వేలాది డ్రోన్లు , క్షిపణులు ఒకేసారి దాడి చేస్తే ఆ రక్షణ కవచం విఫలమయ్యే అవకాశం ఉంది. ఇరాన్ వద్ద ఉన్న లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులు నేరుగా ఇజ్రాయెల్ నగరాలను తాకగలవు. దీనికి తోడు లెబనాన్ లోని హిజ్బుల్లా , యెమెన్ లోని హూతీలు ఇరాన్ తరపున ఇజ్రాయెల్‌ను అన్ని వైపుల నుండి చుట్టుముట్టగలరు. ఇరాన్ రక్షణ వ్యవస్థలో ఉన్న లోతులను ఛేధించడం ఇజ్రాయెల్‌కు అంత సులభం కాదు. సైనిక పరంగా ఇజ్రాయెల్ శక్తివంతమైనది అయినప్పటికీ, సుదీర్ఘ కాలం పాటు యుద్ధం కొనసాగితే ఇరాన్ ఇచ్చే ప్రతిఘటనను తట్టుకో వడం కష్టమవుతుంది. ఇరాన్ పౌరులలో ఉన్న మతపరమైన ఆవేశం , దేశభక్తి వారిని బలవన్మరణాలకు కూడా వెనుకాడని సైనికులుగా మారుస్తుంది. ఇరాన్ అగ్రనేతలు తమ మరణాన్ని లేదా హత్యలను ముందే ఊహించి దేశాన్ని సిద్ధం చేశారు. షాడో గవర్నమెంట్ లేదా ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. నాయకత్వం తుడిచిపెట్టుకుపోయినా, దేశం తదుపరి నిర్ణయాలు ఎలా తీసుకోవాలో స్పష్ట మైన మార్గదర్శకాలు ఉన్నాయి. ఇది దేశాన్ని అరాచకత్వం నుండి కాపాడు తుంది. ఆర్థికంగా కూడా ఇరాన్ దశా బ్దాలుగా ఆంక్షలను ఎదుర్కొంటూ స్వయం సమృద్ధిని సాధించింది. తన సొంతంగా ఆయుధాలను తయారు చేసు కోవడం, డ్రోన్ సాంకేతికతలో ప్రపంచ స్థాయికి ఎదగడం వారి ముందస్తు ప్రణాళికలో భాగమే. శత్రువు ఏ క్షణమైనా దాడి చేయవచ్చనే నెపంతో నిరంతరం యుద్ధ విన్యాసాలు నిర్వహిస్తూ సైన్యాన్ని సన్నద్ధం చేస్తూనే ఉంటారు. సైనిక పరంగానే కాకుండా సైబర్ రంగంలో కూడా ఇరాన్ తన శక్తిని పెంచుకుంది. శత్రువుల మౌలిక సదుపాయాలను సైబర్ దాడుల ద్వారా దెబ్బతీయడం ద్వారా యుద్ధాన్ని వారి దేశంలోకి తీసుకెళ్లగలదు. ఈ విధమైన బహుముఖ వ్యూహాలు , దశాబ్దాల తరబడి చేసిన సన్నాహాలు ఇరాన్‌ను ఎంతటి విపత్కర పరిస్థితుల్లోనైనా బలంగా నిలబడేలా చేస్తున్నాయి.

మొత్తం మీద చెప్పాలంటే, ఇరాన్ యొక్క మోసాయిక్ డిఫెన్స్ వ్యవస్థను ఛేదించడం ఏ ఆధునిక సైన్యానికైనా అత్యంత కఠినమైన సవాలు. ఈ వ్యవస్థ యొక్క వికేంద్రీకృత స్వభావం వల్ల, కేవలం రాజధానిని లేదా అగ్ర నాయకత్వాన్ని దెబ్బతీయడం ద్వారా యుద్ధాన్ని ముగించడం సాధ్యం కాదు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న వేలాది స్వయంప్రతిపత్తి కలిగిన సైనిక విభాగాలు, భూగర్భ క్షిపణి నగరాలు, 3 హెచ్ (హమాస్, హిజ్బుల్లా, హూతీలు) వంటి బాహ్య రక్షణ కవచాలు ఇరాన్‌ను ఒక అజేయమైన కోటగా మారుస్తున్నాయి. సాంకేతికతలో శత్రువు ఎంతటి ఆధిక్యత కలిగినా, ఇరాన్ అనుసరిస్తున్న గెరిల్లా వ్యూహాలు, భౌగోళిక అనుకూలతలు ఎదురుదాడిని నిరంతరం కొనసాగించేలా చేస్తాయి. దశాబ్దాల తరబడి చేసిన ముందస్తు ప్రణాళికలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో ఉన్న పటిష్టమైన యంత్రాంగం వల్ల, నాయకత్వ శూన్యత ఏర్పడినా ఇరాన్ రక్షణ వ్యవస్థ చెక్కుచెదరకుండా నిలబడుతుంది. అందుకే, బాహ్య శక్తులు ఎంతటి దాడులు చేసినా ఇరాన్ వ్యవస్థను పూర్తిగా లొంగదీసుకోవడం లేదా ఓడించడం అనేది అంతర్జాతీయ సైనిక చరిత్రలో ఒక అసాధ్యమైన ప్రక్రియగా మిగిలిపోతుంది.



# సరిహద్దులు లేని ప్రపంచంలో అదృశ్య నేరగాళ్లు!

- మేకల క్రిష్ణ,
9948556978

ప్రపంచం వేగంగా ఒక "ప్రపంచ గ్రామం"గా మారుతున్న ఈ డిజిటల్ యుగంలో, నేరాల స్వభావం పూర్తిగా రూపాంతరం చెందుతోంది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు, నేరాల కార్యాలయం విడుదల చేసిన ప్రపంచ నేర ధోరణుల నివేదిక 2023 ప్రకారం, అంతర్జాతీయ నేర ముఠాలు సాంకేతిక వేదికలను వినియోగిస్తూ దేశాల మధ్య ఉన్న భౌగోళిక సరిహద్దులను అదృశ్యం చేస్తున్నాయి. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ 2024 అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా అంతర్జాల వినియోగదారుల సంఖ్య 540 కోట్లు (5.4 బిలియన్లు) దాటింది. ఇది ఎంతటి డిజిటల్ విప్లవమో, నేరగాళ్లకు అంతటి విస్తృత అవకాశాలను కల్పించింది. ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేసిన గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ 2024 లో సైబర్ నేరాలను రాబోయే పదేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎదురయ్యే అతిపెద్ద ముప్పులలో ఒకటిగా పేర్కొనడం గమనార్హం.

### డిజిటల్ సొమ్ముకు అదృశ్య కన్నం

అమెరికా నిఘా సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ 2024 మార్చిలో వెల్లడించిన ఇంటర్నెట్ క్రైమ్ రిపోర్ట్ 2023 ప్రకారం, సైబర్ మోసాల వల్ల కేవలం ఏడాది కాలంలోనే 12.5 బిలియన్ డాలర్ల (సుమారు 1,00,000 కోట్లు) భారీ నష్టం నమోదైంది. ఫిషింగ్, రాన్సమ్‌వేర్ వంటి దాడులు మునుపెన్నడూ లేనంతగా పెరిగాయని ఈ నివేదిక రుజువు చేస్తోంది. యూరోపోల్ 2023 విశ్లేషణలో సైబర్ నేరం అనేది ఇప్పుడు ఒక "అద్దె సేవ"గా మారిపోయింది. అంటే, నేరగాళ్లు తమ అక్రమ నైపుణ్యాలను డార్క్ వెబ్ వేదికల్లో బహిరంగంగా అద్దెకు ఇస్తున్నారు. భారతదేశంలో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విడుదల చేసిన క్రైమ్ ఇన్ ఇండియా 2022 (డిసెంబర్ 2023లో వెల్లడైనది) నివేదిక ప్రకారం, సైబర్ నేరాల నమోదులో ఏడాదికేడాది 25% పెరుగుదల కనిపిస్తోంది. దీనిని అరికట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ 202324 లో "మనీ మ్యూల్ అకౌంట్స్" (నేరగాళ్లు ఇతరుల ఖాతాలను నేరాలకు వాడటం)పై కఠినమైన హెచ్చరికలు జారీ చేసింది.

### సామాన్యుడి ఆస్తికి అదృశ్య ముప్పు

ఇంటర్‌పోల్, ఇతర అంతర్జాతీయ భద్రతా సంస్థల నివేదికల ప్రకారం, 'గుర్తింపు చోరీ' అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా పెరుగుతున్న నేరం. సమ్‌సబ్ ఐడెంటిటీ ఫ్రాడ్ రిపోర్ట్ 2023 ప్రకారం, డీప్‌ఫేక్ సాంకేతికతను వాడుతూ వ్యక్తుల ముఖకవళికలు, వాయిస్‌లను అనుకరిస్తూ చేసే ఆర్థిక నేరాలు గత ఏడాదితో పోలిస్తే కొన్ని సైబర్ సెక్యూరిటీ నివేదికల ప్రకారం డీప్‌ఫేక్ ఆధారిత మోసాలలో గణనీయమైన పెరుగుదల నమోదైనట్లు సూచించబడింది. ముఖ్యంగా భూ రికార్డుల వంటి డిజిటల్ డేటాలో డిజిటల్ ఫోర్జరీ ద్వారా తారుమార్లు చేస్తున్న ఉదంతాలు భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో 2023-24 లో వెలుగుచూశాయి. ఒక్కసారి ప్రభుత్వ రికార్డుల్లో తప్పుడు సమాచారం నమోదైతే, దానిని సరిచేసుకోవడానికి బాధితులు సగటున కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలిక న్యాయపరమైన వివాదాలు ఎదురవుతున్నాయని విశ్లేషణలు సూచిస్తున్నాయి.

### నిజానిజాల మధ్య సన్నని రేఖ


కృత్రిమ మేధస్సు ఆధారిత డీప్‌ఫేక్ సాంకేతికత వల్ల డిజిటల్ సాక్ష్యాల విశ్వసనీయతపై నేడు ప్రపంచవ్యాప్త చర్చ జరుగుతోంది. 202324 లో అనేక దేశాల్లో నమోదైన ఆన్‌లైన్ మోసాలు, బ్లాక్‌మెయిల్ కేసులు సమస్య తీవ్రతను తెలియజేస్తున్నాయి. సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం 2023 ని తీసుకువచ్చినప్పటికీ, సాంకేతిక మార్పుల వేగాన్ని అందుకోవడం ఫోరెన్సిక్ నిపుణులకు పెద్ద పరీక్షగా మారింది. కోర్టుల్లో సమర్పించే వీడియో/ఆడియో క్లిప్పింగుల మెటాడేటా ను విశ్లేషించడం ఇప్పుడు తప్పనిసరిగా మారింది.

### నిఘా నీడలో స్వేచ్ఛా గొంతుకలు

వ్యక్తిగత పరికరాలపై నిఘా పెట్టే స్పైవేర్ల వినియోగంపై అమ్నెస్టీ ఇంటర్నేషనల్, రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ తమ 2023-24 నివేదికల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. మీడియా నివేదికలు, హక్కుల సంస్థల అధ్యయనాల్లో ప్రస్తావించబడిన స్పైవేర్ వినియోగంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా కొన్ని సైబర్ సెక్యూరిటీ నివేదికల ప్రకారం, డీప్‌ఫేక్ ఆధారిత మోసాలలో గణనీయమైన పెరుగుదల నమోదైనట్లు సూచించబడింది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ల ద్వారా జర్నలిస్టులు, కార్యకర్తల వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఆందోళనలు వ్యక్తమయ్యాయని పేర్కొన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో భావప్రకటన స్వేచ్ఛను కాపాడటానికి పారదర్శకమైన నిఘా నియంత్రణలు, న్యాయపరమైన పర్యవేక్షణ ఉండాలని సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.

### అప్రమత్తతే అజేయమైన ఆయుధం

అంతర్జాతీయ ద్రవ్య నిధి తన తాజా గ్లోబల్ ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్ లో సైబర్ ముప్పులు దేశాల బ్యాంకింగ్ వ్యవస్థలపై గణనీయమైన





ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరించింది. పరిస్థితిని ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వాలు మాత్రమే కాదు, పౌర సమాజం కూడా సమన్వయంతో పనిచేయాలి. కంటికి కనిపించని డిజిటల్ యుద్ధంలో మనం క్లిక్ చేసే ప్రతి లింక్, మనం సెట్ చేసే ప్రతి పాస్‌వర్డ్ ఒక రక్షణ కవచం లాంటివి. బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన మరియు నిరంతర అప్రమత్తత మాత్రమే రేపటి సురక్షిత సమాజానికి బలమైన పునాది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హైదరాబాద్‌లో కొత్త శాఖ ప్రారంభించిన సంస్థ



ఆనంద్ రాఠీ గ్లోబల్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ హైదరాబాద్ నగరంలో కొత్త శాఖను ప్రారంభించి దక్షిణ భారతంలో తన విస్తరణకు మరింత బలం చేకూర్చింది. ఈ శాఖ ద్వారా స్థిరాస్తి పై రుణాలు, భద్రతలపై రుణాలు వంటి వివిధ ఆర్థిక సేవలను వ్యక్తులు మరియు వ్యాపారాలకు అందించనుంది. వేగవంతమైన సేవలు, పారదర్శక విధానాలు మరియు స్థానిక బృందాల ద్వారా వినియోగదారులకు సౌకర్యవంతమైన ఆర్థిక పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక కేంద్రంగా ఉన్న ఈ నగరంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మరియు ఐటి రంగం విస్తరణతో రుణాల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రారంభం కీలకంగా మారింది.

## ఎడెల్‌వైస్ ఉద్యోగులకు ఉత్తమ సంస్థగా ఆరవసారి గుర్తింపు

ఎడెల్‌వైస్ జీవిత బీమా సంస్థ వరుసగా ఆరవసారి ఉత్తమ కార్యాలయంగా గుర్తింపు పొందింది. ఉద్యోగుల అభివృద్ధి, దీర్ఘకాలిక వృత్తి అవకాశాలు మరియు సుస్థిరమైన పనిసంస్కృతి నిర్మాణంపై సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టింది. అంతర్గత నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అధిక శాతం ఉన్నత స్థాయి నాయకత్వాన్ని సంస్థలోనే తీర్చిదిద్దింది. మహిళల భాగస్వామ్యం పెంపు, ఉద్యోగుల నిలుపుదల మరియు నైపుణ్యాభివృద్ధిపై చేసిన కృషి సంస్థ ఎదుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. వినియోగదారుల నమ్మకాన్ని పెంచుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంస్థ తన సేవలను మరింత బలోపేతం చేస్తోంది.

## రియల్‌మీ సంస్థ కొత్త పి4 లైట్ ఫోన్ విడుదల



రియల్‌మీ సంస్థ రియల్‌మీ పి4 లైట్ 5జి అనే కొత్త మొబైల్ ఫోన్‌ను విడుదల చేసింది. ఈ ఫోన్‌లో 7000 ఎంఏహెచ్ శక్తివంతమైన బ్యాటరీ ఉండటంతో ఎక్కువసేపు వినియోగం సాధ్యమవుతుంది. సున్నితమైన ప్రదర్శన కోసం అధిక రిఫ్రెష్ రేటు, వేగవంతమైన పనితీరు కోసం శక్తివంతమైన ప్రాసెసర్‌ను కలిగి ఉంది. దీర్ఘకాల వినియోగానికి తగిన రక్షణ లక్షణాలు, నీరు మరియు దూళి నిరోధక సామర్థ్యంతో రూపొందించబడింది. మంచి చిత్రాలు తీసేందుకు కెమెరా సౌకర్యాలు కలిగి ఉండగా ఆకర్షణీయమైన రూపకల్పనతో అందుబాటులో ఉంటుంది. మార్చి ఇరవై ఐదున మొదటి విక్రయం ప్రారంభమై ప్రత్యేక ఆఫర్లతో తక్కువ ధరలో వినియోగదారులకు అందించనుంది.

## ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ఐపీఎల్ జట్లతో భాగస్వామ్యం




ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ ముంబై ఇండియన్స్ మరియు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లతో అధికారిక స్మార్ట్‌ఫోన్ భాగస్వామిగా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులకు ఆటగాళ్లను కలుసుకునే అవకాశాలు, మ్యాచ్ టికెట్లు, సంతకం చేసిన జ్ఞాపికలు మరియు ప్రత్యేక కంటెంట్ వంటి అనుభవాలు అందించనుంది. క్రీడల ద్వారా ప్రజలను కలిపే శక్తిని ఉపయోగించుకొని సాంకేతికతను అభిమానుల ఉత్సాహంతో అనుసంధానించడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోంది. ఈ ఒప్పందం ద్వారా జట్లతో పాటు అభిమానుల అనుభవాలను మెరుగుపరుస్తూ క్రీడ, సంస్కృతి, సాంకేతిక రంగాల మధ్య తన స్థానం బలోపేతం చేసుకుంటోంది.

## హైదరాబాద్‌లో అనిరుధ్ భారీ సంగీత ప్రదర్శనకు సన్నాహాలు




అనిరుధ్ రవిచందర్ సంగీత ప్రస్థానానికి పదిహేనేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాక్‌స్టార్ అనిరుధ్ ఉం -- మీతో 15 ఏళ్లు కార్యక్రమం గచ్చిబౌలి అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భారీగా ప్రేక్షకులు హాజరవుతారని భావించి ప్రవేశ సమయాలు, పార్కింగ్ ప్రాంతాలు, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. టికెట్ రకాలకు అనుగుణంగా వేర్వేరు పార్కింగ్ స్థలాలు, పరిమిత శటిల్ సేవలు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రజలు ముందుగానే రావాలని, పంచుకుని ప్రయాణించాలని సూచించారు. ఈ సంగీత కార్యక్రమం నగరంలో భారీ ఉత్సాహాన్ని సృష్టిస్తూ అభిమానులకు మరపురాని అనుభవాన్ని అందించనుంది.

## టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ దరఖాస్తుల గడువు

టీచ్ ఫర్ ఇండియా సంస్థ 2026 ఫెలోషిప్ దరఖాస్తుల చివరి తేదీగా మార్చి ఇరవై రెండును ప్రకటించింది. ఈ ఫెలోషిప్ ద్వారా యువతకు విద్యా సమానత్వం కోసం పనిచేసే అవకాశం లభించడంతో పాటు రెండు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ రూపాంతరాత్మక అభ్యాసంలో మాస్టర్స్ స్థాయి విద్యను అభ్యసించే అవకాశం కల్పించబడుతుంది. ఎంపికైన వారు వనరులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో పూర్తి సమయం బోధన చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతారు. ఈ కార్యక్రమం నాయకత్వ నైపుణ్యాలు, డేటా ఆధారిత బోధన, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. తక్కువ ఫీజుతో పాటు ఆర్థిక సహాయం అవసరమైన వారికి పథకాలు కూడా అందుబాటులో ఉండటంతో ఈ ఫెలోషిప్ యువతకు ప్రత్యేక అవకాశంగా నిలుస్తోంది.

# చమురు ధరల మంటలతో సెన్సెక్స్ భారీ పతనం

ముంబై: పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు పెరుగుదలతో చమురు ధరలు మళ్లీ 115 డాలర్ల స్థాయికి చేరడంతో భారత స్టాక్ మార్కెట్ తీవ్రంగా ప్రభావితమైంది. సెన్సెక్స్ మూడు రోజుల లాభాల తరువాత 74,207.24 పాయింట్ల వద్ద ముగిసింది, 2,496.89 పాయింట్ల భారీ నష్టంతో ముగిశారు. నిఫ్టీ కూడా 23,002.15 వద్ద స్థిరపడింది. మొత్తం సూచీలు నష్టాల్లో నిలిచాయి, బీఎస్ఈలో కంపెనీల విలువ దాదాపు 13 లక్షల కోట్ల నుండి 426 లక్షల కోట్లకు తగ్గింది.

ప్రధాన కారణాల్లో ఖతార్‌లోని రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీలో ఇరాన్ దాడులు, సౌదీ ఆరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడులు ఉన్నాయి. ఇది అంతర్జాతీయ చమురు సరఫరా పై ఉద్రిక్తతలను పెంచింది. భారత్ ఈ గ్యాస్ క్షేత్రాలపై 47 శాతం ఆధారపడటం, ఇంధన దిగుమతులపై భయాలను పెంచింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ ధరలు మళ్లీ 114--115 డాలర్ల స్థాయిలో నిలిచాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచడంతో, అంతర్జాతీయ ద్రవ్యోల్బణం ఊహించిన



స్థాయిలో తగ్గకపోవడం వల్ల అమెరికా మార్కెట్ల నష్టాలు మన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. బాండ్ రాబడుల పెరుగుదల, అధిక వడ్డీ రేట్లు ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి సృష్టించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాత్కాలిక ఛైర్మన్ రాజీనామాతో సంబంధిత షేర్లు 9 శాతం తగ్గడంతో సూచీలపై ప్రభావం మరింత తీవ్రమైంది. ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగడం, గత 14 రోజులుగా నెట్ సెలర్స్ గా ఉండటం, అంతర్జాతీయ నెగటివ్ వార్తలు, మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాల వల్ల మార్కెట్‌లో మొత్తం నష్టాలు తీవ్రతరం అయ్యాయి.

సెన్సెక్స్ 30 సూచీలో అన్ని ప్రధాన షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధానంగా పతనమయ్యాయి. అంతర్జాతీయంగా బంగారం ఔన్సు 4,700 డాలర్ల స్థాయికి చేరింది.

గత మూడు ట్రేడింగ్ సెషన్లలో మదుపర్లు లాభాలను స్వీకరించడంలో పాల్గొన్నందున మార్కెట్‌లో కొంత ఆందోళన ఏర్పడింది. అంతర్జాతీయంగా నెగటివ్ వార్తలు మరల వచ్చిన కారణంగా మదుపర్లు మరింత జాగ్రత్తగా వ్యవహరించడంతో సూచీలు పతనానికి గురయ్యాయి.మొత్తం పరిస్థితులను కలిపి పరిశీలిస్తే, చమురు ధరల మంటలు, అంతర్జాతీయ వడ్డీ విధానాలు, అమెరికా మార్కెట్ ప్రభావం, హెచ్‌డీఎఫ్‌సీ షేర్ల పతనం, ఎఫ్ఐఐల విక్రయాలు మరియు లాభాల స్వీకరణ కలిసినప్పటి సూచీలు భారీగా పతనమయ్యాయి. ఇది మదుపర్లలో భయాన్ని, మార్కెట్‌లో లేదు బిలిటీని పెంచింది.

# ఫ్యాబ్ ఇండియా ఉగాది కలెక్షన్ తో ఉత్సవం

ఫ్యాబ్ ఇండియా ఉగాది పండుగను పురస్కరించుకుని కొత్త ఆరంభాలకు ప్రతీకగా ప్రత్యేక ఉగాది కలెక్షన్ ను విడుదల చేసింది. ఈ శ్రేణి సంప్రదాయ కళా పరిణామాలను ఆధునిక డిజైన్‌లతో మేళవిస్తూ, కుటుంబంలో ప్రతి వయసు, లింగానికి సరిపోయే దుస్తులను అందిస్తుంది. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ కలెక్షన్ ద్వారా వినియోగదారులు ఆనందకరమైన, ఉత్సవభరితమైన దుస్తులను ఎంచుకోవచ్చు.

మహిళల కోసం అందమైన హ్యాండ్-బ్లాక్ ప్రింటెడ్ చీరలు, సిల్క్ ఎంబ్రాయిడరీ కుర్తాలు, బనారసి మరియు చికంకరి దుపట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. వీటిలో సంప్రదాయపు కళా శైలి మరియు నూన్యత కలిసిన సమకాలీన డిజైన్‌లతో ప్రత్యేక పండుగ అనుభవం అందిస్తుంది.

పురుషుల కోసం, విలాసవంతమైన చొక్కాలు, పొడవైన కుర్తాలు మరియు ఆర్టిసానల్ జాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి పండుగ వేడుకల్లో సొగసైన మరియు ఆధునిక లుక్‌ను కల్పిస్తాయి.

పిల్లల కోసం కూడా ప్రత్యేక శ్రేణి రూపొందించబడింది. అబ్బాయిలకు పొడవైన కుర్తా-పైజామా సెట్లు, అమ్మాయిలకు హ్యాండ్-బ్లాక్ ప్రింటెడ్ చోలి-లెహెంగా సెట్లు, సిల్క్ బ్లెండ్ జాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ఇది చిన్నవారికి కూడా పండుగ ఉత్సవాలను సజీవంగా



ఆస్వాదించే అవకాశం ఇస్తుంది.

ఈ ఉగాది కలెక్షన్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాబ్ ఇండియా స్టోర్లలో అందుబాటులో ఉండగా, ఆన్‌లైన్‌లో www.fabindia.com ద్వారా కూడా కొనుగోలు చేయవచ్చుఫ్యాబ్ ఇండియా ఈ సీజన్‌లో కళాత్మకమైన, సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించిన ఉత్పత్తులతో వినియోగదారులకు కొత్త ఆరంభాలను, ఉత్సవ సంతోషాన్ని అందించడానికి ప్రతిజ్ఞ పడింది.

ఈ ఉగాది కలెక్షన్ ప్రత్యేకత, నాణ్యత, మరియు సంప్రదాయ కళా ప్రామాణికతను ముందుకు తీసుకు వస్తుంది. ప్రతి దుస్తు చేతితో సృష్టించబడిన కళాత్మకతను కలిగి ఉంది, ఇది ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. ఫ్యాబ్ ఇండియా యొక్క ఆర్టిసానల్ నైపుణ్యం మరియు పైన-తీగలైన హ్యాండ్-బ్లాక్ ప్రింట్ సాంకేతికత ఈ ఉత్పత్తులలో స్పష్టంగా కనిపిస్తుంది.

కలెక్షన్‌లోని ప్రతి భాగం పండుగ ఉత్సవాల సౌభాగ్యాన్ని, సంతోషాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది. రంగుల నానావిధ్యత, సిల్క్ మరియు కాటన్ మిశ్రమాల సౌమ్యత, నాజుకైన ఎంబ్రాయిడరీ వంటి అంశాలు సంప్రదాయ పండుగ దుస్తుల లుక్‌కి ఆధునికతను జోడిస్తున్నాయి. ఇది వినియోగదారులకు మరింత విశేషమైన మరియు ఆనందదాయకమైన అనుభూతిని అందిస్తుంది.

ఫ్యాబ్ ఇండియా ఉగాది కలెక్షన్ ద్వారా, వినియోగదారులు పండుగ సీజన్‌లో కుటుంబ సభ్యులందరికి ప్రత్యేకమైన, స్టైల్ మరియు సౌకర్యం కలిగిన దుస్తులను ఎంచుకోవచ్చు. ఈ శ్రేణి ద్వారా పండుగ ఉత్సవాలను మరింత ఆనందంగా, సాంప్రదాయికంగా, మరియు ఆధునికతతో జరుపుకోవడానికి అవకాశం లభిస్తుంది, ఫ్యాబ్ ఇండియా కృత్యత, నాణ్యత మరియు కళాత్మకతపై ఆధారపడిన ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తుంది.

# హెచ్‌ఆర్‌లో జెన్‌ఏఐ వినియోగం, భవిష్యత్తు అవకాశాలు

భారతదేశంలోని హెచ్‌ఆర్ విభాగంలో జెన్‌ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. బీసీజీ నివేదిక ప్రకారం, 90% పైగా భారతీయ సంస్థలు జెన్‌ఏఐని పైలట్ ప్రాజెక్ట్‌గా లేదా విస్తృతంగా అమలు చేస్తున్నాయి. సర్వేలో 65% మంది సీనియర్ నాయకులు హెచ్‌ఆర్‌ను వ్యాపార ఫలితాలను నడిపే కీలక సాధనంగా పరిగణిస్తున్నారు, అయితే 51% మంది నాయకులు పరిపాలనా భారాన్ని ప్రధాన అవరోధంగా భావిస్తున్నారు. భారతీయ కంపెనీలు ప్రతిభ నిర్వహణ, నాయకత్వ అభివృద్ధి, శ్రామికశక్తి ప్రణాళికపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి.

జెన్‌ఏఐ విస్తృత వినియోగం ఉన్నప్పటికీ, ప్రభావం స్థిరంగా లేదు. సర్వేలో 70% సంస్థలు ఏదో స్థాయిలో జెన్‌ఏఐ ఉపయోగిస్తున్నా, కేవలం 38% మాత్రమే దీనిని అత్యంత సందర్భోచితంగా భావిస్తున్నాయి. కంపెనీలు డిజిటల్ పరివర్తన, శ్రామికశక్తి అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, జెన్‌ఏఐ నుండి పూర్తి విలువ పొందేందుకు నూతన ప్రాసెస్‌లు, పని విధానాలను పునఃరూపకల్పన చేయడం అవసరం. సాంకేతికతను పూర్తిస్థాయి అమలుకు




తీసుకురావడానికి, హెచ్‌ఆర్ విభాగం డేటా మౌలిక సదుపాయాలను బలపరచడం, ఉద్యోగుల జీవితచక్రంలో జెన్‌ఏఐని సమగ్రంగా పొందుపరచడం అత్యంత ముఖ్యమని నివేదిక సూచిస్తుంది. ఏఐ విజయానికి కావలసిన నైపుణ్యాలను సిహెచ్‌ఆర్ఓ ఆర్లు మరియు బృందాలలో అభివృద్ధి చేయడం కీలకం. ఇది ఉద్యోగుల, విభాగాల, మరియు మొత్తం సంస్థ వ్యూహాలకు మద్దతుగా ఉంటుంది.

డిజిటల్ పరిష్కారాల ప్రాముఖ్యత కూడా వేగంగా పెరుగుతోంది. హెచ్ ఆర్ ప్రక్రియలను ఆటోమేట్ చేయడం, విశ్లేషణాత్మక అంతర్దృష్టిని అందించడం, మరియు ఉద్యోగులకు సులభమైన అనుభవం ఇవ్వడం అత్యవసరమై ఉంది. ప్రస్తుత సామర్థ్యాలు తక్కువగా ఉండటం సి హెచ్ ఆర్ ఓ ఆర్లకు చర్య తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. డిజిటల్ మరియు ఏఐ సాధనాలుగా ఉపయోగించబడితే, హెచ్‌ఆర్ మరింత సమర్థవంతంగా, వ్యాపార ఫలితాలకు అనుగుణంగా మారుతుంది.

భారతీయ కంపెనీలు ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే హెచ్‌ఆర్ వ్యూహంలో మరింత బలంగా కొనసాగుతున్నాయి. దేశీయ సంస్థలు హెచ్‌ఆర్ టెక్నాలజీ, ఉద్యోగుల బదిలీలపై ఎక్కువ దృష్టి పెట్టడం, వ్యూహాత్మక సహకారం కోసం పరిపాలనా భారాన్ని తగ్గించడానికి ప్రయత్నించడం ఈ మార్పును సూచిస్తుంది. ఇది సంస్థలకు నిరంతర ప్రతిభా వినియోగాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

సారాంశంగా, భారతీయ హెచ్ఇ ఉ హెచ్‌ఆర్ విభాగం ఇప్పుడు జెన్‌ఏఐ, డిజిటల్ పరిష్కారాలను వ్యూహాత్మకంగా ఉపయోగించి, ప్రతిభా నిర్వహణ, నాయకత్వ అభివృద్ధి, మరియు శ్రామికశక్తి ప్రణాళికలో నూతన విలువను సృష్టిస్తోంది. సిహెచ్‌ఆర్ఓలు మరియు సీఈఓలు మధ్య నేరుగా భాగస్వామ్యం, పటిష్ట పాలనా చక్రాలు, మరియు నైపుణ్య-ఆధారిత నమూనాలు సంస్థల భవిష్యత్తు విజయానికి కీలకంగా మారాయి.

# ముంబైలో మారియట్ బోన్‌వాయ్ లాయల్‌టీ అనుభవం

మారియట్ బోన్‌వాయ్, భారతదేశానికి ప్రత్యేకంగా రూపొందించిన లిమిటెడ్-ఎడిషన్ టీతో, ముంబైలో పాప్-అప్ అనుభవాన్ని ప్రారంభించింది. దిల్‌మా టీ బ్రాండ్ తో భాగస్వామ్యంగా 'లాయల్-టీ'గా పేరొందిన ఈ కార్యక్రమం, సభ్యులకు విధేయతను సులభంగా, శ్రమలేనిదిగా అనుభవించడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. మార్చి 21--22 తేదీలలో ఈ పాప్-అప్ సందర్శకులు ప్రత్యేకంగా రూపొందించిన టీ మిశ్రమాన్ని మరియు సేకరించదగిన టంబ్లర్ లను పొందవచ్చు.

సభ్యులు 300 ప్రత్యేక లాయల్-టీ బ్లైండ్ బాక్స్‌లలో పాల్గొని గోల్డెన్ టంబ్లర్ గెలుచుకోవచ్చు, ఇది ఒక అదృష్టవంతునికి పది లక్షల పాయింట్లను అందిస్తుంది. ఈ పాయింట్లను 10,000 మారియట్ బోన్‌వాయ్ గమ్యస్థానాల్లో బస, భోజనం, లేదా అనుభవాల కోసం ఉపయోగించవచ్చు. విజేతలకు తమకు అనుకూలంగా పాయింట్లను రీడీమ్ చేసుకునే స్వేచ్ఛ ఉంది.



భారతదేశంలో మారియట్ బోన్‌వాయ్ ఇటీవల చేసిన ఘనమైన కార్యక్రమాల్లో 'లాయల్-టీ' ప్రోగ్రాం ఒక ముఖ్యమైన మైలురాయి. 500 మంది సభ్యులకు టీ20 ప్రపంచ కప్ ప్రత్యేక ప్రవేశం కల్పించడం, స్విగ్గీ మరియు ఫ్లిప్‌కార్ట్ వంటి భాగస్వామ్యల ద్వారా పాయింట్లు సంపాదించడం వంటి అవకాశాలు సాధించడం ద్వారా సంస్థ సభ్యుల అనుభవాన్ని మరింత ప్రత్యేకం చేసింది.

మారియట్ ఇంటర్నేషనల్, సౌత్ ఏషియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ ఖుష్నూమా కపాడియా ప్రకారం, లాయల్టీ అంటే కేవలం పాయింట్లే కాకుండా, ప్రాసంగికత, సౌలభ్యం, మరియు రోజువారీ అనుభవాలు కలగడం. సంస్థ లక్ష్యం, సభ్యులు తమ ప్రయాణాలలో, భోజనం లేదా కొత్త అనుభవాలను కోరుకునేటప్పుడు, మారియట్ బోన్‌వాయ్ అనుభవాన్ని సులభంగా, సహజంగా పొందేలా చేయడం.

మారియట్ బోన్‌వాయ్ సభ్యులు 30కి పైగా హోటల్ బ్రాండ్లు, 10,000 గమ్యస్థానాల్లో పాయింట్లను సంపాదించవచ్చు మరియు రీడీమ్ చేసుకోవచ్చు. భోజనం, స్పా, సంగీతం, క్రీడలు, కళ మరియు సంస్కృతి అనుభవాలను కూడా పాయింట్ల ద్వారా పొందవచ్చు. ఐదు ఉన్నత శ్రేణులు - సిల్వర్, గోల్డ్, ప్లాటినం, టైటానియం మరియు అంబాసిడర్ ఎలైట్ - సభ్యత్వంతో ఉచిత రాత్రి బసలు, రూమ్ అప్‌గ్రేడ్, డైనింగ్ డిస్కౌంట్లు, బోనస్ పాయింట్లు మరియు ప్రత్యేక అనుభవాలను అందిస్తుంది.

# ఎకోలింక్ రాజస్థాన్ రాయల్స్‌లో భాగస్వామ్యం

లైటింగ్ రంగంలోని అగ్రగామి సిగ్నిఫై, తన వృద్ధి చెందుతున్న ఎలక్ట్రికల్ బ్రాండ్ ఎకోలింక్‌తో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో భాగస్వామ్యం చేసింది. ఈ భాగస్వామ్యంతో ఎకోలింక్ జట్టుకు అసోసియేట్ స్పాన్సర్‌గా మారి, బ్రాండ్ ఉనికిని భారతదేశంలోని క్రికెట్ అభిమానులతో బలోపేతం చేయగలుగుతుంది. టోర్నమెంట్ మొత్తం సమీకృత ప్రచారం మరియు డిజిటల్ యాక్టివేషన్‌ల ద్వారా ఎకోలింక్ హెడ్ గేర్‌లో ప్రసిద్ధిగా కనిపిస్తుంది.

సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సీఈఓ సుమిత్ జోషి ప్రకారం, ఎకోలింక్ బ్రాండ్ భారతీయ గృహాలకు నమ్మకమైన, అందుబాటులో ఉండే పరిష్కారాలను అందించడంలో కట్టుబడి ఉంది.ఐపీఎల్ వేదిక, లక్షలాది అభిమానులతో అనుసంధానం అయ్యే శక్తివంతమైన మాధ్యమంగా మారుతుంది. రాజస్థాన్ రాయల్స్‌తో భాగస్వామ్యం బ్రాండ్ గుర్తింపును మరింత బలోపేతం చేస్తూ, ఉత్సాహభరితమైన క్రికెట్ అభిమానులతో మమేకం కల్పిస్తుంది.

సిగ్నిఫై గ్రేటర్ ఇండియా మార్కెటింగ్ హెడ్ నిఖిల్ గుప్తా తెలిపినట్లుగా, క్రికెట్ భారతదేశ సాంస్కృతిక నిర్మాణంలో లోతుగా ఉంది. రాబోయే సీజన్ పెద్ద




ఎత్తున ప్రేక్షకులతో అనుసంధానం అవుతుంది. ఈ భాగస్వామ్యంతో ఎకోలింక్ బిఎల్‌డిసి ఫ్యాన్స్ బ్రాండ్‌ను విశ్వసనీయంగా, వినియోగదారుల గృహాలకు చేరువగా రూపొందించేందుకు ప్రధాన వేదిక లభిస్తుంది.రాజస్థాన్ రాయల్స్ సీఓఓ అలోక్ చిత్రే చెప్పారు, ఎకోలింక్‌తో భాగస్వామ్యం అభిమానులతో దృఢమైన అనుబంధాన్ని ఏర్పరుస్తుంది. ఇన్-స్టేడియా ఉనికి, డిజిటల్ స్టోరీటెల్లింగ్ మరియు ఏడాది పొడవునా ఎంగేజ్‌మెంట్ ద్వారా అభిమానులను ఆకర్షించగలుగుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సీజన్ మొత్తం గుర్తింపు, ఎంగేజ్‌మెంట్ మరియు ఉత్సాహభరిత అనుభవాలు సాధ్యమవుతాయి.

కెప్టెన్ రియాన్ పరాగ్ మరియు హెడ్ కోచ్ కుమార్ సంగక్కర నేతృత్వంలో రాజస్థాన్ రాయల్స్ బలమైన స్క్వాడ్‌తో సీజన్ ప్రారంభించబోతుంది. వైభవ్ సూర్యవంశీ, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్ వంటి ప్రతిభావంతుల ఆటగాళ్లతో జట్టు ఉత్కంఠభరితమైన ప్రదర్శనతో అభిమానులను ఆకట్టేందుకు సిద్ధంగా ఉంది.

ఈ భాగస్వామ్యం ద్వారా ఎకోలింక్ బ్రాండ్ భారతదేశంలోని అత్యంత గౌరవప్రదమైన క్రీడా వేదికలలో ఉనికిని బలోపేతం చేస్తూ, ప్రజలకు నమ్మకమైన, సౌకర్యవంతమైన మరియు ఆధునిక ఎలక్ట్రికల్ పరిష్కారాలను అందించగలుగుతుంది. అలాగే, రాజస్థాన్ రాయల్స్ అభిమానులతో నేరుగా అనుసంధానం అవ్వడం ద్వారా, ఉత్పత్తి గుర్తింపు పెరుగుతుంది, మార్కెట్ లో బ్రాండ్ ప్రాధాన్యతను స్థిరపరుస్తుంది మరియు భారతీయ గృహాల్లో దీర్ఘకాలిక విశ్వసనీయతను సాధించడానికి మద్దతుగా నిలుస్తుంది.

## హెచ్సీఎల్‌టెక్ మూడోసారి నైతిక సంస్థగా గుర్తింపు


హెచ్సిఎల్‌టెక్ సంస్థను ఎథిస్ఫియర్ వరుసగా మూడోసారి ప్రపంచంలోని అత్యంత నైతిక సంస్థలలో ఒకటిగా గుర్తించింది. ఈ గుర్తింపు సంస్థలో ఉన్న నైతిక విలువలు, పారదర్శక విధానాలు, సామాజిక బాధ్యత మరియు పాలన ప్రమాణాలపై ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. సంస్థలో నైతిక సంస్కృతి, ఉద్యోగుల శిక్షణ, పర్యావరణ మరియు సామాజిక ప్రభావం వంటి అనేక అంశాల ఆధారంగా ఈ ఎంపిక జరిగింది. దీని ద్వారా హెచ్సిఎల్‌టెక్ సంస్థ తన వ్యాపారంలో నిష్ఠ, నమ్మకం మరియు బాధ్యతను మరింత బలోపేతం చేసుకుంటూ దీర్ఘకాలిక విజయానికి పునాది వేస్తోంది.

## భూకంప ప్రమాదంలో భారతదేశం ఎక్కువభాగం ఉన్నది



భారతదేశంలో సుమారు అరవై ఒక శాతం భూభాగం భూకంప ప్రమాద మండలాల్లో ఉండటంతో ప్రజలకు గణనీయమైన ముప్పు ఉన్నదని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. గతంలో జరిగిన 1993 లాతూర్ భూకంపం మరియు 2001 భుజ్ భూకంపం వంటి భూకంపాలు భారీ ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్ సివిల్ ఇంజినీర్లు భూకంప నిరోధక నిర్మాణాలపై లోతైన జ్ఞానం సంపాదించడం అత్యంత అవసరం. బుడాపెస్ట్ సాంకేతిక మరియు ఆర్థిక విశ్వవిద్యాలయం వంటి విద్యాసంస్థలు భూకంప ఇంజినీరింగ్‌లో ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థులను భద్రమైన నిర్మాణాల రూపకల్పనకు సిద్ధం చేస్తున్నాయి. ఈ విధంగా శాస్త్రీయ అవగాహనతో కొత్త తరం ఇంజినీర్లు భవిష్యత్తులో భద్రమైన, స్థిరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలరు.

## అమెజాన్ ఏఐతో వసంత ఫ్యాషన్ అన్వేషణ సులభం



అమెజాన్ ఫ్యాషన్ మరియు సౌందర్య విభాగం ఏఐ సాంకేతికతతో వినియోగదారులకు వసంతకాల స్టైల్ ఎంపికలను మరింత సులభంగా అందిస్తోంది. రూఫస్ ద్వారా ప్రశ్నలు అడిగి వ్యక్తిగత సూచనలు పొందవచ్చు, అలాగే అమెజాన్ లెన్స్ ద్వారా చిత్రాన్ని అప్లోడ్ చేసి సమాన ఉత్పత్తులను కనుగొనవచ్చు. వర్చువల్ ట్రై వంటి సౌకర్యాలు వినియోగదారులకు కొనుగోలు ముందు అనుభవాన్ని అందిస్తుండగా, విభిన్న బ్రాండ్ల ఉత్పత్తులతో పూర్తి దుస్తుల సమాహారాన్ని రూపొందించుకోవచ్చు. ఈ విధంగా ఏఐ ఆధారిత సౌకర్యాలతో వినియోగదారులు సులభంగా తమకు నచ్చిన శైలిని కనుగొని కొనుగోలు చేయగలుగుతున్నారు.

## జేఎస్‌డబ్ల్యూ రియాల్టీ మలబార్ కోర్ట్ అభివృద్ధి ఒప్పందం

జేఎస్‌డబ్ల్యూ రియాల్టీ సంస్థ మలబార్ కోర్ట్ అభివృద్ధి కోసం పటేల్ కుటుంబంతో ఒప్పందం కుదుర్చుకుని ముంబైలో అత్యాధునిక విలాసవంతమైన నివాస ప్రాజెక్ట్‌ను చేపట్టనుంది. దాదాపు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం పాత శైలిని కొనసాగిస్తూ ఆధునిక నిర్మాణ రూపకల్పనతో ప్రత్యేక గృహాలు, డూప్లెక్స్‌లు మరియు పెంథౌస్‌లను అందించనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భారీ ఆదాయం సాధించే అవకాశం ఉండగా, నివాసితులకు ప్రశాంతమైన జీవనశైలి అందించే సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడుతూ నాణ్యతపై దృష్టి పెట్టిన నిర్మాణాలను అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.

## ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మహిళల ఆర్థిక బాధ్యతలు


ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ భీమా నిర్వహించిన అనిశ్చిత సూచిక 2.0 ప్రకారం, భారత మహిళలు ఎక్కువగా "సాండ్‌విచ్ జెనరేషన్" బాధ్యతలను భరించేవారిగా మారుతున్నారని తేలింది. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ, కుటుంబ ఆర్థిక బాధ్యతలు, పెరుగుతున్న ఖర్చులు, మరియు వ్యక్తిగత వృద్ధాప్య భద్రతపై మహిళల ఆందోళనలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నవి. ఈ రిపోర్ట్ ప్రకారం, పురుషుల కంటే మహిళలు ఎక్కువగా కుటుంబ స్థిరత్వం, వృద్ధాప్య స్వాతంత్ర్యం, మరియు వృద్ధాప్య సంరక్షణ కోసం ఆర్థికంగా ముందుగా ప్రణాళిక చేయాలని భావిస్తున్నారు. ఈ పరిస్థితి, జీవిత బీమా, పెన్షన్ ప్లాన్లు, మరియు వృద్ధాప్య సంరక్షణకు సంబంధించిన ఆర్థిక ఉత్పత్తుల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తుంది, ముఖ్యంగా కుటుంబాన్ని చూసుకుంటూ వృద్ధాప్య కోసం సిద్ధం అవుతున్న మహిళలకు.

## జైడస్-టొరెంట్ సహకారం సెమాగ్లుటైడ్ మార్కెట్




జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ మరియు టొరెంట్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ భారత మార్కెట్లో సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్‌ను సహకారంతో మార్కెట్ చేయడానికి లైసెన్సింగ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. జైడస్ సెమాగ్లుటైడ్ (15 మి.గ్రా./3 మి.లీ.) ను వినియోగదారులకు సౌకర్యవంతమైన రీయూసబుల్ పెన్ డివైస్ ద్వారా అందించే ప్రిఫిల్డ్ కార్ట్రిజ్ రూపంలో అభివృద్ధి చేసింది, దీని ద్వారా అన్ని దోసులు ఒకే పరికరంతో వినియోగించవచ్చు. జైడస్ ఈ ఉత్పత్తిని సెమాగ్లిన్?, మాషె? ఆల్టర్‌ెబ్రాండ్లతో మార్కెట్ చేస్తుంది, అలాగే టొరెంట్ సెంబోలిక్‌ెబ్రాండ్‌తో భారతదేశంలో విస్తృత ఫీల్డ్ ఫోర్స్ మరియు క్రానిక్ థెరపీస్ అనుభవాన్ని వినియోగిస్తూ ఉత్పత్తిని మార్కెట్ చేస్తుంది. ఈ భాగస్వామ్యం టైప్ 2 మధుమేహం నియంత్రణలో సమస్యలు ఎదుర్కొనే వయోజనులు మరియు దాదాపు అధిక బిఎమ్ఐ ఉన్న ప్రాథమిక బరువు సమస్యలతో ఉన్న వ్యక్తుల కోసం కొత్త జిఎల్‌పి-1 చికిత్సలను అందించడంలో దోహదం చేస్తుంది. దీని ద్వారా రోగులకు చికిత్స సరళత, అనుకూలత మరియు దీర్ఘకాలిక అనుగుణత పెరుగుతుందని, దీర్ఘకాలిక మధుమేహ మరియు బరువు నిర్వహణలో కీలకమైన సవాళ్లను ఎదుర్కోవచ్చని ఆశిస్తున్నారు.

## టీసీఎస్-పియర్సన్ ఏఐ లెర్నింగ్ భాగస్వామ్యం




టీసీఎస్ మరియు పియర్సన్ బహుళ సంవత్సరాల సమగ్ర భాగస్వామ్యాన్ని కుదుర్చుకుని, భవిష్యత్ ఉద్యోగులకు ఏఐ ఆధారిత నైపుణ్యాలు మరియు లెర్నింగ్ సాధనాలను అందించడానికి ముందుకు వచ్చాయి. ఈ భాగస్వామ్యం ద్వారా పియర్‌సన్ యొక్క ఎంటర్‌ప్రైజ్ లెర్నింగ్, అసెస్‌మెంట్ నైపుణ్యాలను, టీసీఎస్ యొక్క కాంటెక్స్చువల్ ఏఐ సామర్థ్యాలు మరియు అయాన్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో మేళవించి, ఉద్యోగుల నైపుణ్య లోపాలను గుర్తించడం, తగిన శిక్షణ అందించడం, మరియు వ్యాపార అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది.






# మా సహనం నశించింది

■ ఇరాన్‌కు అరబ్ దేశాల హెచ్చరిక ■ మూకుమ్మడిగా దాడులు చేయాలని నిర్ణయం
- రంజాన్ ముగియగానే విరుచుకుపడే ఆస్కారముందని అంచనాలు

న్యూఢిల్లీ : గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ , ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న ఘర్షణలు ఇప్పుడు నేరుగా సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలకు పాకాయి. బుధవారం నాడు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు సౌదీ రాజధాని రియాద్ ను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ దాడుల కారణంగా సౌదీ అరేబియా తన సహనం నశించిందని, ఇరాన్‌పై సైనిక చర్యకు తాము సిద్ధమని బహిరంగంగానే హెచ్చరించింది.
రియాద్‌పై ఇరాన్ ప్రయోగించిన నాలుగు క్షిపణులను సౌదీ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. అయితే, కూలిన క్షిపణి శకలాలు నివాస ప్రాంతాలపై పడటంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. గల్ఫ్ దేశాలైన ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ లలోని కీలక ఇంధన కేంద్రాలే లక్ష్యంగా ఇరాన్ ఈ దాడులకు పాల్పడింది. ఫిబ్రవరి 28న ఇరాన్ గ్యాస్ నిల్వలపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతికారంగానే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఇరాన్ ప్రకటించింది.
ఈ ఉద్రిక్తతల మధ్య పాకిస్థాన్ పాత్ర కీలకంగా మారింది. 2025 సెప్టెంబర్‌లో సౌదీ అరేబియాతో పాకిస్థాన్ కుదు-ర్చుకున్న వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందం ప్రకారం.. సౌదీపై ఏదైనా దేశం దాడి చేస్తే, దానిని తమపై జరిగిన దాడిగానే పరిగణిస్తామని పాక్ పేర్కొంది. పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా మాట్లాడుతూ.. సౌదీ ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగితే తాము సైనిక పరంగా జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని ఇరాన్‌ను హెచ్చరించినట్లు సమాచారం. అయితే, సొంత దేశంలో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా పాక్ నేరుగా యుద్ధంలోకి దిగుతుందా లేదా అనేది వేచి చూడాలి.
సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ గురువారం ఇరాన్‌తో మేం నిర్మించుకున్న కొద్దిపాటి నమ్మకం ఇప్పుడు పూర్తిగా ముక్కలైంది అని వ్యాఖ్యానించారు. అరబ్ దేశాల అత్యవసర సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ దేశ రక్షణ కోసం సైనిక చర్యకు తాము వెనకాడబోమని, ఆ హక్కు తమకు ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే కువైట్, బహ్రెయిన్, యూఏఈ వంటి దేశాలు సౌదీకి మద్దతుగా నిలుస్తున్నాయి.
ప్రస్తుతం గల్ఫ్ దేశాలు ఇరాన్‌పై నేరుగా దాడి చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అమెరికా కూడా తన సైనిక స్థావరాలను అప్రమత్తం చేయడమే కాకుండా, సౌదీకి అవసరమైన రక్షణ సహాయాన్ని అందజేస్తోంది. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులు పెరగడం, చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్లు దాటడంతో.. ఈ ప్రాంతంలో మరో పూర్తి స్థాయి యుద్ధం మొదలైతే అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.



# చమురు క్షేత్రాలపై దాడులు సరికాదు

■ ఇరుపక్షాల దాడులను ఖండించిన భారత్ ■ ఇలాంటి దాడులు ఆమోదయోగ్యం కాదు, తక్షణమే నిలిపివేయాలని సూచన
■ ప్రపంచ ఇంధన సరఫరాను మరింత అతలాకుతలం చేస్తోందని ఆందోళన ■ ఇలాంటి దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ప్రమాదకరమంటూ ప్రధాని మోదీ ఆందోళన ■ యుద్ధంపై ఫ్రాన్స్, కువైట్, ఒమన్, మలేషియా ప్రభుత్వాధినేతలతో మోదీ సంభాషణ

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం మహోగ్రరూపం దాల్చిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ ఒమన్ సుల్తాన్, మలేసియా ప్రధానమంత్రితో ఫోన్‌లో చర్చలు జరిపారు. ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్‌తో మొదట మాట్లాడిన మోదీ, పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై చర్చించారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాల్సిన ఆవశ్యకతపై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపారు. హర్మూజ్ జలసంధి నుంచి స్వేచ్ఛాయుత నౌకాయానానికి తీసుకోవాల్సిన చర్యలపైనా సంప్రదింపులు జరిపారు. పశ్చిమాసియాల ఉద్రిక్తతలను తగ్గించడానికి, శాంతిని పునరుద్ధరించడానికి ఉమ్మడి కృషి అవసరమని హైతమ్ బిన్ తారిఖ్ అంగీకరించినట్లు ప్రధాని మోదీ ఎక్స్‌లో వెల్లడించారు. ఒమన్‌పై ఇరాన్ దాడులను ఖండించినట్లు ప్రధాని మోదీ ఎక్స్ పోస్టులో వివరించారు. తర్వాత మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతోనూ ప్రధాని మోదీ చర్చించారు. చర్చల ద్వారా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, శాంతిని పునరుద్ధరించడానికి కృషిచేయాలనే అభిప్రాయానికి వచ్చినట్లు మోదీ ఎక్స్‌లో వెల్లడించారు.
సౌదీ అరేబియాకు చెందిన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ తాజాగా వైమానిక దాడి చేసింది. ఎర్ర సముద్రంలోని యాన్బు పోర్టు సమీపంలో ఈ రిఫైనరీ ఉంది. ఈ దాడిలో రిఫైనరీకి స్వల్ప నష్టమే జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హర్మూజ్‌లో నౌకలను ఇరాన్ అడ్డుకోవడంతో సౌదీ ప్రత్యామ్నాయంగా ఎర్రసముద్రం ద్వారా చమురును రవాణా చేస్తోంది. ఇరాన్‌లోని చమురు క్షేత్రాలను అమెరికా, ఇజ్రాయెల్‌లు లక్ష్యం చేసుకోవడంతో ప్రతీకారంగా ఖతార్‌లోని కీలక రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీపై ఇరాన్ దాడి చేసింది.
పశ్చిమాసియాలో కీలక గ్యాస్, చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ అర్ధరాత్రి దాడులు చేసింది. తమ నేతలు నేతలు లారిజానీ, నిఘా వ్యవహారాల మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ మరణానికి ప్రతీకారంగా వీటిని చేపట్టింది. ఖతార్‌లోని అత్యంత కీలకమైన రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీపై ఇరాన్ క్షిపణితో దాడి చేసింది. ఇది ఖతార్ ఆర్థిక వ్యవస్థకు పునాది. ఈ దాడిలో భారీ స్థాయి-ంలో ఇది దెబ్బతిన్నట్లు ఆ దేశ వర్గాలు వెల్లడించాయి.
పశ్చిమాసియా యుద్ధంపై ఫ్రాన్స్ అధ్యక్షుడు, కువైట్ యువరాజు, ఒమన్ సుల్తాన్, మలేషియా ప్రధానులతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. వెంటనే ఈ సైనిక ఉద్రిక్తతలను తగ్గించి, చర్చలు, దౌత్యాన్ని తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఈసందర్భంగా అందరు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సంభాషణల వివరాలతో ప్రధాని మోదీ గురువారం వేర్వేరు ట్వీట్లు చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్‌తో మాట్లాడానని ఆయన తెలిపారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, సుస్థిరతల సాధన కోసం ఇకపైనా పరస్పర సమన్వయంతో పనిచేయాలని తామిద్దరం నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు.

# ఎల్‌పిజి బుకింగ్స్‌పై కేంద్రం దృష్టి


■ ఉల్లంఘనలు జరిగిన చోట తగిన చర్యలు ■ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణ స్థాయిలో ఉంది
■ పీఎన్‌జీ విస్తరించే రాష్ట్రాలకు అదనంగా 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ వినియోగంపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఎల్‌పీజీపై ఆధారాన్ని తగ్గించేందుకు వినియోగదారులు పీఎన్‌జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్) వైపు మళ్లాలని సూచించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 5,600కు పైగా వినియోగదారులు పీఎన్‌జీకి మారినట్లు కేంద్రం వెల్లడించింది. పీఎన్‌జీ వినియోగాన్ని ప్రోత్సహించే రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా అదనంగా 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా నగరాల్లో గ్యాస్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్రం భావిస్తోంది. ఇటీవల చేపట్టిన చర్యల ఫలితంగా కేవలం రెండు వారాల్లోనే 1.25 లక్షల కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం గమనార్హం. అలాగే ఆన్‌లైన్ బుకింగ్‌లు 94 శాతం పెరిగినట్లు సమాచారం. నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా 57 లక్షల రిఫిల్ బుకింగ్‌లు నమోదయ్యాయి. ప్రస్తుతం ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణ స్థాయిలో కొనసాగుతోందని కేంద్రం స్పష్టం చేసింది. ఇంధన సరఫరాపై ఎలాంటి అంతరాయం లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.
క్రూడ్ ఆయిల్ సరఫరా, రిఫైనరీ కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపింది. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటికే సూచనలు జారీ చేసిన కేంద్రం, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పరిస్థితిని సమీక్షించేందుకు దేశంలోని 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. అలాగే 25 రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పర్యవేక్షక కమిటీలు ఏర్పాటు చేసి సరఫరాపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.
ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, కువైట్ క్రౌన్ ప్రిన్స్ అల్ సబాహ్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రాంతీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా కువైట్ సార్వభౌమత్వంపై జరిగిన దాడులను భారత్ ఖండించినట్లు అధికారులు తెలిపారు. అలాగే హర్మూజ్‌లో సురక్షిత నౌకాశ్రయ రవాణా కొనసాగడం అత్యంత ప్రాధాన్యమని ప్రధాని స్పష్టం చేశారు. ప్రాంతీయ శాంతి కోసం నిరంతర దౌత్య చర్చలు అవసరమని ఇరు దేశాల నేతలు అభిప్రాయపడ్డారు.
మరోవైపు, హోర్ముజ్ జలసంధి సమీపంలో ఉన్న భారత జెండా నౌకల పరిస్థితి సురక్షితంగా ఉందని నౌకాశాఖ వెల్లడించింది. ప్రస్తుతం 22 నౌకల్లో ఉన్న 611 మంది నావికులు సురక్షితంగా ఉన్నారని తెలిపింది. గత 24 గంటల్లో 16 మంది భారత నావికులు స్వదేశానికి చేరుకున్నట్లు పేర్కొంది. ఇంకా రెండు కంటెయినర్ నౌకలు హోర్ముజ్ తూర్పు ప్రాంతంలో ప్రయాణిస్తున్నాయి. వాటిలో కూడా భారతీయ సిబ్బంది సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. అదనంగా క్రూడ్ ఆయిల్‌తో వచ్చే ట్యాంకర్ ఈ నెల 21న భారత తీరానికి చేరుకునే అవకాశం ఉందని చెప్పారు.
పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా విమాన రాకపోకలపై కూడా ప్రభావం పడింది. అయితే పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని విదేశాంగ శాఖ తెలిపింది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు సుమారు 2.8 లక్షల మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారని వెల్లడించింది. యూఏఈ-- భారత్ మధ్య ప్రస్తుతం పరిమిత విమాన సర్వీసులు కొనసాగుతున్నాయి. మార్చి 18న సుమారు 75 విమానాలు నడిచినప్పటికీ, ఇవాళ 90 వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఒమాన్, సౌదీ అరేబియా నుంచి కూడా విమానాలు కొనసాగుతున్నాయి.
కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో గగనతలం మూసివేత కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా సౌదీ అరేబియా ద్వారా ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి భారతీయులను తరలిస్తున్నారు. అలాగే ఎల్ఎన్‌జీ సేవల పేరుతో సోషల్ మీడియాలో వస్తున్న మోసపూరిత సందేశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. అనుమానాస్పద సమాచారాన్ని నమ్మవద్దని, అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# ఖతార్ కీలక గ్యాస్ క్షేత్రంపై ఇరాన్ దాడి

■ ఇరాన్ దౌత్య సిబ్బందిపై ఖతార్ చర్యలు ■ ఖతార్‌పై మళ్లీ దాడి చేస్తే పరిణామాలు తప్పవని ట్రంప్ వార్నింగ్



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్స్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ఖతార్, యూఏఈల్లోని అమెరికా నిర్వహిస్తున్న ఇంధన క్షేత్రాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. ఖతార్ ఆర్థికవ్యవస్థకు పునాది అయిన రస్ లాఫాన్ ఎల్ఎన్‌జీ కేంద్రంపై జరిగిన దాడిలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని ఖతార్ ఎనర్జీ ధృవీకరించింది. ఇరాన్ రాయబారులు 24 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఖతార్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.
రస్ లాఫాన్ దాడి తరువాత తెల్లవారుజామున పలు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ కేంద్రాలు కూడా క్షిపణి దాడులకు గురయ్యాయని ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థ ఖతార్ ఎనర్జీ తెలిపింది. దీంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవించి మరింత నష్టం వాటిల్లిందని పేర్కొంది. అగ్నిప్రమాదాలపై అత్యవసర సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. అధికారుల ప్రకారం, ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. మూడు అగ్నిప్రమాదాల్లో రెండింటిని పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం తెలిపింది. ఇంకా కూలింగ్, భద్రత చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది.
**ఇరాన్ దౌత్య సిబ్బందిపై చర్య :** ఇరాన్ చర్యలపై ఖతార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ దాడులను ఖతార్ తీవ్రంగా ఖండించింది. పౌర ప్రాంతాలు, కీలక మౌలిక సదుపాయాలపై దాడులు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఇలాంటి దాడులు ఉద్రిక్తతలను మరింత పెంచుతాయని ఖతార్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఘటనల నేపథ్యంలో ఖతార్ ప్రభుత్వం ఇరాన్ ఎంబసీలోని సైనిక, భద్రతా అధికారులను పర్సోనా నాన్ గ్రాటాగా ప్రకటించింది. వారిని 24 గంటల్లోగా దేశం విడిచిపోవాలని ఆదేశించింది.
**యూఏఈలోని గ్యాస్ క్షేత్రాలపై డ్రోన్ దాడి** అటు యూఏఈలోని హబ్షన్, బాబ్ గ్యాస్ క్షేత్రాలు సైతం ఇరాన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ గ్యాస్ కార్యకలాపాల్ని నిలిపివేశారు. రియాద్‌కు సమీపంలోని రెండు చమురు శుద్ధి కేంద్రాలను ఇరాన్ డ్రోన్‌లు తాకినట్లు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని ఓఅమెరికా ఎయిర్‌బేస్ కూడా దెబ్బతిన్నట్లు అక్కడి మీడియా తెలిపింది.
**ఇజ్రాయెల్‌పై దాడులు** ఇటు ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఎస్మాయిల్ ఖతీబ్‌ను హత్య చేయడానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై క్లస్టర్ బాంబులతో కూడిన క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. ఈ దాడుల వల్ల వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో మొదటిసారిగా ప్రాణనష్టం సంభవించింది. బీట్ అవా పట్టణంలో నలుగురు పౌరులు మరణించారు. మధ్య ఇజ్రాయెల్‌లోని అరబ్ టౌన్‌తో పాటు, టెల్‌అ-వీవ్‌లలో రెండు క్షిపణులు రక్షణ వ్యవస్థలను ఛేదించుకుంటూ నేలతాకాయి. ఈ ఘటనల్లో ఒక విదేశీ కార్మికుడు మరణించినట్లు తెలుస్తోంది.
**ట్రంప్ హెచ్చరిక** మరోవైపు ఇరాన్ దాడులపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. మళ్లీ ఇలాంటి దాడులు జరిగితే ఇరాన్‌పై గతంలో మునుపెన్నడూ చూడనంత శక్తితో దాడి చేస్తామని హెచ్చరించారు. పార్స్ గ్యాస్ క్షేత్రం మొత్తాన్ని విధ్వంసం చేస్తామని పేర్కొన్నారు. ఇరాన్ శాంతియ-ుతంగా ఉంటే, ఇకపై సౌత్ పార్స్ మీద ఎటువంటి దాడులు జరగవని ఆయన హామీ ఇచ్చారు. తాను ఆ స్థాయి హింస, వినాశనాన్ని కోరుకోవడం లేదని పేర్కొన్నారు. సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై ఇజ్రాయెల్ కోపంతో దాడి చేసినదని, దాని గురించి అమెరికాకు ముందుగా సమాచారం ఇవ్వలేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ చమురు, గ్యాస్ కేంద్రాలపై మరిన్ని దాడులు చేయవద్దని ఇజ్రాయెల్‌తో పాటు తమ సైన్యానికి ట్రంప్ స్పష్టంచేశారు. ఇరాన్ ఇంధన నిల్వలపై దాడులు చేస్తే ప్రపంచవ్యాప్తంగా ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# అత్యంత దయనీయస్థితిలో పాక్ ఆర్థిక పరిస్థితి


■ అత్యంత దారుణంగా మారిన ఇంధన సంక్షోభం ■ డబ్బుల్లేక రిపబ్లిక్ డే వేడుకలు రద్దు చేసిన సర్కార్
■ గల్ఫ్ యుద్ధంతో దేశంలో పెరుగుతున్న ఆకలి కేకలు!

లాహోర్ : పాకిస్థాన్ ప్రస్తుతం అత్యంత దారుణమైన ఆర్థిక, ఇంధన సంక్షోభంలో కూరుకుపోయింది. గల్ఫ్ దేశాలలో నెలకొన్న చమురు సంక్షోభం ముఖ్యంగా ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు కారణంగా చమురు సరఫరా నిలిచిపోవడంతో, ఆ దేశం బ్లాక్-అవుట్ వంటి స్థితిని ఎదుర్కొంటోంది. ఈ కారణంగా మార్చి 23న జరగాల్సిన పాకిస్థాన్ రిపబ్లిక్ దే వేడుకలను , సైనిక పరేడ్‌ను ప్రభుత్వం అధికారికంగా రద్దు చేసింది.
**చమురు కొరత - ఆర్థిక సంక్షోభం :** గల్ఫ్ ప్రాంతంలోని ఉద్రిక్తతల వల్ల చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. పాకిస్థాన్ తన అవసరాలకు 80 శాతం పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అట్టడుగుకు చేరడంతో, పెరిగిన ధరలకు చమురు కొనలేక పాక్ ప్రభుత్వం చేతులెత్తేసింది. దీనివల్ల దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడటమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఇంధనం లేక గంటల తరబడి పవర్ కట్లతో జనం అంధకారంలో మగ్గుతున్నారు.
**వేడుకల రద్దు - పొదుపు చర్యలు** ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆదేశాల మేరకు ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలను అత్యంత నిరాడంబరంగా నిర్వహించాలని నిర్ణ యించారు. భారీ ఎత్తున నిర్వహించే సైనిక పరేడ్ వల్ల ఇంధనం,నిధులు భారీగా ఖర్చవుతాయనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేవలం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకే పరిమితమై, మిగిలిన వేడుకలన్నీ రద్దు చేశారు. దేశం సంక్షోభంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆడంబరాలు తగవని ప్రభుత్వం పేర్కొంది. **అత్యవసర ఆంక్షలు**
ఇంధనాన్ని ఆదా చేసేందుకు ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని మళ్లీ అమలులోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందిని 50 శాతానికి తగ్గించడం, వారానికి నాలుగు రోజులే పనిదినాలుగా ప్రకటించడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. అంతేకాకుండా, పాఠశాలలకు సెలవులు ప్రకటించి, రవాణా అవసరాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. పెట్రోల్ ధరలు లీటరుకు రూ. 50 పైగా పెరగడంతో సామాన్యుల జీవితం చిన్నాభిన్నమైంది.



హోర్ముజ్ జలసంధి ద్వారా జరిగే చమురు రవాణాకు ఆటంకాలు కలగడం పాకిస్థాన్‌కు శాపంగా మారింది. అరేబియా దేశాల నుంచి వచ్చే చమురు , ఎల్.ఎన్.జి సరఫరా నిలిచిపోవడంతో పరిశ్రమలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసరాల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరాయి. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సాయం కోసం పాక్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## పశ్చిమాసియాకు వేలాదిగా యూఎస్ బలగాలు..!



వాషింగ్టన్ : అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఇప్పుడే సద్దుమణిగే అవకాశాలు కన్పించడం లేదు. ఇరాన్ తో జరుగుతోన్న పోరును తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగా వేలాదిగా యూఎస్ బలగాలను పశ్చిమాసియాకు తరలించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అమెరికా అధికారులు ఈ విషయం తెలిపినట్లు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది.
దాని ప్రకారం.. 'పశ్చిమాసియాలో తమ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు వేలాది మంది సైనికులను అక్కడ మోహరించాలని ప్రభుత్వం యోచిస్తోంది' అని ఆ అమెరికా అధికారి పేర్కొన్నారు. వైమానిక, నావికాదళాల ద్వారా హర్మూజ్ జలసంధి మీదుగా చమురు ట్యాంకర్ల రవాణాకు రక్షణ కల్పించే విషయంపైనా ప్రభుత్వం చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అయితే, ఇందుకోసం ఇరాన్ తీర ప్రాంతంలో యూఎస్ సైన్యాన్ని మోహరించాల్సి రావచ్చన్నారు. వీటితో పాటు ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన ఖర్గ్ ద్వీపానికి యూఎస్ బలగాలను పంపే విషయంపైనా మాట్లాడుకున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఆపరేషన్ అత్యంత ప్రమాదకరమైనదని యూఎస్ అధికారి ఒకరు హెచ్చరించారు. ఈ ప్రణాళికలన్నింటిపై చర్చలు జరిగినప్పటికీ.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కాగా.. ఈ చర్చల విషయంపై పెంటగాన్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.
**ఇరాన్ అణు కేంద్రంపైదాడి :** ఇదిలాఉండగా.. గతనెల28నయుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఇరాన్‌పై 7,800కు పైగా దాడులు చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ క్రమంలో ఇప్పటివరకు ఇరాన్‌కు చెందిన 120 నౌకలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఈ యుద్ధంలో 13 మంది యూఎస్ సైనికులు మరణించగా.. సుమారు 200 మంది గాయపడినట్లు తెలిపింది.

## అస్సాంలో భాజపా తొలి జాబితా..



డిస్పూర్ : అస్సాం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 88 మంది అభ్యర్థుల పేర్లను పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ జాలుక్‌బారీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇది ఆయనకు కంచుకోట. 2001, 2006, 2011, 2016, 2021ల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలన్నింటిలోనూ హిమంత ఇక్కడి నుంచే విజయం సాధించారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన కీలక నేతల పేర్లు కూడా తాజా జాబితాలో ఉన్నాయి. ఇటీవల భాజపాలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగం మాజీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా బిహ్పురా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఇక, బుధవారం కాంగ్రెస్‌ను వీడి కాషాయం కండువా కప్పుకున్న ప్రద్యుత్ బోర్డోలోయ్ దిస్పూర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. కాగా.. 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి

## యుద్ధం నుంచి వైదొలిగిన అమెరికా ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్..!




వాసింగ్టన్ : అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన విమాన వాహక నౌక జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ యుద్ధక్షేత్రం నుంచి వైదొలిగింది. ఇది మెల్లగా గ్రీస్‌లోని నాటో స్థావరమైన క్రెటెకు మ-రమ్మతుల నిమిత్తం బయల్దేరింది. ఈ నౌక లాండ్రీలో గత వారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. మార్చి 12వ తేదీన దీనిలో మంటలు చెలరేగాయి. దీంతో గాయపడిన ఇద్దరు సైలర్లకు చికిత్సను అందించారు. ఈ క్రమంలో జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఎర్ర సముద్రం మీదుగా క్రెటెలోని సౌద బేకు ప్రయాణిస్తోంది. ఇక్కడ కొంతకాలం ఉండి తక్షణం చేయగలిగిన మరమ్మతులు పూర్తి చేసుకొంటుంది. ఇక క్యారియర్ స్ట్రైక్ గ్రూపులోని మిగిలిన నౌకలు మాత్రం ఇప్పటికీ యుద్ధ క్షేత్రంలోనే ఉన్నాయి. అవి జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌తో కలిసి ప్రయాణించడం లేదు. వాస్తవానికి ఈ నౌక మరమ్మతులకు వెళుతోందన్న విషయాన్ని యూఎస్ఎన్ఐ న్యూస్ వెల్లడించిన పెంటగాన్ తక్షణమే స్పందించలేదు. అయితే పెంటగాన్ తీవ్రతను తగ్గించి చూపిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి ఈ అగ్ని ప్రమాదంలో 600 మంది సిబ్బందికి సంబంధించిన బెడ్లు పూర్తిగా కాలిపోయినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. దీంతోపాటు నౌకపై అగ్నికీలలు 30 గంటల పాటు ఆగకుండా మండినట్లు వెల్లడించింది.

## బంగాల్‌లో 'అన్ డిక్లేర్డ్ ఎమర్జెన్సీ'

ఈసీ, బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు
ఎన్నికల ముందు వివాదంగా 50 మందికి పైగా ఉన్నతాధికారుల బదిలీలు
- ఇది పరిపాలన కాదని రాజకీయ జోక్యమని మమత ఆరోపణ



కోల్‌కతా : బంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల సంఘం (ఈసీ), బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రకటనకు ముందే 50 మందికి పైగా ఉన్నతాధికారులను బదిలీ చేయడం అన్‌డిక్లేర్డ్ ఎమర్జెన్సీలా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.
**రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తున్నాయంటూ ఫైర్** బీ ఎక్స్ వేదికగా స్పందించిన మమతా బెనర్జీ, ఆ చర్యలు పరిపాలనా అవసరాల వల్ల కాకుండా రాజకీయ ఒత్తిడి కారణంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈసీ బెంగాల్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోవడం ఇదివరకెన్నడూ చూడని విషయమని, ఇది చాలా ఆందోళనకర పరిణామని ఆమె అన్నారు. చీఫ్ సెక్రటరీ, హోమ్ సెక్రటరీ, డీజీపీ, అదనపు డీజీలు, ఐజీలు, డీఐజీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వంటి కీలక పోస్టుల్లో ఉన్న అధికారులను ఒక్కసారిగా బదిలీ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందని మమతా అభిప్రాయపడ్డారు. ఈ చర్యలు రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.
**ప్రజల్లో అనిశ్చితి నెలకొంటోందని ఆవేదన :** "ఇది పరిపాలనా చర్య కాదు, అత్యున్నత స్థాయి రాజకీయ జోక్యం. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలను రాజకీయంగా ఉపయోగించుకోవడం రాజ్యాంగంపై నేరుగా దాడి చేసినట్లే" అని మమతా విమర్శించారు. అదేవిధంగా, ఎన్నికల అదనపు ఓటరు జాబితాల విడుదలలో ఆలస్యం జరుగుతుండటంపై కూడా ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఈసీ వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. దీనివల్ల ప్రజల్లో అనిశ్చితి నెలకొంటోందని పేర్కొన్నారు.
**బీజేపీ ఎందుకు ఇంత ఆత్రుతగా వ్యవహరి**ఎంపిక చేసి బదిలీ చేస్తున్నారని మమతా అన్నారు. దీని వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ బలహీనపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. "బీజేపీ ఎందుకు ఇంత ఆత్రుతగా వ్యవహరిస్తోంది? బంగాల్ ప్రజలను ఎందుకు ఇలా లక్ష్యంగా చేసుకుంటోంది? స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు?" అంటూ మమత ప్రశ్నించారు.
**ఇది యాదృచ్ఛికం కాదు- ఒక ప్రణాళికాబద్ధమైన చర్య! :** ఇంకా, ఒకవైపు అధికారులను విధుల నుంచి తొలగించి, మరోవైపు వారినే ఎన్నికల పరిశీలకులుగా నియమించడం ఈసీ చర్యల్లో విరుద్ధతను చూపుతోందని ఆమె విమర్శించారు. సిలిగురి, బిధన్నగర్ వంటి కీలక నగరాల్లో పోలీసు నాయకత్వం తాత్కాలికంగా లేకపోవడం భద్రతా లోపానికి దారితీస్తుందని ఆమె అన్నారు. ఈ పరిస్థితిని అన్‌డిక్లేర్డ్ ఎమర్జెన్సీగా పేర్కొన్న మమతా, ఇది యాదృచ్ఛికం కాదని, ఒక ప్రణాళికాబద్ధమైన చర్య అని ఆరోపించారు. "ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా, బలవంతం, సంస్థల దుర్వినియోగం ద్వారా బంగాల్‌పై నియంత్రణ సాధించేందుకు చేస్తున్న ప్రయత్నం" అని ఆమె అన్నారు.




వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో

## ఘనంగా ఉగాది వేడుకలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ భారతి రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ పంచెకట్టు, భుజాన కండువాతో కార్యక్రమానికి విచ్చేసిన వైయస్ జగన్ వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం కార్యక్రమానికి వచ్చిన జగన్ దంపతులకు పార్టీ ముఖ్యనేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు ఆహ్వానం పలికారు. ఈ వేడుకల కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక వేదికను పూజా మందిరంలా అలంకరించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ప్రముఖ పండితుడు పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం వేద పండితులు వైయస్ జగన్ దంపతులకు ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటున్న అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో పంచాంగ శ్రవణం చేసిన పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రితో పాటు వేద పండితులను వైయస్ జగన్ సన్మానించారు.

## చిన్న కాంట్రాక్టర్లకు ఊరట..

### రూ.2 లక్షల వరకు బిల్లులు విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఊరట కల్పించే కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను దశలవారీగా విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యంగా రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యం ఇస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా ఈ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చిన్న స్థాయి కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. చాలాకాలంగా బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎస్‌పీఎఫ్ వంటి పలు వనరుల ద్వారా బిల్లులను చెల్లించే చర్యలు చేపట్టింది. ముఖ్యంగా చిన్న కాంట్రాక్టర్లకు తక్షణ ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా ముందడుగు వేసింది. రూ.2 లక్షల లోపు పనులు చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ చర్యతో చిన్న కాంట్రాక్టర్లకు ఆర్థిక భారం తగ్గి, పనులు సజావుగా కొనసాగేందుకు దోహదపడనుంది.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- రాగల మూడురోజుల పాటు వానలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలుగు రాష్ట్రాల వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఏపీ తీరప్రాంతం, యానాం పరిసరాల్లో సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుండి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో మేఘావృత వాతావరణం ఏర్పడి వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర కోస్తా, యానాంలో అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. గంటకు 50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. శుక్రవారం, శనివారం కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఇక దక్షిణ కోస్తాలో ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు గరిష్టంగా 60 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయి. రాగల మూడు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. రాయలసీమలో అనేక చోట్ల వర్షాలతో పాటు ఒకటి లేదా రెండు చోట్ల వడగళ్ల వాన పడే అవకాశం ఉంది. భారీ వర్ష సూచనతో పాటు 60 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తెలంగాణలో ఉపరితల ద్రోణి,కోస్తాంధ్ర తీరంలో ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో రాగల రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ సమయంలో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, వర్షాల కారణంగా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయితే శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడి, ఆ తర్వాతి రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## కంపెనీలన్నీ రాజ్ కసిరెడ్డి నియంత్రణలోనే

అమరావతి : వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కాం కేసులో ముప్పిడి అవినాష్‌రెడ్డి మూడో రోజు సిట్ విచారణ ముగిసింది. చివరి రోజైన 7 గంటలపాటు అవినాష్ రెడ్డిని సిట్ అధికారులు 100కు పైగా ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. మద్యం సొత్తు మనీ లాండరింగ్ కోసం ఏర్పాటైన నకిలీ కంపెనీలు అన్నీ రాజ్ కసిరెడ్డే చూసుకునేవాడని అవినాష్‌రెడ్డి (ఏ7) విచారణలో చెప్పారు. ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ వంటివి చేస్తామని డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నకిలీ ఇన్‌వాయిస్‌లు తయారు చేసి సొత్తు మళ్లించుకున్నారని విచారణలో చెప్పినట్లు సమాచారం. మనీ లాండరింగ్ వంటి విషయాలు తనకు తెలియదని అవన్నీ రాజ్ కసిరెడ్డే చూసేవారని చెప్పినట్లు సమాచారం. ఆర్డర్లు రావాలంటే నగదు చెల్లించాల్సిందేనంటూ డిస్టిలరీలు, సరఫరా కంపెనీల యజమానులను ఎవరి ఆదేశాలతో బెదిరించారని దీనికి ఎవరి మద్దతు ఉందని సిట్ ప్రశ్నించగా తనకు రాజ్ కసిరెడ్డే తెలుసని ఆయనకు వైఎస్సార్సీపీ పెద్దలతో సంబంధాలు ఉండేవని సమాధానం ఇచ్చారు. మద్యం ఆర్డర్ల విధానాన్ని మార్చటం, ఎంత నగదు వసూలు చేయాలో నిర్ణయించటం వంటి వాటిపై హైదరాబాద్‌లో సమావేశాలు నిర్వహించి ఎవరు చెప్తే పాల్గొన్నారని అధికారులు అడగ్గా మౌనంగా ఉన్నట్లు తెలిసింది. సిండికేట్‌కు ప్రధాన వ్యూహకర్త, ఆర్థిక నియంత్రణదారుగా ముప్పిడి అవినాష్‌రెడ్డి వ్యవహరించారని తేటతెల్లం చేసింది. పారదర్శకంగా ఉన్న ఆటోమేటెడ్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్ తొలగించారని, మానిప్యులేషన్లకు అవకాశం ఉండేలా మాన్యువల్ ప్రాసెస్ ప్రవేశపెట్టారని రిపోర్టులో పేర్కొంది.

# ఉగాది వేళ 'ఏరువాక'లో ఎంపీ కలిశెట్టి

- పశువులకు పూజ చేసి నాగలితో దున్నిన భూమి
- సేంద్రియ వ్యవసాయానికి పిలుపు
- సంప్రదాయాల పరిరక్షణ మన బాధ్యత
- పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఉగాది పండుగను పురస్కరించుకుని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తమ స్వగ్రామం వి.ఎన్.పురంలో నిర్వహించిన 'ఏరువాక' కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, నాయకులు, రైతులతో కలిసి పశువులను పూజించి నాగలితో భూమిని దున్నుతూ సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉగాది అంటే కొత్త ఆరంభం, కొత్త ఆశలు, కొత్త సంకల్పాల ప్రారంభమని తెలిపారు. గత సంవత్సరంలో ఎదురైన సవాళ్లను గుర్తుచేసుకుంటూ, ఈ కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని పేర్కొన్నారు. సాంకేతికతను వ్యవసాయంతో అనుసంధానం చేస్తూ రైతులకు అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నదాతల అభ్యున్నతికై వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ సాంకేతికతను జోడిస్తూ రైతులకు ఇస్తున్న ప్రోత్సకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ విధానాలను అమలు చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తానని చెప్పారు. రాష్ట్ర, దేశ అభివృద్ధికి రైతులు, కార్మికులు, యువత కలిసి పనిచేయాలని, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం రంగాల్లో అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ



'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. శ్రీ పరాభవ నామ ఉగాది సంవత్సరంలో సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందాలని కోరుకుంటు, ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# వైభవంగా ఉగాది వేడుకలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తెలుగువారి నూతన సంవత్సరాది 'పరాభవ' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నేతలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా ప్రముఖ సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ గారు నిర్వహించిన పంచాంగ శ్రవణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండబోతోందని పంచాంగ సారాంశాన్ని నేతలు విశ్లేషించారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, రాష్ట్రం గత పాలకుల చీకటి నీడ నుంచి పూర్తిగా బయటపడిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకు ఎక్కడా కల్తీ లేని, పూర్తి పారదర్శకమైన పాలన అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఒకనాడు దేవతల రాజధానిగా వెలుగొందిన అమరావతి, మళ్లీ మన కళ్లముందే అద్భుతమైన రాజధానిగా రూపుదిద్దుకోబోతోంది. రాష్ట్ర అభివృద్ధికి అమరావతి నిర్మాణమే వెన్నెముక. అమరావతి నిర్మాణానికి నాందిగా పొట్టి



శ్రీరాములు విగ్రహావిష్కరణ జరగడం తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక" అని ఆయన కొనియాడారు. సిద్ధాంతి చెప్పిన విషయాలు వాస్తవానికి చాలా దగ్గరగా ఉన్నాయని, చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఆయన నిగూఢంగా చెప్పారని విశ్లేషించారు. భవిష్యత్తులో ప్రత్యర్థులకు రాష్ట్రంలో స్థానమే ఉండదని సిద్ధాంతి స్పష్టం చేశారని, ప్రజల మద్దతు కూడా అదే దిశగా ఉందని పేర్కొన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ 'పరాభవ' నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ గారి పంచాంగ శ్రవణం విన్న తర్వాత రాష్ట్ర భవిష్యత్తుపై మరింత నమ్మకం కలిగిందన్నారు. "సిద్ధాంతి గారు చెప్పినట్లుగానే ఈ ఏడాది రాష్ట్రం అన్ని విధాలా బాగుంటుంది. సిరిసంపదలతో వర్ధిల్లుతుంది. సీఎం చంద్రబాబు గారి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉంటూ 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను చేరుకోవాలి" అని ఆకాంక్షించారు. యువనేత నారా లోకేశ్ విద్యాశాఖ వంటి కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్ తరాల తలరాతను మార్చే ఈ శాఖను ఆయన విజయవంతంగా ముందుకు నడిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ, సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ టీడీపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం చేయడం ఇది మూడోసారని గుర్తుచేశారు. "2024 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని ఆయన చెప్పిన మాటలు అక్షర సత్యాలయ్యాయి. ఆయన చెప్పినట్లే కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ఆయన ప్రవచనం ప్రకారం రాబోయే కాలంలో కూడా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, వాస్తవాలను కళ్లకు కట్టినట్లు వివరించిన సిద్ధాంతిని నేతలు ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, ఏపీ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామకృష్ణరాజు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సర్వేయర్లకు పెరుగుతున్న డిమాండ్

- పెరుగుతునన ఆస్తి, భూ వివాదాలు
- రూ. 750కి సర్వీసు ఛార్జీలు పెంచిన ప్రభుత్వం
- వేగంగా జరుగుతున్న రీ సర్వే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో లైసెన్సు సర్వేయర్ల లైసెన్సుల పునరుద్ధరణపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనుక కీలక కారణాలు ఉన్నాయి. రాష్ట్రంలో భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాల్సిన అవసరం పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భూములపై వివాదాలు, హద్దుల తేడాలు, పాత రికార్డుల లోపాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా చేపట్టింది. ఈ ప్రక్రియలో ఖచ్చితమైన కొలతలు, సాంకేతిక నైపుణ్యం అవసరం అవుతుండటంతో లైసెన్సు సర్వేయర్ల సేవలు కీలకంగా మారాయి. ఇప్పటికే గ్రామ స్థాయిలో భూముల పునర్వ్యవస్థీకరణ, డిజిటల్ రికార్డుల సృష్టి, రికార్డు అప్డేట్ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులకు అవసరమైన మానవ వనరులు తక్కువగా ఉండటంతో ప్రభుత్వం ప్రైవేట్ లైసెన్సు సర్వేయర్లను కూడా వినియోగించుకోవాలని నిర్ణయించింది. అందుకే 2,828 మంది సర్వేయర్ల లైసెన్సులను పునరుద్ధరించింది. అలాగే భూముల రిజిస్ట్రేషన్, ఆస్తి మార్పిడి, వివాద పరిష్కారం వంటి అంశాల్లో కూడా సర్వేయర్ల పాత్ర కీలకం. సరైన సర్వే లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. జీఎన్ఎస్ఎస్, క్యూజీఐఎస్ వంటి టెక్నాలజీల ద్వారా భూముల కొలతలు మరింత ఖచ్చితంగా నమోదు చేయవచ్చు. అందుకే సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీని ద్వారా సర్వే పనుల్లో పారదర్శకత, వేగం పెరగనుంది. సర్వీసు ఛార్జీల పెంపు కూడా ఈ నిర్ణయంలో భాగమే. రూ. 500 నుండి రూ. 750కి పెంచడం ద్వారా సర్వేయర్లను ప్రోత్సహించడం, వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం మీద భూముల సర్వే, రీ సర్వే కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయడం, భూ వివాదాలను తగ్గించడం, డిజిటల్ భూ రికార్డులను ఖచ్చితంగా రూపొందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

**ఏపీలో భూ రీ-సర్వేకు వేగం...**

ఆంధ్రప్రదేశ్‌లో భూముల రీ-సర్వే కార్యక్రమం వేగం అందుకుంది. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాలను తగ్గించడం, ఖచ్చితమైన డిజిటల్ రికార్డులు రూపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మొత్తం భూమిలో సుమారు 27 శాతం విస్తీర్ణంలో రీ-సర్వే పూర్తైనట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. గ్రామాల వారీగా చూస్తే ఇప్పటివరకు 7,926 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా, మరో 2,998 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి. ప్రతి సర్వే నంబర్‌ను తిరిగి కొలుస్తూ భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ధారించే పనులు చేపడుతున్నారు. గ్రామ స్థాయిలో భూములను బ్లాకులుగా విభజించి, ఆధునిక సాంకేతికత సహాయంతో సర్వే నిర్వహిస్తున్నారు. ప్రస్తుత రీ-సర్వే కార్యక్రమం ఈ సంవత్సరం జనవరి 20 నుంచి మళ్లీ ప్రారంభమైంది. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్‌గా తీసుకుని పనులను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వం ఈ మొత్తం ప్రక్రియను మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా మొదటి దశ రీ-సర్వే 2020 డిసెంబర్‌లో ప్రారంభమైంది. సర్వే ప్రక్రియలో జీఎన్ఎస్ఎస్, జీపీఎస్, జీఐఎస్ వంటి ఆధునిక



టెక్నాలజీలను వినియోగిస్తున్నారు. డ్రోన్ల సహాయంతో కూడా భూముల కొలతలు తీసుకుంటున్నారు. దీంతో సర్వేలో ఖచ్చితత్వం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. భూమి యజమానులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ భారీ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున సర్వేయర్లను వినియోగిస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారు. ఒక్కో టీమ్ రోజుకు సుమారు 20 ఎకరాలు సర్వే చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం 2,828 మంది లైసెన్సు సర్వేయర్ల లైసెన్సులను పునరుద్ధరించడం ద్వారా అదనపు మానవ వనరులను అందుబాటులోకి తీసుకువచ్చింది. అవసరాన్ని బట్టి ప్రైవేట్ సర్వేయర్ల సేవలను కూడా వినియోగిస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్, ఆస్తి మార్పిడి, వివాద పరిష్కారం వంటి అంశాల్లో కూడా ఈ రీ-సర్వే కీలకంగా మారనుంది. సరైన సర్వే లేకపోవడం వల్ల గతంలో వచ్చిన సమస్యలను నివారించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. మొత్తం మీద భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూములపై స్పష్టత తీసుకురావడం, వివాదాలను తగ్గించడం, రైతులకు భద్రమైన హక్కు పత్రాలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# భాగస్వామ్యం ఉన్నా... బీజేపీ కేడర్‌లో నిరుత్సాహం

- ప్రకటించని పూర్తి స్థాయి కార్యవర్గం
- మాధవ్ పనితీరుపై మిశ్రమ స్పందన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ స్థాయిలో అప్రతిహత శక్తిగా ఎదుగుతున్న పార్టీ, రాష్ట్రంలో మాత్రం కేడర్‌లో ఉత్సాహం నింపడంలో వెనుకబడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు గెలుపొందడం, కేంద్రం-రాష్ట్ర స్థాయిలో మంత్రి పదవులు దక్కడం పార్టీకి ఒక రకంగా బలాన్నిచ్చినా, అది క్షేత్రస్థాయిలో కనబడడం లేదు. దగ్గుబాటి పురందేశ్వరి, సీఎం రమేష్, సత్య కుమార్ యాదవ్, సుజనా చౌదరి వంటి ప్రముఖ నేతలు ఉన్నప్పటికీ కేడర్‌లో ఉత్సాహం రేకెత్తించడంలో విఫలమయ్యారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**నియామకాల్లో జాప్యం... నిరుత్సాహంలో కేడర్**

పక్క రాష్ట్రం తెలంగాణలో బీజేపీ వేగంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కార్యవర్గాలను ప్రకటిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తుంటే, ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా పూర్తి స్థాయి కార్యవర్గం ప్రకటించడంలో ఆలస్యం కొనసాగుతోంది. జిల్లా, మండల కమిటీల పునర్వ్యవస్థీకరణ లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకత్వం దిశాహీనంగా మారింది. పార్టీ కార్యకలాపాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం లేకపోవడం, పదవుల కేటాయింపుల్లో ఆలస్యం కార్యకర్తల్లో అసంతృప్తిని పెంచుతోంది. రాష్ట్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ, బీజేపీ స్వతంత్రంగా ఎదగాలన్న లక్ష్యాన్ని పక్కన పెట్టిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి భాగస్వామిగా మాత్రమే వ్యవహరిస్తూ, స్వంత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించకపోవడం వల్ల పార్టీ గుర్తింపు క్రమంగా తగ్గుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రచారం విషయంలో కూడా పార్టీ యంత్రాంగం చురుకుగా వ్యవహరించలేకపోవడం గమనార్హం. ఇది గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతోంది. పార్టీ కార్యక్రమాలపై స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడం, పైస్థాయి నాయకత్వం నుంచి సరైన కమ్యూనికేషన్ రాకపోవడం వల్ల కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ముఖ్యంగా యువత, ద్వితీయ శ్రేణి నాయకులు తమ పాత్రపై సందిగ్ధంలో పడుతున్నారు. "పదవులు మాత్రమే ఉన్నాయి... కానీ పార్టీ చైతన్యం లేదు" అనే భావన కేడర్‌లో బలపడుతోంది. సోషల్ మీడియా, గ్రౌండ్ లెవల్ క్యాంపెయిన్లలో కూడా బీజేపీ వెనుకబడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**దశాబ్దాల చరిత్ర... కానీ పరిమిత విస్తరణ**

రాష్ట్రంలో బీజేపీకి దశాబ్దాల చరిత్ర ఉన్నప్పటికీ, స్వంతంగా బలమైన ఓటు బ్యాంక్‌ను ఏర్పరచుకోవడంలో పార్టీ విఫలమైంది. గతంలో విశాఖపట్నం మేయర్ పదవి వంటి విజయాలు సాధించినప్పటికీ, కాలక్రమేణా పొత్తులపైనే ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీ విస్తృతంగా ఎదుగుతున్నప్పటికీ, ఆ ప్రభావం ఏపీలో పూర్తిగా కనిపించకపోవడం గమనార్హం. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పనితీరుపై కార్యకర్తల్లో మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన బాధ్యతలు చేపట్టినప్పుడు పార్టీకి కొత్త ఊపు వస్తుందని ఆశించినప్పటికీ, నెలలు గడుస్తున్నా పెద్దగా మార్పులు కనిపించకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. అయితే, కొంతమంది కార్యకర్తలు మాత్రం మాధవ్‌కు ఇంకా సమయం ఇవ్వాలని భావిస్తున్నారు. కార్యవర్గ ఏర్పాట్లు, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలు కొనసాగుతున్నాయని, త్వరలో ఫలితాలు కనిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే, అధికారంలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ బీజేపీకి ఏపీలో క్షేత్రస్థాయిలో బలపడటంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చడం, కార్యవర్గాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం, కేడర్‌తో నేరుగా మమేకమయ్యే కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాల్లో స్పష్టమైన చర్యలు అవసరం ఉంది. ఇలా చేయకపోతే భవిష్యత్తులో స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగడం కష్టమవుతుందనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

# అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో భారీ స్టీల్‌ప్లాంట్

- రూ.70 వేల కోట్లతో మిట్టల్ స్టీల్ ప్లాంట్ తొలి దశ పనులు
- ఈ నెల 23న స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 2200 ఎకరాల కేటాయింపు
- లక్ష ఉద్యోగాలు..

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మరో భారీ పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్నారు. స్టీల్ ప్లాంట్ రాకోత నక్కపల్లి ప్రాంతంలో మరో గాజువాక కావడం ఖాయం అంటున్నారు. స్టీల్ ప్లాంట్ రావడంతో భారీగా ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు ఒక్కొక్కటిగా క్యూ కడుతున్నాయి.. ప్రభుత్వంతో ఒప్పందం తర్వాత వరుసగా గ్రౌండ్ అవుతున్నాయి. తాజాగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో.. ఏఎంఎన్ఎస్ (ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా) దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. మార్చి 23న మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన ముహూర్తం ఫిక్స్ చేశారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ రాకతో నక్కపల్లి మరో గాజువాక కావడం ఖాయం అంటున్నారు. గాజువాకకు సమీపంలో స్టీల్‌ప్లాంట్‌తో దశ తిరిగింది.. అలాగే లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయి. ఇప్పుడు నక్కపల్లి దగ్గర మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ అవకాశాలు ఖాయం అంటున్నారు. నక్కపల్లి దగ్గర మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో ఏకంగా లక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో అనుబంధంగా మరికొన్ని యూనిట్లు కూడా రాబోతున్నది. కొత్తగా మరో పోర్టు కూడా కూడా ఏర్పాటవుతుంది. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద పెట్టుబడులలో ఒకటిగా నిలుస్తుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ సంస్థలు స్టీల్ ప్లాంట్‌ను మొత్తం రూ.1.35 లక్షల కోట్ల అంచనాతో ఏర్పాటు చేస్తున్నాయి. తొలి విడతలో ప్లాంట్ నిర్మాణం కోసం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా.. తొలి దశగా రూ.70 వేల కోట్లతో 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమను ఏర్పాటు చేయబోతుంది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఏపీ ప్రభుత్వం 2200 ఎకరాలు కేటాయించిన సంగతి తెలిసిందే. 2024 ఆగస్టులో 30న స్టీల్‌ప్లాంట్ కోసం భూమిని కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరామని.. 2024 సెప్టెంబర్‌లో భూమికి సంబంధించి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు సంస్థ సీఈవో దిలీప్ తెలిపారు. 2024 నవంబర్‌కు భూమిని కేటాయించారని.. వచ్చే వారం శంకుస్థాపన చేయబోతున్నట్లు ప్రకటించారు. 2028 చివర్లో కానీ.. 2029 ప్రారంభంలో కానీ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా టార్గెట్ పెట్టుకున్నామన్నారు. 2030 నాటికి తొలిదశ పనులు పూర్తి చేస్తామన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్‌కు ప్రస్తుతం గుజరాత్‌లోని ప్లాంట్‌లో 9 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసే ప్లాంట్ ఉందని.. దానిని 15 మిలియన్ టన్నులకు విస్తరించబోతున్నట్లు దిలీప్ తెలిపారు. ఏపీకి పొరుగున ఉన్న ఒడిశాలో కూడా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నామన్నారు.

నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కాబోతున్న స్టీల్‌ప్లాంట్ ప్రాజెక్టు కోసం ఏపీ ప్రభుత్వం ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థతో ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎదురైన ఇబ్బందుల్ని పరిష్కరించిందన్నారు దిలీప్. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్ కోసం అదనంగా రెండు పైప్‌లైన్ల కోసం అనుమతి తీసుకుంది. ఈ పైప్‌లైన్ల ద్వారా ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఏపీకి తరలిస్తారు. అయితే పైప్‌లైన్లకు సంబంధించి ఎన్ఎండీసీ నుంచి అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఇప్పటికే 267 కిలో మీటర్ల పైప్‌లైన్ ద్వారా ఐరన్ ఓర్ సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. అయితే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగి ఆ సమస్యను పరిష్కరించారు. దీంతో పాత పైప్‌లైన్లతో పాటుగా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న మిట్టల్ స్టీల్‌ప్లాంట్ కోసం మరో రెండు పైప్‌లైన్లు ఏర్పాటు చేసేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ స్టీల్‌ప్లాంగ్ ఏర్పాటుతో 673 కుటుంబాలపై ప్రభావం పడుతుండగా.. వీరందరికి పునరావాసం కల్పించనున్నారు.

## గ్యాస్ ఏటీఎంలు


# వచ్చేసాయ్

### ఎనీ టైమ్ వంట గ్యాస్ సరఫరా
### ప్రయోగాత్మకంగా గుర్‌గావ్‌లో ఆరంభం
### ఇక గ్యాస్ కష్టాలు తీరినట్టేనంటున్న జనం




**ప్రపంచంలో యుద్ధ వాతావరణం తో సతమతమవుతున్న వేళ... అసలే వంటగ్యాస్ దొరకక గ్యాస్ సిలిండర్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తీపికబురు చెప్పింది. సిలిండర్ బుక్ చేసి రోజుల తరబడి వేచి చూసే అవసరమే లేకుండా, ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేసినంత సులభంగా ఇకపై గ్యాస్ సిలిండర్లను పొందే సదుపాయాన్ని కల్పంచారు. ఈ మేరక నార్త్ ఇండియాలో మొదటి 'ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం' హర్యానాలోని గురుగ్రామ్‌లో ప్రారంభమైంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గురుగ్రామ్‌లో సోహ్నా, సెక్టార్ 33లోని 'సెంట్రల్ పార్క్ ఫ్లవర్ వ్యాలీ'లో ఈ స్మార్ట్ వెండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై ఈ తరహాలో దేశ వ్యాప్తంగా ఏటిఎంలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే...**

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో గ్యాస్ కొరత భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో హరియాణా గురుగ్రామ్‌లో ఉన్న ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం (ౡా+ స్త్రుుం౼ూవీ) అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతేడాది పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఏఐ ఆధారిత గ్యాస్ సిలిండర్ స్మార్ట్ వెండింగ్ మెషిన్‌ను ఏర్పాటు చేసింది. ఏటీఎం మాదిరిగా ఇది పని చేస్తుంది. దీంతో సిలిండర్ల కోసం ఎక్కువ రోజులు ఎదురు చూడడం, గంటలపాటు క్యూలో నిల్చోవడం ఉండదు. కేవలం 2-3 నిమిషాల్లోనే సిలిండర్ తీసుకోవచ్చు. సాధారణంగా నివాసాల్లో ఉపయోగించే లోహంతో చేసిన సిలిండర్లతో పోలిస్తే ఈ ఏటీఎంలలో లభ్యమయ్యే సిలిండర్లు తేలికగా ఉంటాయి. సాధారణ సిలిండర్లు అందులోని గ్యాస్‌తో కలిపి మొత్తం 31కిలోల బరువు ఉంటాయి. అయితే ఫైబర్‌తో తయారు చేసిన ఈ సిలిండర్లు గ్యాస్‌తో కలిపి కేవలం 15కిలోల బరువు మాత్రమే ఉంటాయి. వీటిని తీసుకువెళ్లడం




కూడా సులువు. భారత్‌గ్యాస్ కాంపోజిట్ సిలిండర్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఈ సదు-పాయాన్ని వినియోగించుకోవచ్చు.

**ఎల్పీజీ ఏటిఎం**

ఇది భారత్ గ్యాస్ ద్వారా ప్రవేశపెట్టిన ఒక ఆటోమేటెడ్ వెండింగ్ మెషిన్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ సాంకేతికతతో పనిచేసే ఈ యంత్రాలు 24ఇ7 అందుబాటులో ఉంటాయి. అంటే రాత్రి 2 గంటలకైనా సరే, మీరు నిండు సిలిండర్‌ను ఇంటికి తీసుకెళ్లవచ్చు. 2025లో బెంగళూరు, గురుగ్రామ్‌లలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన ఈ సేవలు, ఇప్పుడు ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, జైపూర్ వంటి నగరాల్లో అందుబాటులోకి వచ్చాయి. త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కూడా ఇవి విస్తరించనున్నాయి.

**సిలిండర్ పొందే విధానం**

ఈ ప్రక్రియ కేవలం 2-3 నిమిషాల్లో పూర్తవుతుంది. ఇది పూర్తిగా డిజిటల్, కాంటాక్ట్‌లెస్ విధానం. ఏటీఎం మెషిన్ వద్దకు వెళ్లి మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. మీ మొబైల్‌కు వచ్చే ఓటిపి ద్వారా లాగిన్ అవ్వాలి. (మీ భారత్ గ్యాస్ కనెక్షన్ దీనికి లింక్ అయి ఉండాలి).

మీ దగ్గర ఉన్న ఖాళీ సిలిండర్‌పై ఉన్న బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్‌ను మెషిన్ వద్ద స్కాన్ చేయాలి. ఖు× (+శీశీస్త్రశ్రీవ౹ఖుఎ,౹ాష్ట్రశీఅవూవ) లేదా డెబిట్ కార్డ్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయాలి. పేమెంట్ పూర్తయ్యాక, మెషిన్ మీ ఖాళీ సిలిండర్‌ను లోపలికి తీసుకుని, ఆటోమేటిక్‌గా నిండు సిలిండర్‌ను బయటకు ఇస్తుంది.

**సిలిండర్ రకం:**

ప్రస్తుతం ఈ ఏటీఎంలు కేవలం కాంపోజిట్ సిలిండర్లను (లైట్‌వెయిట్ ఫైబర్ గ్లాస్) మాత్రమే అంగీకరిస్తాయి. సాధారణ స్టీల్ సిలిండర్లకు ఇవి సపోర్ట్ చేయవు. నేరుగా మీ బ్యాంక్ ఖాతాకే గ్యాస్ సబ్సిడీ జమ అవుతుంది. ప్రస్తుతం ఈ సౌకర్యం కేవలం భారత్ గ్యాస్ కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. ఇండేన్, హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు ఇంకా ప్రారంభం కాలేదు.

**రోజులో 24 గంటలూ ఎప్పుడైనా**

అయితే, ఈ 'ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం' మిషన్ రోజులో 24 గంటలూ పనిచేస్తుంది. డెలివరీ బాయ్ ఎప్పుడు వస్తాడా అని వేచి చూడాల్సిన అవసరం లేదు. కేవలం రెండు నుంచి మూడు నిమిషాల వ్యవధిలోనే ఖాళీ సిలిండర్ ఇచ్చి నిండు సిలిండర్‌ను పొందవచ్చు ఈ ఏటీఎం ద్వారా 'కాంపోజిట్ సిలిండర్లను' ( అందిస్తున్నారు. ఇవి సాధారణ ఇనుప సిలిండర్ల 31 కేజీలు కంటే అందులో సగం బరువు అంటే సుమారు 15 కేజీలు మాత్రమే ఉంటాయి. ఈ సిలిండర్లు పారదర్శకంగా ఉండటం వల్ల లోపల గ్యాస్ ఎంత ఉందో వినియోగదారులు నేరుగా చూసుకోవచ్చు.

**ఎల్పీజీ ఏటీఎం తొలిసారిగా....**

దేశంలో కొనసాగుతున్న ఎల్పీజీ సంక్షోభం మధ్య హర్యానాలోని గురుగ్రామ్ గ్యాస్ వినియోగదారులకు ఒక ఊరటనిచ్చే వార్త వెలువడింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎల్పీజీ సిలిండర్ ఏటీఎం ( ఇక్కడ ప్రారంభించబడింది. దీనివల్ల ప్రజలు గ్యాస్ సిలిండర్ కోసం ఇకపై సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. బిజీ లైఫ్ స్టైల్ కారణంగా డెలివరీ కోసం వేచి ఉండలేని వారికి ఈ సౌకర్యం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఏటిఎం సోహ్నా రోడ్డులోని 'సెంట్రల్ పార్క్ ఫ్లవర్ వ్యాలీ సొసైటీ'లో ఏర్పాటు చేయబడింది. ఇది ఒక స్మార్ట్ వెండింగ్ మెషిన్ లాగా పనిచేస్తుంది. వినియోగదారులకు కేవలం 2 నుండి 3 నిమిషాల వ్యవధిలోనే నిండుగా ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఇది అందిస్తుంది. ఈ మెషిన్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇది 24ఐ7 అందుబాటులో ఉంటుంది. అంటే మీరు ఏ సమయంలోనైనా గ్యాస్ సిలిండర్‌ను పొందవచ్చు.

**విద్య వెంకట్ - 93916 18181**

## ఎలా పనిచేస్తుంది?





ఈ మెషిన్‌ను ఉపయోగించడానికి వినియోగదారుడికి భారత్ గ్యాస్ రిజిస్టర్డ్ కనెక్షన్ ఉండటం తప్పనిసరి. మొదటగా కస్టమర్ మెషిన్‌లో తన మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత ౹ాూ ద్వారా వెరిఫికేషన్ జరుగుతుంది.

అనంతరం కస్టమర్ తన ఖాళీ సిలిండర్‌పై ఉన్న ౼ు= కోడ్ లేదా బార్‌కోడ్‌ను స్కాన్ చేయాలి.దీని తర్వాత డిజిటల్ పేమెంట్ లేదా డెబిట్ కార్డ్) ద్వారా నగదు చెల్లించాలి.ప్రక్రియ పూర్తయిన వెంటనే మెషిన్ ఆటోమేటిక్‌గా నిండుగా ఉన్న సిలిండర్‌ను బయటకు పంపిస్తుంది. ఖాళీ సిలిండర్‌ను లోపలికి తీసుకుంటుంది. ఈ ఏటీఎం ద్వారా లభించే సిలిండర్లు సంప్రదాయ ఇనుప సిలిండర్ల కంటే భిన్నంగా ఉంటాయి. ఇవి కంపోజిట్ సిలిండర్లు. ఇవి బరువు తక్కువగా ఉండటమే కాకుండా తుప్పు పట్టవు (=బర్-టతీవవ), పారదర్శకంగా ఉంటాయి. దీనివల్ల గ్యాస్ ఎంత ఉందో సులభంగా చూడవచ్చు. ఇవి సురక్షితమైనవి కూడా.




## ప్రజలకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?




ఈ మెషిన్ ద్వారా 10 కిలోల కంపోజిట్ సిలిండర్లు లభిస్తున్నాయి. ఇది కేవలం రీఫిల్ ఎక్స్ఛేంజ్ కోసం మాత్రమే, అంటే పాత ఖాళీ సిలిండర్ ఇచ్చి నిండుగా ఉన్నది తీసుకోవచ్చు. ఇందులో కొత్త కనెక్షన్ తీసుకునే సౌకర్యం లేదు. దీనివల్ల అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే.. ప్రజలు గ్యాస్ డెలివరీ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. తమ వీలును బట్టి ఎప్పుడైనా సిలిండర్ తీసుకోవచ్చు. పూర్తి డిజిటల్, కాంటాక్ట్‌లెస్ ప్రక్రియ కావడంతో పని వేగంగా పూర్తవుతుంది. ప్రస్తుతం ఇది ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించబడింది. ఇది విజయవంతమైతే భవిష్యత్తులో గురుగ్రామ్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు దేశంలోని మిగిలిన నగరాల్లో కూడా దీనిని అమలు చేసే అవకాశం ఉంది.

## అర్జున్ టెండూల్కర్ బ్యాట్ బరువు ?



భారత దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్కు ముందు ఒక సంచలన విషయాన్ని వెల్లడించి లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ను ఆశ్చర్యపరిచాడు. ఐపీఎల్ 2026కు ముందు జరిగిన ఒక శిక్షణా సెషన్లో, అర్జున్ బ్యాట్ ఏకంగా 1220 గ్రాముల బరువు ఉందని, ఇది తన బ్యాట్ బరువు కంటే చాలా ఎక్కువని పంత్ తెలుసుకున్నాడు. ఇటీవల వ్యాపారవేత్త సాన్యా చందోక్ను వివాహం చేసుకున్న అర్జున్, తన పెళ్లి జరిగిన మరుసటి రోజే ప్రాక్టీస్ మొదలుపెట్టానని చెప్పి పంత్ను ఆకట్టుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ షేర్ చేసిన ఒక వీడియోలో, పంత్ మరియు అర్జున్ వారి బ్యాట్ల బరువు గురించి మాట్లాడుకుంటూ కనిపిస్తారు."1220 గ్రాములు. నేను 1200 గ్రాముల కంటే తక్కువ బరువున్న బ్యాట్ వాడను. మా నాన్న అయితే 1310-1315 గ్రాములు వాడేవారు," అని అర్జున్ పంత్కు వెల్లడించాడు. బరువైన బ్యాట్ వాడటం వల్ల ప్రయోజనం ఏమిటని పంత్ అడగ్గా, అర్జున్ చాలా సరళంగా సమాధానమిచ్చాడు: "టచ్ కరో, హో జాతా హై (బంతిని తాకితే చాలు)," అని అతను అన్నాడు. తాను భారత దిగ్గజ ఆల్-రౌండర్ యువరాజ్ సింగ్తో క్రమం తప్పకుండా సాధన చేస్తున్నానని, తన పెళ్లి జరిగిన మరుసటి రోజు కూడా సాధన చేశానని అర్జున్ పంత్కు ధృవీకరించాడు."యువకుడు చాలా ఉత్సాహంగా ఉన్నాడు," అని పంత్ చమత్కరించాడు."అగర్ కుచ్ లగే తో బతానా. ఆల్వేస్ ఓపెన్ ఫర్ యు, కుచ్ భీ హో (నీకు ఏమైనా అవసరమైతే చెప్పు. నీ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను, ఏది ఏమైనా సరే)," అని ఆ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ అర్జున్తో అన్నాడు. 26 ఏళ్ల అర్జున్, గతంలో సచిన్ టెండూల్కర్ ఆడిన ముంబై ఇండియన్స్ (వీ×) ఫ్రాంచైజీతో కొన్ని సీజన్లు గడిపిన తర్వాత, ఐపీఎల్ 2026కు ముందు ాూ+కి ట్రేడ్ అయ్యాడు. ఎడమచేతి వాటం సీమర్ మరియు ఎడమచేతి వాటంతో బ్యాటింగ్ చేసే అర్జున్ ఒక బౌలింగ్ ఆల్-రౌండర్. అతను ఐపీఎల్ 2023 మరియు 2024 సీజన్లలో ఎంఐ తరపున ఐదు మ్యాచ్లు ఆడాడు. ఇదిలా ఉండగా, 2025లో ఎల్ఎస్జిని ప్లేఆఫ్కు చేర్చడంలో విఫలమైన పంత్, ఐపీఎల్ 2026లో తన భారీ రూ. 27 కోట్ల ధరకు తగ్గట్టుగా రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఇంటర్ VS ఫియోరెంటినా

## టైటిల్ రేస్ కీలక పోరు



ప్రపంచ కప్కు అర్హత సాధించాలనే జాతీయ జట్టు ప్రయత్నంపై అందరి దృష్టి మళ్లేలోపు, లీగ్లో తమ భారీ ఆధిక్యాన్ని నిలుపుకోవాలనే ఆశతో, ఇంటర్ మిలాన్ ఆదివారం రాత్రి ఫియోరెంటినాతో తలపడనుంది. ఈ మ్యాచ్తో సెరీ ఏ టైటిల్ వేటను కొనసాగించనుంది. తమ 21వ లీగ్ కిరీటం కోసం వేటాడుతున్న ఇంటర్కు, గత వారాంతంలో వారి సమీప ప్రత్యర్థి ఏసీ మిలాన్ లాజియో చేతిలో ఓడిపోవడంతో ఒక పెద్ద ఊరట లభించింది. దీంతో క్రిస్టియన్ చివు జట్టు ఎనిమిది పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది. రెలిగేషన్ జోన్కు, తమకు మధ్య నాలుగు పాయింట్ల అంతరాన్ని సృష్టించుకుని ఉత్సాహంగా ఉన్న ఫియోరెంటినాతో తలపడనున్న తడబాటుతో ఉన్న ఇంటర్కు గట్టి పోటీ ఎదురుకానుంది. ఫ్లోరెన్స్లో వారికి ఉత్సాహభరితమైన మద్దతు ఉంది. ఇంటర్ కోచ్గా చివు తన తొలి సీజన్లోనే చాలా వరకు విజయం సాధించాడు. యూరప్లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన పాత క్లబ్లలో ఒకదానికి కోచ్గా వ్యవహరించడం ఇదే మొదటిసారి కావడం, పైగా ఏ ప్రధాన జట్టుకైనా పూర్తిస్థాయి కోచ్గా బాధ్యతలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రత్యర్థులపై అతని జట్టు ఆధిక్యం ఆకట్టుకునేలా ఉంది. కానీ గత రెండు వారాలుగా జరిగిన పరిణామాలు ఇంటర్ యొక్క ఇటాలియన్ అజేయ ప్రతిష్టకు గండికొచ్చాయి. మిలాన్ డెర్బీలో ఓటమి, గత వారాంతంలో అటలాంటాపై పేలవ ప్రదర్శన వారి స్థానిక ప్రత్యర్థులకు అవకాశాలను కల్పించాయి. దీనికి తోడు, ఛాంపియన్స్ లీగ్ చివరి 16 దశలోనే బోడో/గ్లిమ్ట్ చేతిలో ఇంటర్ అవమానకరంగా నిష్క్రమించడం, మంగళవారం స్పోర్టింగ్ లిస్బన్లో నార్వేకు చెందిన ఈ చిన్న జట్టు ఐదు గోల్స్ తేడాతో చిత్తుగా ఓడిపోవడం వంటివి జరిగాయి. శాన్ సిరోలో జరిగిన మ్యాచ్లో వారి ఓటమి, ఆ ఓటమిని మరింత బాధాకరంగా మార్చింది. వరుసగా మూడవ ప్రపంచ కప్ను కోల్పోకూడదని తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఇటలీ జట్టుకు, ఇంటర్ క్లబ్కు చెందిన చాలా మంది ఆటగాళ్లు కీలకం కాబట్టి, ఆ జట్టు బలమైన ప్రదర్శన కనబరచడం కూడా చాలా ముఖ్యం. అలెశాండ్రో బాస్టోని, నికోలా బారెల్లా, ఫెడెరికో డిమార్కో మరియు పియో ఎస్పోసిటో వీరందరూ ఇటలీ ప్రధాన జట్టు ఆటగాళ్లే మరియు ఫియోరెంటినాతో జరిగే మ్యాచ్లో ఆరంభంలోనే బరిలోకి దిగనున్నారు. వచ్చే వారం ప్లే-ఆఫ్ సెమీ-ఫైనల్స్లో ఇటలీ, నార్తర్న్ ఐర్లాండ్తో తలపడనుంది. ఛాంపియన్స్ లీగ్లో ఇటాలియన్ క్లబ్ పేలవమైన ప్రదర్శన మరియు జాతీయ జట్టు ఇటీవలి కష్టాలను దృష్టిలో ఉంచుకుంటే, ఇటలీ జట్టులో మనోస్థైర్యం ఇంతకంటే తక్కువగా ఉండదు. బుధవారం నాడు ఇటలీ ఫుట్బాల్ సమాఖ్య దేశంలో యువ ఫుట్బాల్ కోసం ఒక కొత్త ప్రాజెక్ట్ను ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్, యువత అభివృద్ధిని ఒకే టెక్నికల్ డైరెక్టర్ నియంత్రణలోకి తీసుకురావడం ద్వారా ఇతర యూరోపియన్ సమాఖ్యలతో సమాన స్థాయికి తీసుకువస్తుంది".

# కెప్టెన్ల మార్పులు, కప్పు మాత్రం దూరం




ఐపీఎల్ వచ్చిన తరువాత ప్రపంచ క్రికెట్లో చాలా రాకల మార్పులు వచ్చాయి. అయితే ఈ 19ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కొన్ని జట్లు కప్పుల మీద కప్పులు గెలుస్తుంటే, మరికొన్ని జట్లు మాత్రం ఇంకా 'ఈసారి కప్పు కొట్టాలి' అనే నినాదంతోనే సరిపెట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ (ాదీఖూ), దిల్లీ క్యాపిటల్స్ (ఞజ) జట్లు ఈ జాబితాలో ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండు జట్లలో ఆటగాళ్లు మారుతున్నారు, కోచ్లు మారుతున్నారు, అన్నింటికంటే ముఖ్యంగా కెప్టెన్లు రికార్డు స్థాయిలో మారుతున్నారు. కానీ, ఆఖరి మెట్టు మీద మాత్రం ఈ జట్లు బోల్తా పడుతూనే ఉన్నాయి. ఇక కెప్టెన్సీలలో ఎలాంటి మార్పులు చేశారు? ఎన్నిసార్లు మారారు అనే వివరాల్లోకి వెళితే!

**సమస్య ఎక్కడ మొదలైంది?**

ఐపీఎల్లో సక్సెస్ ఫుల్ టీమ్స్ అయిన సీఎస్కే, ముంబయి జట్లను గమనిస్తే వాటిలో కెప్టెన్సీ విషయంలో ఒక స్పష్టమైన నిలకడ కనిపిస్తుంది. కానీ పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ జట్లు దీనికి పూర్తి విరుద్ధం. గడిచిన 19 సీజన్లలో పంజాబ్ కింగ్స్ ఏకంగా 17 సార్లు కెప్టెన్సీలో మార్పులు చేసింది. ఐపీఎల్లో అత్యధిక సార్లు కెప్టెన్లను మార్చిన జట్టుగా పంజాబ్ నిలిచింది. మరోవైపు దిల్లీ కూడా దాదాపు 13 మంది సారథులను మారుస్తూ ప్రయోగాలు చేసింది.

పంజాబ్ కెప్టెన్ల కథ : పంజాబ్ జట్టులోకి వచ్చిన కెప్టెన్ల జాబితా చూస్తే అంతా హేమాహేమీలే కనిపిస్తారు. యువరాజ్ సింగ్తో మొదలైన ఈ ప్రస్థానం కుమార్ సంగక్కర, మహేల జయవర్ధనే, ఆడమ్ గిల్క్రిస్ట్, జార్జ్ బెయిలీ, గ్లెన్ మాక్స్వెల్, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్ వరకు చేరుకుంది. వీరితో పాటు మధ్యలో పలువురు కెప్టెన్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఇంతమంది దిగ్గజాలు జట్టును నడిపించినా, లాంగ్ రన్లో జట్టును నిలకడగా విజయ తీరాలకు చేర్చడంలో మాత్రం యాజమాన్యం విఫలమవుతూనే వచ్చింది. పంజాబ్ కింగ్స్ చరిత్రలో చెప్పుకోదగ్గ సీజన్లు 3 మాత్రమే ఉన్నాయి. 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్లో యువరాజ్ సింగ్ సారథ్యంలో ఆ జట్టు సెమీఫైనల్ కు చేరి ఆశలు రేకెత్తించింది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి ప్రదర్శన 2014లో కనిపించింది. జార్జ్ బెయిలీ కెప్టెన్సీలో మాక్స్వెల్, మిల్లర్, సెహ్వాగ్ వంటి స్టార్ ఆటగాళ్లతో కూడిన పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లి రన్నరప్గా నిలిచింది. ఇక గత ఏడాది సీజన్లో ఫైనల్ వరకు వెళ్లి ఆర్సీబీ చేతిలో ఓటమి చెందింది. శ్రేయస్ అయ్యర్ రాకతో జట్టులో కొంత కాన్ఫిడెన్స్ పెరిగింది. ఈ 3 సీజన్లు మినహాయిస్తే పంజాబ్ ప్రదర్శన ఎప్పుడూ అభిమానులకు నిరాశనే మిగిల్చింది.

దిల్లీ కెప్టెన్ల మార్పులు- ప్రయోగాలు ఎక్కువ

దిల్లీ క్యాపిటల్స్ (గతంలో దిల్లీ డేర్డెవిల్స్) కూడా కెప్టెన్ల మార్పులలో పంజాబ్కు తక్కువేమీ కాదు. వీరేంద్ర సెహ్వాగ్తో మొదలుపెట్టి గౌతమ్ గంభీర్, దినేష్ కార్తీక్, కెవిన్ పీటర్సన్, జేపీ డుమిని, జహీర్ ఖాన్, కరుణ్ నాయర్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, డేవిడ్ వార్నర్ వంటి ఎందరో ఆటగాళ్లు ఈ జట్టుకు నాయకత్వం వహించారు. అయితే ఒక కెప్టెన్కు జట్టును నిర్మించుకోవడానికి తగినంత సమయం ఇవ్వకుండానే మార్పులు చేయడంతో దిల్లీ జట్టు ఎప్పుడూ కొత్త ప్రయోగాలకే పరిమితమైంది.

దిల్లీకి వచ్చిన మంచి దశలు

కెప్టెన్ల మార్పులు ఎక్కువగా ఉన్నా, దిల్లీ జట్టు అప్పుడప్పుడు మెరుపులు మెరిపించింది. 2008, 2009 సీజన్లలో సెహ్వాగ్ సారథ్యంలో వరుసగా సెమీఫైనల్స్కు చేరిన దిల్లీ, 2012లో జయవర్ధనే నేతృత్వంలో ప్లేఆఫ్స్కు అర్హత సాధించింది. ఇక శ్రేయస్ అయ్యర్ కెప్టెన్గా ఉన్నప్పుడు కూడా దిల్లీ దశ మారింది. 2019లో ప్లేఆఫ్స్, 2020లో ఫైనల్కు చేర్చి జట్టును బలంగా నిలిపాడు. ఆ తర్వాత 2021లో రిషబ్ పంత్ సారథ్యంలోనూ జట్టు ప్లేఆఫ్స్ కు చేరింది. కానీ ఆ తరువాత ఈ జట్టు మేనేజ్మెంట్ శ్రేయస్ అయ్యర్, పంత్ ఇద్దరిని వదిలేసుకోవడం అతిపెద్ద పొరపాటు. అయితే పంజాబ్తో పోలిస్తే దిల్లీకి సక్సెస్ రేటు కొంచెం ఎక్కువే ఉన్నా, ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది.

అసలు సమస్య : నిజానికి కెప్టెన్లను మార్చడం అనేది కేవలం పైకి కనిపించే సమస్య మాత్రమే. అసలు లోపం బలమైన టీమ్ను నిర్మించుకోవడంలో ఉంది. పంజాబ్ జట్టు ప్రతీ వేలంలో దాదాపు జట్టును మార్చేస్తూ జట్టులో నిలకడ లేకుండా చేస్తోంది. దిల్లీలో స్టార్ ఆటగాళ్లు ఆడినా, వాళ్లను ఎక్కువ సీజన్లలో ఫ్రాంచైజీలో కొనసాగించలేదు. సీఎస్కే, ముంబయి జట్లు అలా కాదు. తమ స్టార్ ఆటగాళ్లను దాదాపుగా కొనసాగించే ప్రయత్నమే చేస్తాయి. అదే వారి సక్సెస్ సీక్రెట్. నాయకత్వం ఒక్కటే మ్యాచ్లను గెలిపించదు, ఆ నాయకుడికి అండగా ఉండే బలమైన ఆటగాళ్లు లేకపోవడమే ఈ రెండు జట్లకు శాపంగా మారింది.

2026లో పరిస్థితి మారుతుందా?

ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ బలంగానే బరిలోకి దిగుతున్నాయి. పంజాబ్ కింగ్స్ జట్టును శ్రేయస్ మళ్లీ అయ్యర్ నడిపించనుండగా, రిక్కీ పాంటింగ్ కోచ్గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు దిల్లీ క్యాపిటల్స్ బాధ్యతలను అక్షర్ పటేల్ చేపట్టాడు. ఈ జట్టుకు హేమాంగ్ బదాని కోచ్గా ఉన్నారు. ఈసారైనా ఈ జట్లలో నిలకడను తీసుకువస్తాయా? అనేది చూడాలి.

# సంజు శాంసన్‌కి ప్రత్యామ్నాయం లేదు: రియాన్ పరాగ్



చెన్నై సూపర్ కింగ్స్కు సంజు సామ్సన్ వెళ్ళిపోవడంతో ఏర్పడిన లోటును పూరించలేమని, భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాల స్థానాన్ని భర్తీ చేయడం ఎంత అసాధ్యమో, ఆ టీ20 ప్రపంచ కప్ హీరోకి ప్రత్యామ్నాయాన్ని కనుగొనడం కూడా అంతే అసాధ్యమని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ గురువారం అన్నారు. 2021 నుండి 2025 వరకు రాయల్స్కు నాయకత్వం వహించిన సంజు, ప్రీ-సీజన్ ఒప్పందంలో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్కు ట్రేడ్ అవ్వగా, ఈ డీల్లో భాగంగా రవీంద్ర జడేజా జట్టులోకి వచ్చాడు. "సంజు భయ్యా గురించి మాట్లాడితే, ఆయన వంటి ఆటగాడి స్థానాన్ని భర్తీ చేయడం గురించి మేమెప్పుడూ ఆలోచించము," అని పరాగ్ ప్రీ-సీజన్ ప్రెస్ కాన్ఫరెన్స్లో విలేకరులతో అన్నారు."మనం బహుశా అతనిలాంటి నైపుణ్యాలున్న వారి కోసం వెతకవచ్చు లేదా అతని స్థానంలో వేరొకరితో బ్యాటింగ్ చేయించవచ్చు... విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మలకు ప్రత్యామ్నాయం లేనట్లే... అదే విధంగా, సంజు భయ్యాకు కూడా ప్రత్యామ్నాయం లేదు, ఎందుకంటే అతను అంత మంచి ఆటగాడు," అని ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్లో మాత్రమే ఆడుతున్న ఆ ఇద్దరు సూపర్స్టార్లను ప్రస్తావిస్తూ పరాగ్ అన్నాడు. రెండు విడతలుగా 11 ఏళ్ల పాటు ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించిన సంజు, == యొక్క అత్యంత విజయవంతమైన కెప్టెన్ మరియు అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను జట్టును ఞూా 2022 ఫైనల్కు మరియు 2024లో ప్లేఆఫ్స్కు నడిపించాడు. అద్భుతమైన ౨20 ప్రపంచ కప్ ప్రదర్శన తర్వాత అతని స్థాయి ఎన్నో రెట్లు పెరిగింది. ఆ టోర్నమెంట్లో అతను వరుసగా మూడు మ్యాచ్-నిర్ణయాత్మక ఇన్నింగ్స్లు ఆడి, భారత్ చారిత్రాత్మక టైటిల్ను నిలబెట్టుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ అద్భుతమైన ప్రదర్శనకు గాను అతను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్గా ఎంపికయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ గత సీజన్లో పది ఓటములతో నిరాశపరిచింది, 10 జట్ల పట్టికలో తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. పరాగ్, ఎవరు సంజు నిష్క్రమణ తర్వాత కెప్టెన్గా ఎంపికైన అతను, గత ఏడాది రాజస్థాన్ రాయల్స్ చాలా ఉత్కంఠభరితమైన మ్యాచ్లలో ఓడిపోయిందని, 2008 విజేతలకు మెరుగైన వ్యూహం, ప్రణాళిక అవసరమని అన్నారు."ఈ ఏడాది, మెరుగ్గా ప్రణాళిక రచించి మ్యాచ్లను ముగించడంపై దృష్టి పెట్టాలి, గత సీజన్లో మేము అది చేయలేకపోయాము," అని అతను చెప్పాడు."మేము బాగా ప్రణాళిక రచించుకోవాలి. గత ఏడాది, సుమారు 5-6 మ్యాచ్లను చివరి ఓవర్లో లేదా చివరి బంతికి కూడా ఓడిపోయాము." "ఒకవేళ మేము వాటిని గెలుచుకొని ఉంటే, లేదా మా వ్యూహాలను ఇంకా మెరుగ్గా అమలు చేసి ఉంటే, ఈ ప్రశ్న అడిగేవారే కాదు. ఎందుకంటే ఆ మ్యాచ్లు గెలిచి మేము (నాకౌట్లకు) అర్హత సాధించి ఉండేవాళ్ళం," అని అతను వివరించాడు."ప్రతి ౨20 గేమ్లోనూ, ఆట గమనాన్ని మార్చే 3-4 నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని నేను భావిస్తున్నాను. మనం ఆ చిన్న నిర్ణయాలను వ్యూహంతో, ప్రణాళికతో తీసుకుంటే, ఈ సంవత్సరం భిన్నంగా ఉంటుంది," అని పరాగ్ జోడించాడు. అనేక సీజన్ల పాటు ఇబ్బందులు ఎదురైనప్పటికీ తనపై నమ్మకం ఉంచినందుకు ఫ్రాంచైజీకి అతను కృతజ్ఞతలు తెలిపాడు."నేను కేవలం 17 ఏళ్ల వయసులో ఇక్కడ ఉన్నాను. ఇప్పటివరకు ఎత్తుపల్లాలను చూసినప్పటికీ, అన్ని ఒడిదుడుకులను చూశాను," అని అతను చెప్పాడు. "నాకు మద్దతునిస్తూ, నేను ఎలాంటి క్రికెటర్నో అర్థం చేసుకున్నందుకు రాజస్థాన్ రాయల్స్కు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను," అని పరాగ్ అన్నాడు. కెప్టెన్ పరాగ్కు సంగక్కర మద్దతు రాయల్స్ క్రికెట్ డైరెక్టర్ మరియు హెడ్ కోచ్ కుమార్ సంగక్కర మాట్లాడుతూ, తాను పరాగ్ను ఒక క్రికెటర్గా ఎల్లప్పుడూ 'ఆరాధిస్తానని' మరియు ఇతర అభ్యర్థులతో విస్తృతమైన ఇంటర్వ్యూల తర్వాత అతన్ని కెప్టెన్గా ఎంపిక చేశామని చెప్పారు."రాజస్థాన్ రాయల్స్కు నాయకత్వం వహించగల ఉత్తమ వ్యక్తిని కనుగొనడమే మా ప్రయత్నం. నేను రియాన్ను టీనేజర్గా ఉన్నప్పుడు మొదటిసారి కలిశాను మరియు అప్పటి నుండి అతన్ని ఒక క్రికెటర్గా ఆరాధిస్తున్నాను. అతను చెప్పినట్లుగా, అతను ఎన్నో అనుభవాలను చవిచూశాడు మరియు ఎన్నో చూశాడు," అని సంగక్కర అన్నారు."అతను ఎంతగా ఆత్మపరిశీలన చేసుకుని, పరిణతి చెందాడో చూడటం నాకు అత్యంత ఆశ్చర్యం కలిగించింది.""మేము చాలా కఠినమైన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా కొంతమంది అభ్యర్థులను ఎంపిక చేశాము. ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని రియాన్కు తెలుసు. చివరికి మనోజ్ (బదాలే) మరియు నేను కూర్చుని చర్చించుకున్నప్పుడు, రాజస్థాన్కు నాయకత్వం వహించడానికి రియాన్ సరైన ఎంపిక అని స్పష్టమైంది," అని సంగక్కర జోడించారు.

# ఫిఫా వరల్డ్ కప్‌లో అమెరికాను బహిష్కరిస్తాం ఇరాన్



ఇరాన్ "అమెరికాను బహిష్కరిస్తుంది" కానీ "ప్రపంచ కప్ను కాదు" అని ఇరాన్ ఫుట్బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు మెహదీ తాజ్, ఇరాన్ ప్రెస్ ఏజెన్సీ ఫార్స్ విడుదల చేసిన ఒక వీడియోలో తెలిపారు. ఈ ఏడాది టోర్నమెంట్లో ఇరాన్ తన గ్రూప్ మ్యాచ్లను అమెరికాలో ఆడాల్సి ఉంది. "మేము ప్రపంచ కప్ కోసం సన్నద్ధమవుతాము. మేము అమెరికాను బహిష్కరిస్తాము కానీ ప్రపంచ కప్ను కాదు," అని బుధవారం విడుదల చేసిన వీడియోలో తాజ్ అన్నారు. తమ మ్యాచ్లను అమెరికా నుండి వేరే చోటికి మార్చే అవకాశం గురించి ఫీఫాతో చర్చలు ప్రారంభించినట్లు ఇరాన్ ఫుట్బాల్ ఫెడరేషన్ చెబుతోంది. అయితే, టోర్నమెంట్ షెడ్యూల్లో ఎలాంటి మార్పు లేదని ఆ ప్రపంచ పాలక సంస్థ ఇప్పటివరకు స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని సంఘర్షణ కారణంగా అవసరమైతే ఇరాన్ తొలి రౌండ్ మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వడానికి తమ దేశం సిద్ధంగా ఉందని మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్బామ్ మంగళవారం తెలిపారు. గత నెలలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, ఈ వేసవిలో అమెరికా, కెనడా మరియు మెక్సికోలలో జరగనున్న ఫైనల్స్లో ఇరాన్ పాల్గొనడంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ ఇరాన్ ఆటగాళ్లు అమెరికాకు వెళితే వారి భద్రతకు ప్రమాదం ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వడానికి మెక్సికో సుముఖంగా ఉందా అని నేరుగా అడగగా, షైన్బామ్ మంగళవారం ఒక పత్రికా సమావేశంలో "అవును" అని చెప్పారు."మెక్సికో ప్రపంచంలోని ప్రతి దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగిస్తోంది, కాబట్టి ఫీఫా ఏమి నిర్ణయిస్తుందో వేచి చూస్తాము," అని ఆమె అన్నారు. లాస్ ఏంజిల్స్లో న్యూజిలాండ్ మరియు బెల్జియంతో, ఆ తర్వాత సియాటిల్లో ఈజిప్ట్తో తలపడనున్న ఇరాన్ జట్టుకు ఇప్పటికీ స్వాగతం పలుకుతామని ట్రంప్ హామీ ఇచ్చారని ఫీఫా అధ్యక్షుడు గియానీ ఇన్ఫాంటినో మొదట చెప్పారు. కానీ ఆ రిపబ్లికన్ అధ్యక్షుడు, "వారి ప్రాణాలు మరియు భద్రత దృష్ట్యా" ఇరాన్ ఫుట్బాల్ జట్టు టోర్నమెంట్కు ప్రయాణించకూడదని పేర్కొని గత వారం గందరగోళానికి కారణమయ్యారు."ప్రపంచ కప్ నుండి ఇరాన్ జాతీయ జట్టును ఎవరూ మినహాయించలేరు" అని చెబుతూ ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తిప్పికొట్టింది. ప్రపంచ కప్కు అర్హత సాధించిన జపాన్ తర్వాత రెండవ ఆసియా జట్టు ఇరాన్. దాదాపు ఏడాది క్రితం తమ క్వాలిఫైయింగ్ గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచి వారు తమ స్థానాన్ని సురక్షితం చేసుకున్నారు. టోర్నమెంట్ కోసం ఇరాన్ జట్టు బేస్ క్యాంప్ ప్రస్తుతం అరిజోనాలోని టక్సన్లో ఏర్పాటు కానుంది. ప్రపంచ కప్కు ముందు ఇరాన్ ప్రతినిధి బృందానికి వీసాల జారీ మరియు లాజిస్టికల్ మద్దతు ద్వారా తీవ్రంగా ఖండించారు.

# అట్టహాసం.. అత్యంత వైభవం



తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమ హాలీవుడ్ స్థాయికి ఎదగడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమన్నారు. అనేక సందేశాత్మక తెలుగు సినిమాలు ప్రజల్లో మార్పునకు నాంది పలికాయని చెప్పారు. కమర్షియల్ గా హిట్ అయిన సినిమాలు కూడా ఎన్నో ఉన్నాయన్నారు. గురువారం హైదరాబాద్ లోని మాదాపూర్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి అవార్డులు అందించారు.మెగాస్టార్ చిరంజీవితో పాటు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ఈవెంట్ ప్రారంభించారు. ఈ వేడుకకు టాలీవుడ్ టాప్ హీరోలతో పాటు విజేతలు వారి కుటుంబ సభ్యులతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గతేడాది విడుదలై సత్తా చాటిన మూవీస్‌కు అవార్డులు ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ నటుడిగా నాగ చైతన్య (తండేల్), ఉత్తమ నటిగా రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్) అవార్డు అందుకున్నారు. విజేతలకు డిప్యూటీ సీఎం భట్టి పురస్కారాలు అందజేశారు.

**జ్యూరీ కమిటీకి...**

అలాగే, మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్, ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డ్, సహజ నటి జయసుధకు అక్కినేని నాగేశ్వరరావు అవార్డు, ఆర్ నారాయణమూర్తికి కాంతారావు అవార్డు వరించింది. జ్యూరీ కమిటీకి గోల్డెన్ మెమెంటో, ప్రశంసా పత్రంతో పాటు లక్ష నగదు ప్రోత్సాహకాన్ని ఎఫ్ డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు అందజేశారు.

ఈ అవార్డుల పండుగ సందర్భంగా అంతర్జాతీయ డాన్స్ ఐకాన్స్,ఏజీటీ విజేతలు తమ అద్భుత నృత్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వనజ ఉదయ్ డాన్స్ గ్రూప్ తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శన ఇచ్చారు. శ్రేయా ఘోషల్, దేవి శ్రీ ప్రసాద్, మంగ్లీ లైవ్ ప్రదర్శనలతో సందడి చేశారు.

మరోవైపు, మెగాస్టార్ చిరంజీవి, ఉలగనాయగన్ కమల్ హాసన్, కింగ్ నాగార్జున, అక్కినేని అఖిల్, నాగ చైతన్య, రష్మిక మందన్న, ఖుష్బూ సుందర్, సజా అలీ, మాధురి దీక్షిత్ నేనే, శోభిత ధూళిపాళ, రితేష్ దేశ్ముఖ్ -- జనీలియా దేశ్ముఖ్ వంటి ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

**తెలుగు చిత్ర పరిశ్రమ హాలీవుడ్ స్థాయికి ఎదిగింది : డిప్యూటీ సీఎం భట్టి**

ఈ అవార్డుల ప్రదానం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు గద్దర్ అని, ఆయన పేరిట అవార్డులు ఇవ్వడం అంటే ప్రభుత్వ ఆలోచన ఏమిటో ప్రపంచానికి చెప్పడమే అని అన్నారు. ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమ హాలీవుడ్ స్థాయికి ఎదిగిందని, అనేక సందేశాత్మక సినిమాలు ప్రజల్లో మార్పునకు నాంది పలికాయని అన్నారు. తెలుగు సినిమా తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచానికే తలమానికం కావాలని సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ పేరిట సినిమా అవార్డులను తిరిగి ప్రారంభించారని చెప్పారు. గత పాలకులు 10సంవత్సరాల పాటు సినిమా అవార్డులు ఇవ్వలేదని, గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కోసం ఎంతో బిజీగా ఉండే ప్రముఖ నటులు హైద్రాబాద్ కు వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు చెప్పారు.







## వరల్డ్ వైడ్‌గా మే 14న కరుప్పు



సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ కరుప్పు కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది. సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపించిన కరుప్పు ఫస్ట్ లుక్ టీజర్ సంచలనం క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 2026 మే 14న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ సూర్య ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది.

## ఉస్తాద్ భగత్ సింగ్‌కు మేము ఊహించిన దానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది



ప్రపంచవ్యాప్తంగా ఉస్తాద్ ఊచకోత మొదలైంది. గబ్బర్ సింగ్ వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో రూపొందిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా.. భారీ అంచనాల నడుమ ఉగాది కానుకగా మార్చి 19 థియేటర్లలో అడుగుపెట్టింది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా మొదటి షో నుంచే అన్ని ప్రాంతాల నుంచి, అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ ని హరీష్ శంకర్ చూపించిన తీరుకి అభిమానులు ఫిదా అవుతున్నారు. అభిమానులు మాత్రమే కాకుండా సాధారణ ప్రేక్షకులు కూడా మెచ్చేలా సినిమాని మలిచారు. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కట్టిపడేసే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. ఇలా అన్ని వర్గాల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకోవడం కాకుండా, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ.. ముందుగా మీడియా మిత్రులకు కృతజ్ఞతలు. ఇదొక మాస్ ఎంటర్టైనర్ కాబట్టి, ఓవర్సీస్ నుంచి పాజిటివ్ టాక్ రావడానికి కొంచెం సమయం పడుతుంది అనుకున్నాను. కానీ, మొదటి షో నుంచే అన్ని ప్రాంతాలలో పాజిటివ్ టాక్ రావడం ఆనందంగా ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఈ సినిమాని మలిచాము. సినిమా చూసిన వారిలో చాలామంది.. సినిమాలో ఇంత కంటెంట్ ఉందని మాకు ముందు తెలియదు అంటూ ఆశ్చర్యపోతున్నారు. నేను మొదటి రోజు నుంచి ఓ కమర్షియల్ ఎంటర్టైనర్ తీస్తున్నాను, వింటేజ్ పవన్ కళ్యాణ్ గారిని చూపించబోతున్నానని చెప్పాను. కమర్షియల్ సినిమా అయినప్పటికీ ఇందులో కొన్ని మంచి అంశాలు చూపించాము. ముఖ్యంగా మన తెలుగు సినిమాలో ఇంతవరకు చూపించని అక్రమ వలసదారులు అంశం గురించి సినిమాలో చర్చించాము. సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. పాత్రలు బాగా పండాయి. ప్రతి పాత్రకు ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. పవన్ కళ్యాణ్ గారి అభిమానులు ఫోన్ చేసి అన్నా సినిమా చాలా చాలా బాగుంది అంటున్నారు. తొలిప్రేమ పాట సెకండ్ హాఫ్ లో ఉపయోగించడం అభిమానులకు బాగా నచ్చింది.

ఎన్నో ఎలిమెంట్స్ ఉన్న ఇలాంటి ఒక కమర్షియల్ సినిమాకి తమన్ తక్కువ సమయంలో అద్భుతమైన సంగీతం అందించారు. మా టీమ్ అందరి కృషి వల్లే ఇంత మంచి సినిమా చేయగలిగాము అన్నారు.

## క్రేజీ కల్యాణం నుంచి ఉదయ్ పాత్రలో అఖిల్ రాజ్ ఉడ్డెమారి



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఉగాది పండుగ సందర్భంగా క్రేజీ కల్యాణం మూవీ నుంచి యంగ్ హీరో అఖిల్ రాజ్ ఉడ్డెమారి నటించిన ఉదయ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో అఖిల్ రాజ్ ట్రెడిషనల్ వేర్ లో హ్యాపీగా డ్యాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు. రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తర్వాత క్రేజీ కల్యాణం తనకు మరో సూపర్ హిట్ అందిస్తుందని అఖిల్ రాజ్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి క్రేజీ కల్యాణం సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## 'ఈగో రాజా' టైటిల్ పోస్టర్



సక్సెస్ ఫుల్ హీరో ఆది సాయి కుమార్ హీరోగా ఎస్‌జిఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద జి.సురేష్ నిర్మిస్తున్న చిత్రం 'ఈగో రాజా', ఈ మూవీని గురు శరవణన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఆదితో పాటుగా నటుడు సతీష్ ముఖ్య పాత్రని పోషిస్తున్నారు. తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంగా రూపు దిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్‌ను ఉగాది సందర్భంగా రివీల్ చేశారు. యాక్షన్, ఎమోషన్, మాస్ అప్పీల్‌తో రాబోతోన్న ఈ మూవీ అద్భుతంగా ఉండబోతోందని టీం నమ్మకంగా చెబుతోంది. ఉగాది పండుగ సందర్భంగా మేకర్స్ ఆది సాయి కుమార్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చుట్టూ రౌడీలు, ఒంటిపై గాయాలు, రక్తం మరకలు చూస్తుంటే హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండేట్టుగానే కనిపిస్తున్నాయి. ఇక ఆది లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా, అగ్రెస్సివ్‌గా ఉంది. చేతిలో సిగరెట్ పెట్టుకున్న తీరు, ఆది కాస్ట్యూమ్స్ ఇలా అన్నీ కూడా ప్రామిసింగ్‌గా ఉన్నాయి. కె. ఎస్. రవికుమార్ వద్ద పనిచేసిన దర్శకుడు గురు శరవణన్ 'కూగల్ కుట్టప్ప'తో మంచి విజయాన్ని అందుకున్నారు. తన మూడో చిత్రమైన 'ఈగో రాజా'తో శరవణన్ హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. 'శంబాల' లాంటి బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న ఆది సాయి కుమార్ ఈ చిత్రంతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు.

## "ఖైగల్" ఫస్ట్ లుక్



పవిత్రమైన ఉగాది పండగ సందర్భంగా, ఖైగల్ చిత్ర బృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. జై సిద్ధార్థ్ దేవ గా హై-వోల్టేజ్ సినిమాటిక్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఫస్ట్ లుక్‌లో, అగ్ని గందరగోళం మధ్య రక్తసిక్తమైన యోధుడు ఒక శక్తివంతమైన తిరుగుబాటుకు ప్రతీకగా నిలుస్తూ కనిపిస్తున్నాడు. ఈ చిత్రంలో సతీ పాత్రలో సుష్మిత సింగ్, నందిని పాత్రలో వాంశీ ఉదయ్ నటిస్తున్నారు. దీనికి యశ్విన్ దర్శకత్వం వహించారు. గీతా రమేష్, అక్షర జి.ఆర్, మరియు సంతోష్ అబ్రహం నిర్మించిన ఈ చిత్రాన్ని, జి.ఆర్ ప్రొడక్షన్స్ మరియు ఖైగల్ వారియర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో రూపొందించబడింది. ఈ చిత్రం గురించి దర్శకుడు యశ్విన్ మాట్లాడుతూ, "జై సిద్ధార్థ్‌కు 6'2" ఎత్తుతో ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్ మరియు ప్రత్యేకంగా నిలిచే శక్తివంతమైన బాస్ వాయిస్ ఉన్నాయి. ఈ రెండూ కలిసి దేవా పాత్రకు ఒక ప్రత్యేకమైన అనుభూతి ని తీసుకువస్తాయి.హీరో నటన ప్రేక్షకులకు నిజంగా ఆకట్టుకునే లాగ ఉంటుంది. ఈ చిత్రం యొక్క బలమైన సాంకేతిక బృందంలో సినిమాటోగ్రాఫర్ దేవ్ దీప్ కుందు, ప్రొడక్షన్ డిజైనర్ అరుణాచల నాని, ఆర్ట్ డైరెక్టర్ రవి కొండి, మరియు యాక్షన్ కొరియోగ్రఫీని యోగానంద డిసి అందించారు. సంగీతాన్ని ప్రియేష్ మోతుకూరి స్వరపరచగా, ఎడిటింగ్ బాధ్యతలను ప్రీతమ్ గాయత్రి నిర్వహించారు. పాత్రలకు వాస్తవికతను, లోతును జోడిస్తూ దుస్తులను ఆయేషా మరియం డిజైన్ చేశారు. ఈ చిత్రాన్ని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శివరాజా బిఎన్ పర్యవేక్షణలో, సాగర్ షణ్ఫగర్ కో-డైరెక్టర్‌గా రూపొందించారు.

## స్పైడర్-మ్యాన్ బ్రాండ్ న్యూ డే ట్రైలర్



ప్రపంచవ్యాప్తంగా అశేష ప్రేక్షకాదరణ పొందిన స్పైడర్ మ్యాన్ సిరీస్‌లో సరికొత్త చిత్రం 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ట్రైలర్ విడుదలైంది. మొట్టమొదటి గ్లోబల్ ఫ్యాన్-డ్రివెన్ ట్రైలర్ టీజ్ తర్వాత, న్యూయార్క్ నగరంలో ఐకానిక్ ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పై నుండి టామ్ హాలండ్ పూర్తి ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ఇదొక మరపురాని క్షణంగా నిలిచిపోయింది.

'స్పైడర్-మ్యాన్: నో వే హోమ్' సాధించిన రికార్డ్-బ్రేకింగ్ గ్లోబల్ సక్సెస్ తర్వాత, పీటర్ పార్కర్, స్పైడర్ మ్యాన్‌ల జీవితాల్లో 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది. నో వే హోమ్ సంఘటనలు జరిగి నాలుగు సంవత్సరాలు గడిచాయి.

పీటర్ ఇప్పుడు తనను ప్రేమించేవారి జీవితాలు, జ్ఞాపకాల నుండి తన అస్తిత్వాన్ని పూర్తిగా చెరిపేసుకుని ఒంటరిగా జీవిస్తున్నాడు. తన పేరును ఏమాత్రం గుర్తుపట్టలేని న్యూయార్క్ నగరంలో నేరాలతో పోరాడుతూ, సిటీని రక్షించడానికి ఒక ఫుల్-టైమ్ స్పైడర్ మ్యాన్‌గా పూర్తిగా అంకితమయ్యాడు. అయితే అతనిపై బాధ్యతలు, ఒత్తిడి పెరిగేకొద్దీ.. ఊహించని శారీరక మార్పులు అతని మనుగడకే ముప్పుగా పరిణమిస్తాయి.

అదే సమయంలో నగరంలో జరుగుతున్న వింతైన నేరాల పరంపర అతనెన్నడూ ఎదుర్కోనంతటి అత్యంత శక్తివంతమైన విలన్ ముప్పుకు దారితీస్తుంది.

## 'ధర్మస్థల నియోజకవర్గం' నుంచి 'న్యాయం చేయరా దేవుడా..' లిరికల్



మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరు భాస్కర్ నిర్మిస్తోన్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం.. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈ చిత్ర మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఇటీవలే మేకర్స్ ప్రారంభించారు. 'న్యాయం చేయరా దేవుడా..' డ్యాన్సర్ అండ్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ డ్యాన్స్ నెంబర్‌తో ప్రేక్షకులను అలరించబోతున్నట్లుగా సాంగ్ గ్లింప్స్ వదిలిన మేకర్స్.. తాజాగా ఇదే పాటకు సంబంధించిన ఫుల్ లిరికల్ సాంగ్‌ను ఆస్కార్ విజేత చంద్రబోస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దర్శకనిర్మాతలతో పాటు చిత్రానికి సంబంధించిన పలువురు హాజరయ్యారు. ఈ పాట ఆవిష్కరణ అనంతరం లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ.. 'ధర్మస్థల నియోజకవర్గం' కాన్సెప్ట్ నాకు బాగా నచ్చింది. ఈ సినిమాలో 'న్యాయం చేయరా దేవుడా..' అనే లిరికల్ సాంగ్‌ని విడుదల చేసినందుకు సంతోషంగా ఉంది. ఈ పాటకు నేనే సాహిత్యం అందించాను. సునీత గారు ఆలపించారు. ఈ సినిమా డైరెక్టర్ జై జ్ఞాన ప్రభ తోట గారు మంచి విజన్ ఉన్న డైరెక్టర్ . ఆయనకు సాహిత్యం పై మంచి పట్టు ఉంది. ఆయనకు తగ్గట్టు మంచి టెస్ట్ ఫుల్ నిర్మాత భాస్కర్ గారు కలిసి నా నుంచి చక్కటి సాహిత్యాన్ని రాబట్టారు. మహావీర్ ఎల్లంధర్ స్వరాలు సమకూర్చారు. సినిమా చాలా బాగుంటుంది. ఇందులో మంచి మెసేజ్ ఉంది. తప్పకుండా ఈ సినిమా సక్సెస్ అవ్వాలని, యూనిట్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044